




ఆంధ్రసచిత్రవారపత్రిక


Stanes
ఉచితం!
STANES
UCS
FRENCH
ఒక K.G ప్యాకెట్టుతో పొందండి!
ఘుమ ఘుమలాడే రుచికరమైన
స్టేన్స్ కాఫీ
త్రాగి ఆనందించండి!
250గ్రాముల ప్యాకెట్టుతో పొందండి!
100గ్రాముల ప్యాకెట్టుతో పొందండి!
ప్రతి ప్యాకెట్టుతో ఒక ఉచిత బహుమతి పొందండి!
(సరుకున్నంత వరకు)
* ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే!


ఎన్నో ఏళ్లుగా సేద్యం చేస్తున్నా ఎంతమాత్రం వెనకెయ్య లేకపోయాను...
అయితే, ఈ సారి గ్రోమోర్ వాడి చూడు, లాభసాటి సేద్యానికి, అదే నీకు తోడు!


GROMOR
28-28-0

ఉత్తరాలు

సకాలానికి అందని కారణంగా ఈ వారం రాజధానికబుర్లు వెయ్యలేక పోతున్నాము.

—సం॥

ముఖచిత్రం

విజయలలిత ముఖచిత్రం (26-11-71) మమ్మల్ని పిస్టల్ పెట్టి బయపెస్తుంతా! అన్నట్లు ఉంది.

వంటేబాబు, (కొయ్యూరు)

కథలు

26-11-71 సంచికలో ప్రచురించబడ్డ అనంగుడూ — అధికారమూ కథలో ఉపయోగించబడిన టెక్నిక్ క్రొత్తది— చాలా బాగున్నది. అనవసర సంభాషణలు, సన్నివేశాలు లేక క్లుప్తంగ అందంగ ముగించిన రచయిత అభినందనీయుడు.

ఆ. స. నారాయణ, (బెంగుళూరు)

* * *

చెప్పదలచిన విషయం క్లుప్తంగాను, గుప్తంగాను, చెప్పిన తీరు మెత్తగాను, కొత్తగాను వుండడం డి. కేశవరావ్‌గారి 'అనంగుడూ — అధికారమూ' కథలోని ప్రత్యేకత!

— కాపీ వారి పాత కథలు చదివిన పాఠకులు వారి కలంనుండి మరికొంత 'హ్యూమర్'ని ఆశిస్తారేమో!


కుమారి ఎస్ ప్రమద (దేవరకొండ)

సినిమా

విజయలలిత ముఖచిత్రంతో చాలా ఆకర్షణీయంగా ఉంది. ఈ సంచికలో 'నటులెప్పుడూ విద్యార్థులే' అన్న నటి వాణిశ్రీతో శ్రీ శ్రీనివాస్ జరిపిన ఇంటర్వ్యూ చాలా చక్కగా ఉంది. తారలంతా ఎప్పుడూ సినిమా జీవితాన్నే నమ్ముకోక, వాణిశ్రీలాగా పది మందికి ఉపాధి కల్పించే విధంగా సంస్థలు, ఫ్యాక్టరీలు, స్థాపించుకుంటే వృద్ధాప్యంలో తమకే గాక తమ సంతతికీ — ఆ తర్వాత— రాబోయే తరంవారికీ బాధపడకుండా, కష్టపడకుండా ఉపయోగంగా ఉంటుంది. కుమారి వాణిశ్రీ పద్ధతిని మిగతా నటీనటులు అనుసరించడం అన్ని విధాలా లాభదాయకం. శ్రీ శ్రీనివాస్ ఇంకా ఇతర తారలను— ఇలాంటి ఇంటర్వ్యూలతో పరిచయం చేయగలరని ఆశిస్తున్నాను.

పి. ఆర్. శేఖర్, (చేబ్రోలు)

* *


హృషీకేశ్ పిక్చర్స్‌వారి
అందం
కోసం
పందెం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: ఆమంచర్ల శేషగిరిరావు. నిర్మాత: వై.వి. కృష్ణయ్య

బంగ్లాదేశ్

ఈ వారం పత్రికలోని ఎమ్. వి. కమలాకరరావు (విజయవాడ) వారి ఉత్తరం చదివాక మేము కొంత చింతనొందిన మాట వాస్తవం. కారణ మేమంటే...

ఒకసారి మేము వీధిలో నడుస్తున్నాం. ఒక బీదవాడు మమ్మల్ని సహాయమర్థిస్తూ అరగంట సేపు ప్రాధేయ పడ్డాడు. ఫలితంగా పది పైసలు మా నుండి లభించినయ్. పాటకులేమీ అనకుంటే... ఆ వ్యక్తి — బీదవాడు, మనదేశం (బంగ్లా కాందికుల విషయంలో) సమాన మవుతారు. మన దేశ ప్రతినిధులు విదేశాలకేగి అత్యల్ప సహాయం మాత్రం పొందారు. ఆ సహాయం— కేవలం **సానుభూతి** వాక్యాలే!

కమలాకర్ గారి వాక్యాలు **మానవత**· దృష్ట్యా ఒప్పు కావచ్చు. మన **రాజ్యాంగంలోని** 'డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ స్టేట్ **పాలసీ'లో కాందిశీకుల** రక్షణ ఒక సూత్రం కావచ్చు. కాని దానికి పరిమితి లేదా? స్వార్థం చూచుకోకుంటే **అమెరికామాత్రం** యింత రాజ్యమయ్యేదా? పోనీ, సహాయం చేద్దాం. మనకీ విషయంలో ఏ రాజ్యమన్నా సహాయం అందిస్తూందా? అమెరికా వారు 'వియత్నాం యుద్ధం కోసం ప్రతి సం. ము వెయ్యి కోట్ల రూపాయలు తగలేస్తున్నారు. వారు, వారితోపాటు సోవియట్ యూనియన్ చంద్రునికోసం లెక్కకు రానన్ని కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు! 'ఆర్తి' అంటూ వచ్చిన అభాగ్యులకు రక్షణ యివ్వ లేని దేశాలు చంద్రుని సాధించి ఉపయోగ మేమిటి? అన్నానికి నోచుకోని అన్నార్తుల కింత అన్నం అందించలేని విజ్ఞానం పొంది ఏం ప్రయోజనం?

ఉత్తరాలు

మహేష్‌గారి 'ముగ్గురు మూర్ఖులు' సంభాషణ చదివితే పై విషయం దృఢ పడుతుంది. ఇతర దేశాలతో బంగ్లా విషయంలో మన సంబంధాలు దెబ్బ తిన్నయ్. మన విదేశీ విధానం విఫల మయింది. పోగా, మన దేశం అన్ని దేశాల దృష్టిలో వో 'ముష్టి దేశం'గా తయారైంది. ఇంతకాలంగా మనం చేసిన సేవ బూడిద పాలయింది. ఇప్పటికీ మించిపోయింది లేదు. యాహ్యాఖాన్ 'ఈద్' సందర్భంగా కాందిశీకులను (శరణార్థులను) తమ దేశానికి రావలసిందిగా విజ్ఞప్తి చేసారు. ఇదే సమయంలో మనం కాందిశీకులను త్రిప్పి పంపడం మంచిది. అప్పటికైనా యాహ్యాఖాన్ బుద్ధిరీతి విదేశాలకు అవగత మవుతుంది. శాంతి పరిష్కారం సాధ్యంగావచ్చును.

శరణార్థుల విషయం తీసుకుందాం. వారిలో స్త్రీలను, పిల్లలను, వృద్ధులను మినహాయించగా మిగిలిన యువకులు అనేకు లున్నారు. వారంతా పాక్ కిరాతకుల హస్తాయుధాలకు బెదిరి పారి వచ్చారు. వారు వారి దేశానికి ద్రోహం చేస్తున్నారు. కనుక వారికి 'ప్రైవేట్'గా శిక్షణ నిచ్చి, ఆయుధాలతో వారి దేశానికి పంపడమైనా చేయాలి. ఏః చేయక అనేక పన్నులను వారికోసం ఎంత కాలం భరించ గలం?

శ్రీ పెరంబూదూరి వేంకట నరసింహస్వామి

ఎస్. హెచ్. ప్రసాద్. (విజయవాడ)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 10-12-'71

శ్రీ విరోధికృన్నామసం॥ మార్గశిరమాసం బ అష్టమి

సంపుటము: 65 సంచిక; 16

స్థాపితము:

1908

ముఖ్య సంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము


7, తంబుచెట్టి వీధి, మద్రాసు - 1

విడి ప్రతి వెల 50 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	31·20
6 మాసముల చందా	15·60
3 మాసముల చందా	7 80

విషయానుక్రమణిక


పాక్ శాబర్ జెట్ల పతనం
యాహ్యా ముక్కును గుద్దిన వైనం
మంత్రులు
పార్లమెంటు సభ్యులు
అసెంబ్లీ సభ్యులు
పండిన పంటను అనుభవిస్తున్న వాళ్లు
కొనుగోలు దారుని కోరికలు తీర్చాలి
అధిక ధరలు
అధిక ధరలు
ప్రజలు
పేద ప్రజ
అందుబాటులో లేని ఆహారం

దేశంలో హత్యలు ?

దేశంలో రోజుకు ఎంతలేదనుకున్నా నో 48 హత్యలు హాయిగా, యథేచ్ఛగా జరుగుతున్నాయట. అలా లెక్కిదనుకుంటే ఏటికి 15,536 హత్యలవుతున్నాయట నిశ్చయంగా.

బరువైన బిడ్డనికన్న తల్లి

ఇటలీలో నో ఆసుపత్రిలో పని చేసే ఒకాయన భార్య కార్మెలా సియోంటే అనే ఆమె నవంబరు 16న తేదీన 14 పౌనుల 14 ఔన్సుల బరువున్న పండులాంటి మగ శిశువును కన్నదట. ఇంత బరువున్న శిశువును కన్న తల్లినీ, ఆ తల్లికన్న శిశువునూ చూడ్డానికి జనం తండోపతండాలుగా ఆసుపత్రిమీద విరుచుకుపడ్డారట—వ్రదేవిట్మరి!

బ్రిటన్‌లో పెరిగిపోతున్న నిరుద్యోగులు!

బ్రిటనులో నిరుద్యోగుల సంఖ్య అధికోత్సాహంలో పెచ్చు రేగిపోతోందట. పోయినేడు యీ సంఖ్య 9,70,022లో నిలిచిందట. వీరిలో 8,39,430 మంది కుర్ర నిరుద్యోగులున్నమాట—అనగా ఏ వుద్యోగమూ లేని వారన్నమాట!

* * *

ఒక వారం విపరీతం సాక్షుడు

ఢిల్లీకి చెందిన ఓంప్రకాశ్ అనే ఆయన తన ఉబ్బసం బాధనుండి తప్పించుకోడానికి తాను ఆత్మ హత్య చేసుకోడమేగాక, తన భార్యని పిల్లలన్నూ కూడా హత్య చేశాడట. అందరికీ ఎక్కువ మోతాదులో నిద్ర మాత్రలిచ్చి, తానూ చేసుకున్నాడటాయన.

వేలపాలు అవుతున్న ఉదక మండలం పాలు


ఉదకమండ్‌కు చెందిన ఫాం సరసరా సంఘంలో దినమూ నో ఐదువేల లీటర్ల పాలు మిగిలి పోతున్నాయట. ఈ మిగులు పాలు ఏం చేయాలో తెలీక, పాల నుంచి వెన్న తీసేసుకున్నాక, ఆ 5 వేల లీటర్ల పాలనూ హరహరా అని కాలవల్లో పారబోస్తున్నారట ప్రతిరోజు కూడా. హిందూదేశం మిక్కిలి ఐశ్వర్యవంతమైన దేశమే పొమ్మనడానికి గల సూటోక్కు నిదర్శనాలలో ఇదొకటి కాదా!

కపూర్ సోదరులపై విద్యార్థుల ఆగ్రహం!

వార్షికోత్సవానికి ఢిల్లీ లేడీ ఇర్విన్ కళాశాలకు వచ్చేమన్న ఒయిము నో గంట ఆలస్యంగా రాజ కపూరు సోదరులు వెళ్ళారట. వేచి వుండి వేచి వుండి విసుగెత్తిన విద్యార్థినులు వారివారు రాగానే మూకుమ్మడిగా వెళ్ళి వారిమీద విరుచుకుపడ్డారట. అదృష్టవంతుడు శశికపూరును ఆడపిల్లలంతా హాయిగా మోసుకువెళ్ళి స్టేజి ఎక్కించారట—ఒక్క షో. . . . ఎన్వీహెన్!!

* * *

లండన్‌కు 184 కిలో మీటర్ల దూరంలో వున్న డెర్బీ అనే వూరిలో (!) టైఫాయిడ్ జ్వరం



వచ్చిన కారణాన్న నో విద్యార్థినీ, నో విద్యార్థినీ యావజ్జీవం స్కూలుకు రావడానికి వీల్లేదని ఆ ప్రభుత్వపు ఆరోగ్యశాఖ తరఫు అధికారులు ఆంక్ష విధించారట. ఈ పిల్లలిద్దరూ హిందూ దేశానికి చెందిన వారేనట. వీరిద్దరూ జీవితాంతం. . చదువు నున్నన్నాళ్ళూ ఇంట్లో వుండే చదువుకోవాలని. కారణమ్, వారిని టైఫాయిడు అంటించే భయంకర వ్యక్తులుగా పేర్కొందటా దేశం—ఫన్నీ.

* * *

ఢిల్లీలో నీలం అనే అమ్మాయి (5 ఏళ్ళు) వాళ్ల అమ్మా కలిసి ఆటోరిక్షాలో వెళుతుండగా పంచశీల మార్గ్ వద్ద ఆ ఆటోను నో బస్సు గుద్దిందట. తత్క్షణంగా నీలం చనిపోయిందట అక్కడికక్కడే.

* * *



ఇద్దరు ఛాంపియన్‌లు... లండన్‌లో జరిగిన ప్రపంచ సుందరి పోటీలో గెలుపొందిన బ్రెజిల్ సుందరి లూసియా పెట్రేని అభినందిస్తున్న బాక్సింగ్ ఛాంపియన్ హెన్రీకూపర్. 22 సంవత్సరాల ఈ సుందరి వైద్య విద్యార్థిని. ప్రపంచ సుందరిగా బ్రెజిల్‌కి చెందిన అమ్మాయి ఎన్నికవటం యిదే మొదటిసారి. 56 మంది అందగత్తెలు పాల్గొన్న ఈ పోటీలో రెండవ స్థానానికి మిస్ యునైటెడ్ కింగ్‌డమ్, మూడవ స్థానానికి మిస్ పోర్చుగల్‌లు ఎన్నికయినారు. ప్రపంచ సుందరిగా ఎన్నికైన అమ్మాయి పోటీ నిర్వాహకులతో ఒక ఒప్పందాన్ని అంగీకరించాల్సి ఉంటుంది. కాని కుమారి లూసియా దానిని నిరాకరించి స్వదేశానికి వెళ్ళిపోయింది తన చదువుని కొనసాగించడానికి. (పి. ఐ. ఎస్.)

రాజమ్మ యొక్క బుట్టలు అల్లిక వ్యాపారం— యూనియన్ బ్యాంక్ ధనము మరియు నిపుణుల సలహాతో దానిని వృద్ధి చేసింది.



యూనియన్ బ్యాంక్ కు ఆశాపూరిత వ్యక్తులంటే సానుభూతి. అంతేకాకుండా అటువంటి వారికి ప్రత్యక్షంగా సహాయం చేస్తుంది.

రాజమ్మ కేరళ రాష్ట్రంలోని బీదకుటుంబానికి చెందినది. ఆమె వ్రేళ్ల కొనలలో నైపుణ్యం ఉన్నది. లాభదాయకమైన బుట్ట అల్లిక వ్యాపారం గురించి ఆమెకు ఆలోచనలుండేవి. కాని ధనము ఎక్కడ నుంచి వస్తుంది? రాజమ్మ తన సంపత్తికి మించిన పనిని గురించి కలలు కంటున్నదా? యూనియన్ బ్యాంక్ సహాయ పడింది; ముడిసరకులు కొనేందుకు ప్రత్యేకమైన వడ్డీరేటు గల ధనముతో మరియు సులభ వాయిదాలలో తీర్చ గల అప్పుతో! నేడు రాజమ్మ విజయవంతమైన బుట్టల అల్లిక వ్యాపారానికి గర్వపడదగిన యజమానురాలు—ఆమె వద్ద ఇప్పుడు అనేకమంది బుట్టలు అల్లేవారు పని చేస్తున్నారు. యూనియన్ బ్యాంక్ కేరళలోని ఒక చిన్న బుట్టలు అల్లు వ్యక్తి జీవితాన్ని మార్చి వేసింది. యూనియన్ బ్యాంక్ మీకు కూడా సహాయపడాలని కోరుతోంది. మీ సమీపంలో యూనియన్ బ్యాంక్ బ్రాంచి ఉన్నది. మీరు స్నేహపాత్రులైన మా ఏజంటును కలుసుకోండి. ఆయన మీకు సులభ అప్పు పథకాలను గూర్చి చెప్పగలరు. వివిధ రకాల వృత్తి సంబంధ అవసరాలకోసం అప్పులు, ఆచరణలో సంప్రతింపులు మరియు సాంకేతిక సలహాయు నిపుణులైన ఫీల్డ్ ఆఫీసర్ల బృందం నుంచి లభిస్తుంది.

మీ సమస్య ఏదైనా, వచ్చి మాకు తెలియ పరచండి. యూనియన్ బ్యాంక్ మీకు సహాయ పడనీయండి.

యూనియన్ బ్యాంకు ప్రజలకు సహాయపడును

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హెడ్ ఆఫీసు: 66/80, బొంబాయి సమాచార్ స్ట్రీట్ ఫోర్ట్, బొంబాయి-1
కస్టోడియన్ : పి. ఎఫ్. గట్టా.

ASP/UBI/SP-62-B

ఒకవారం విపరీతం

దీని కంతకీ కారణం?

గోహతికి చెందిన మరభాజరి అనేచోట జగదీష్ ప్రతాప్‌గుప్త అనే అతను 18వ తేదీరాత్రి జయదేవ్ దాసు అనే ఆతని యింటికి వెళ్ళి తలుపుతట్టి, తలుపుతీయగానే లోపలకు జొరపడి, జయదేవ్‌దాస్ మీద పెట్రోలు అభికరించి, నిప్పంటించాడట. ఈ చర్యకు అడ్డు వచ్చిన జయదేవ్ భార్య కూడా ఆ మంటలో చిక్కుకున్నదట. అంతటితో ఆగక, జగదీష్‌ప్రసాద్‌గుప్త ఆ యింటికి కూడా నిప్పంటించి, ఎవరూ బ్రతికి పోకుండా కాపలా కాశాడట. ఈ చర్యలో అతనికి వళ్ళంతా కాలిపోయి, ఆసుపత్రిలో పోలీసుల రక్షణలో వున్నాడట. జయదేవ్‌దాస్ ఆరుగురు పిల్లలు ఆ యింట్లో కాలిబూడిదై పోయారట. ఆయన, ఆయన భార్య, ఒక కొడుకూ మాత్రం ఆసుపత్రిలో చనిపోయారట చికిత్సకు పూర్వమే. ఈ దారుణమైన పగకు కారణం తెలియాలంటే జగదీష్‌ప్రసాద్‌గుప్తా ఆరోగ్య వంతుడు కావాలి. . . . సో. . . ప్రే ఫరిహిజు!

* * *

దుర్గాపూరుకు చెందిన వో స్కూలు హెడ్ మాస్టర్ మిస్టర్ బిమల్‌దాస్ గుప్త తన స్కూలులో



తన ఆఫీసుగదిలో కూర్చుని వుండగా కొంతమంది విద్యార్థులాయన గదిలోకి ప్రవేశించి, ఆయన మీద పెట్రోలు పోసి, నిప్పంటించారట. తత్ఫలితంగా, ఆయన,ఆయనతోపాటు ఆ గదిలోని రికార్డులూ కూడా తగులబడిపోయాయట— విద్యాతురాణాం న. . . .●

ఇవి...ఇవీ.

శ్రీకాకుళం ఉదయసాహితి ద్వితీయ సమావేశం శ్రీ మల్లాది రామారావు అధ్యక్షతన జరిగింది. విజేతలైన రచయితలకి బహుమతి ప్రదానం, తెరతొలిగింది నాటిక ప్రదర్శనం జరిగాయి. (ఒ. షి.)

* *

గుంతకల్లు కర్ణాటక సంఘం అధ్వర్యాన కన్నడ రాజ్యోత్సవాలు గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో వైభవంగా జరిగాయి. (ఒ. వి.)

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం, నిజామాబాద్ ప్రాంతంవారి ప్రథమ కార్యక్రమంగా కుమారి కళ్యాణి నృత్య ప్రదర్శనం నిజామాబాద్‌లోని లేడీస్ క్లబ్ ఆవరణలో జరిగింది. శ్రీ కె.. హనుమంతరావు ముఖ్య అతిధిగా విచ్చేశారు.

(ఒ. వి.)

* * *

ధన్‌బాద్ ఆంధ్రసమితి ఆధ్వర్యాన నవంబరు ఒకటవ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలు వైభవంగా జరిగాయి. శ్రీ ఎ. యు. శర్మ ముఖ్యఅతిధిగా విచ్చేశారు.

(ఒ. వి.)

ప్రశ్నలు

...కె. రామలక్ష్మి...

అన్వర్, ఎమ్మిగనూరు

ప్రతివాడూ పరస్త్రీనే చూసేందుకు ప్రయత్నిస్తాడు. గాని అదే పరిస్థితి తన స్త్రీకి సంభవిస్తే సహించడు ఎందుచేత?

స్వార్థం. నిజానికి 'నేను మీ స్త్రీ కేసి చూడనని గ్యారంటీ యిస్తాను. నా స్త్రీ వైపు మీరు చూడరని గ్యారంటీ ఏది?' అన్న ప్రాతిపదికమీదనే — నడి బజారులో ప్రతిస్త్రీ అవమానానికి గురి అవుతూంటుంది. చూడ్డం తప్పు కాదు. అడ్మయిర్ చేయడం తప్పుకాదు. కాని ఆ చూపులో నీచం, ఆ ఎడ్మిరేషన్‌లో అసభ్యత ఉంటేనే స్త్రీ అవమానంగా భావిస్తుంది.

యు. వి. ఎస్, చేజెర్ల

ఆదిమనివాసులకు నాగరిక నివాసులకు తేడా ఏమిటి?

ఏం. లేదు. ఇప్పుడు ఎంత ఆదిమంగా ఉంటే— అంత నాగరికంగా చెలామణి అవుతూంది.

ఎ. ఇ. ఆర్, కో౩ుగ్గ

మానవునకు సహజ సంపద ఏది?

మెదడు! సాగుచేసిన కొద్దీ సారవంతం అవుతుంది.

జె. ఎస్. బి, మార్కాపురం

వయస్సులో ఉన్న ప్రతి స్త్రీ అందంగానే వుంటుందెందుకు?

ప్రకృతి యిచ్చే వరం అది.

వి. ఎస్. ఆర్, నరసన్నపేట

వేలుముద్ర బాపతునుంచి పెద్ద కవుల దాకా ఉపయోగిస్తారు 'సంస్కృతి' అని సంస్కృతి అంటే సరైన అర్థం ఏమిటి?

మా ఆడవారి స్వేచ్ఛకు లాగే మా సంస్కృతికీ సరైన అర్థం లేదుసార్, మనిషిని పట్టి మారుతూ ఉంటుంది.

జె. ఎస్. బి, హైదరాబాదు

మీ ప్రశ్నలను బట్టి మీరు చాలా నల్లగా వుంటారని అనుకుంటాను.



మీ జోశ్యం రైటే. నన్ను చూసి, కాకి తెలుపు, కనుగుడ్డు తెలుపు— మసిబొగ్గు తెలుపు అని కవిత్వం కూడా చెప్పారు— కవి కుమారులు కొందరు!!

డి. ఎల్. కె, కొడాలి

నేను ఒక కథ ఒక వ్యాసము వ్రాసి పంపాను. రెండు రెండు తడవల విడివిడిగానే తిరిగి వచ్చాయి. స్టాంపులు అంటించిన కవరు పంపకుండానే తిరిగివచ్చాయి ఎందుకు?

ఎక్కడైనా ఒకసారి ప్రచురణఅయిన రచయితల పట్ల పత్రికల వారికి ప్రత్యేక దృక్పథం వుంటుంది. అటువంటి రచయితలు కవరు పంపక పోయినా, పత్రికల వారు తమ స్వంత పోస్టేజీతో తిరిగి పంపేస్తూంటారు— మా పత్రికకు పనికిరాకున్నా ఎవరికైనా పంపించుకుంటారని అంతేగాని కార్యాలయానికి వచ్చిన అన్ని రచనలూ అలా తిప్పిపంపరు లలిత కుమారి గారూ.

టి. వి. ఎస్, రాంచీ

ప్రజాసామ్రాజ్యం అంటే ఓంటలు పాలించే దేశం. ఎందుకంటే, ప్రజాసామ్రాజ్యంలో చూసేది, కావలసింది సంఖ్య. విలువకాదు.

అంచేత? ఓంటలనే ప్రజలు ఎన్నుకుంటారని తీర్మానించేశారా?! కొన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే— ఆ పరిష్కారానికి దారి ఏర్పడాలంటే— సంఖ్యాబలం ఒక్కటే దారి. ఇక మీరనేది ప్రజాస్వామ్యం గురించే అనుకుంటాను! మనకి సామ్రాజ్యం ఎక్కడ?! విలువకే ప్రాధాన్యం యివ్వాలి న్యాయానికి. కాని ఎవరి విలువకి అన్న ప్రశ్నకి జవాబెక్కడ దొరుకుతుంది? మేధావి అయిన నిరంకుశుని పాలనకంటే ఓంటల ప్రజాస్వామ్యం మేలు.

జె, అమలాపురం

సంస్కారం కల్గి వుండడం అంటే ఏమిటి?

పాటివారి అభిరుచులు మనికి ఎబ్బెట్టుగా ఉన్నా భరించి చిరునవ్వు నవ్వకల్గడం.

పెళ్ళి కాకముందు మీరు ఎవరినేనా ప్రేమించారా?

ఆ! వారినే పెళ్ళాడాను కూడా!!

డి. ఆర్. కె, సీతానగరం

మీ పాఠకులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని ఉంది ...

సారీ, యిదేం పెన్‌ఫ్రెండ్స్ కాలం అనుకున్నారా?!

ఎమ్. కె. ఆర్, గార్లదిన్నె

పురుషునకువిక్కువగా ప్రేమిస్తున్న స్త్రీ చేసే ప్రమాణాలు నీటిమీద వ్రాతలు, గాలిలో కట్టిన మూటలు అంటారు. ఎంతవరకు నిజం?

కనీసం ఆడాళ్ళు గాలోనైనా చూసి రాస్తారు. మగవాళ్ళు మరీ శూన్యంలోనే కదా రాస్తారు! ప్రమాణాలు చేస్తారు! ఇదెంతవరకు నిజం?

వి. బిహెచ్. ఆర్, పుల్లేటికుర్రు

అన్యోన్యానురాగాలతో నిండివున్న భార్యాభర్తలు బిడ్డలు పుట్టగానే — అనురాగం— తల్లి బిడ్డవైపునకు చూస్తుందంటారు. ఎంతవరకు నిజం.

ఎవరంటే అలా అనేది? అది అర్థంలేని మాట. బిడ్డల రాకతో తల్లి బాధ్యతలు పెరుగుతాయి కనుక అలా అనిపిస్తుంది అంతేగాని—, భర్తమీద ప్రేమ పెరుగుతుంది. తరగదు.

బి. జె, సికింద్రాబాదు

ఈ కాలంలో హిందూ ధర్మానికి విరుద్ధంగా సినిమాలలో స్త్రీలు అసహ్యంగా నటిస్తున్నారు.

చిత్రం! మరైతే హిందూధర్మానుగుణంగా ఎలా నటించాలో సెలవివ్వ కూడదూ తమరు?

ఎం. వి. ఆర్, మోదుకూరు

నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయి. 'నీకు ఆస్తి ఉందా?' అని అడిగింది. నేను తెల్లబోయాను.

ఎందుకు? మీకు ఉద్యోగం లేదా? అందుకే మీరా పెళ్ళి చేసుకుంటే పోషించకలరో లేదో తేల్చుకుందామనుకుని ఉంటుందా తెలివైన ఆడపిల్ల!

డి. ౨. ర్, ఖర్గపూ

నా చదువు సినిమాలవల్ల పాడైపోయింది. యిప్పుడు చదవాలని ఉంది.

ఏం చెయ్యమంటారు? సినిమాలు నిషేధించమంటారా? సినిమాల ద్వారా విద్యాబోధన సాగించే ప్రణాళికలు రూపొందించమంటారా?

టి. జి. ఆర్, కరీంనగరు

నిరుద్యోగ సమస్యతో బాధపడేవారికి మనదేశంలో స్థానంలేదా?

లేకేం? ఉన్నమెజారిటీ—నిరుద్యోగులే కదా.


అతనూ బలంగా ఉండగలడు...
తండ్రికి తగ్గ కొడుకు!
"పిల్లలను బలంగా ఆరోగ్యంగా ఉంచుటకు మరియు వారి సరియైన పాలన పోషణకు తల్లికి తెలివి తేటలు అవసరం" అన్న విజ్ఞతగల వాక్కులు గుర్తుంచుకోండి.
మరియొక గుర్తుంచుకోవలసిన విషయం—మీ పిల్లల ఆరోగ్యానికి గ్లాక్సో మిల్క్-ఫుడ్ ఎంత ప్రయోజనకారియో! దానిలో బలం కోసం విటమిన్‌లు, రక్తం కోసం ఇనుము, ఎముకల పుష్టికి కేల్షియం, మరియు దేహాభివృద్ధికి ప్రొటీన్లు మొదలైన అన్ని పుష్టికర పదార్థాలు సమకూర్చబడ్డాయి.
ఏం, మీపాప కూడా గ్లాక్సో పాపయేనా?
గ్లాక్సో మిల్క్ ఫుడ్ పిల్లలకు బలం మరియు ఆరోగ్యం కలిగిస్తుంది
SUNSHINE
Glaxo
BUILDS BONNIE BABIES
FOR INFANT FEEDING
ROLLER DRIED
ENRICHED WITH VITAMINS

1972లో మీ రాశిఫలం

మిధునం

ప్రతి సంవత్సరం మే 22వ తేదీ నుంచి జూన్ 21వ తేదీవరకు సాయన సూర్యుడు మిధునరాశి యందు ఉంటాడు. కాబట్టి యీ తేదీల మధ్యన జన్మించినవారు, మిధునరాశియందు జన్మించిన వారుగా పరిగణింపబడుతున్నారు. జనన సమయంతోకాని నక్షత్రంతో కాని దీనికి నిమిత్తంలేదు,

1, 4, 10, 13, 19, 22, 28, 31

తేదీల్లో జన్మించినవారికి యీ సంవత్సరం చాలా బాగా ఉంటుంది.

విద్యార్థులు మంచిమార్కులతో కృతార్థులు కావచ్చును.

జనవరి :

ప్రయత్నించిన ప్రతిపనీ నెరవేరుతున్నట్లే ఉంటుంది. కాని ఫలితం మాత్రం చేతికి అందదు. వృత్తివ్యాపారాల్లో మీరు యేమీ చేయకపోవడమే మంచిదనే పరిస్థితి యేర్పడుతుంది. ఆందోళన కలుగుతుంది. సాటివారితో మాటపట్టింపులు రావచ్చును. ఉద్యోగంలో ఇతరులు చేసిన పొరబాట్లవల్ల మీకు శ్రమ కలుగుతుంది.

ఫిబ్రవరి :

అన్ని వ్యవహారాల్లోను క్రమంగా అనుకూలత యేర్పడుతుంది. వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. నూతన వ్యాపారాలు లాభిస్తాయి. మీకు మున్ముందు ఉపయోగించగల వ్యక్తులను కలుసుకొంటారు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ఆరోగ్యం బాగుంటుంది.

మార్చి :

వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు ఫలిస్తాయి. ఇదివరకు మీకు యేర్పడిన సందేహాలు తొలగిపోవడం వలన ముఖ్యమైన వ్యవహారాల్లో దృష్టిని కేంద్రీకరించగలరు. విలాసవస్తువులు కొంటారు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

ఏప్రిల్

వృత్తివ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు [illegible]. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభి[illegible]. అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకుని [illegible]ష్టం చేసికొనే ప్రమాదం ఉంది.

మే :

ఈ నెలలో మీ కార్యక్రమాల్లో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

జూన్

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు. కొంతమంది మిత్రుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం వలన శ్రమ కలుగుతుంది. శుభకార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు.

జూలై :

అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

ఆగస్టు

ఆదాయం ఎలాగ యెలాగఉన్నా, అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. కొన్ని వ్యవహారాల్లో మీరు మొగమాటాలకు లొంగిపోవడం వలన అనవసరమైన శ్రమ కలుగుతుంది. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. సజ్జనసాంగత్యం లభించగలదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

సెప్టెంబరు

ఈనెలలో యెన్నో అవకాశాలు ఆకర్షణీయంగా కన్పిస్తాయి. కాని అవి కార్యరూపాన్ని ధరించడం కష్టం. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. మీకు మున్ముందు ఉపయోగించగల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

అక్టోబరు :

సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. కొంతమంది మిత్రులతో అకారణంగా భేదాభిప్రాయాలు రావచ్చును. బంధువులకు సహాయం చేస్తారు. మీ ప్రయత్నాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. ఉద్యోగంలో సాటివారి అసూయకు గురికాగలరు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. సందేహాలు కలుగుతాయి.

నవంబరు

వృత్తిలో ఇదివరకు చేజారిపోయిన అవకాశాలు కూడా తిరిగి లభిస్తాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

డిసెంబరు :

ఏ వ్యవహారంలోనైనా చేజిక్కిన ఫలితంతో సంతృప్తి పొందడం మంచిది. కొన్ని వ్యవహారాల్లో ఆకస్మికంగా వ్యతిరేకత యేర్పడుతుంది. వృత్తివ్యాపారాల్లో ఆందోళనకు గురి కాగలరు. ఉద్యోగంలో మార్పుల నిమిత్తం ప్రయత్నం చేయడానికి ఇది సమయం కాదు. సాహిత్యకళారంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి.

కర్కాటకం

ప్రతి సంవత్సరం జూన్ 22వ తేదీ నుంచి జూలై 22వ తేదీ వరకు సాయన సూర్యుడు కర్కాటక రాశి యందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యన జన్మించిన వారు కర్కాటకరాశియందు జన్మించిన వారుగా పరిగణింపబడుతున్నారు. జనన సమయంతో కాని నక్షత్రంతో కాని దీనికి నిమిత్తంలేదు.

1, 4, 10, 13, 19, 22, 28

తేదీల్లో జన్మించిన వారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కాగలరు.

జనవరి :

ఇతరుల మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. వృత్తివ్యాపారాల్లో ఆకస్మికంగా సాటివారిపోటీ పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం వలన మున్ముందు ఇబ్బంది కలుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి. నూతన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

ఫిబ్రవరి :

ప్రతి వ్యవహారంలోను మీకు యేదో ఒక సందేహం కలుగుతుంది. కొన్ని వ్యవహారాల్లో మీ వాలకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఉద్యోగంలో ఇతరుల మూలంగా మీకు శ్రమ కలుగుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. శుభకార్యాల విషయంలో కొత్త సమస్యలు తలయెత్తవచ్చును. ఆందోళనకు గురి కాగలరు.



మీకు ఇంట్లో అలంకరణలకు కావలసినవన్నీ పూర్తిగా బిన్‌టెక్స్ శ్రేణిలోనే వాడండి. బట్ట, డిజైనులు కూడా దక్షిణ ఇండియాలో ప్రసిద్ధిపొందిన సాలీల దగ్గరనుంచి విశిష్టతకు పరీక్ష చేయబడిన పవర్‌లూమ్స్‌నుండి అతి జాగ్రత్తగా బిన్నీ నిపుణులు ఎన్నినవి కాబట్టి అసాధారణంగాను, అమోఘంగాను ఉంటాయి అవి.

బిన్‌టెక్స్ శ్రేణిలో ఇవి అన్నీ వున్నాయి:
స్టాండర్డ్, జాకరాండా, కాండీ-చారలు మరియు రంగురంగుల పక్క దుప్పట్లు, తెరలు మరియు స్టాండర్డ్ తువ్వాళ్లు మరియు మ్యాట్లు, నెప్‌ట్యూన్ నెట్ తెరలు, హోమ్‌ల్యాండ్ మ్యాటీ మరియు సిరోకో కేస్‌మెంట్. ప్రెసిడెన్సీ జంపకానాలు. కిఒక్లాక్ మరియు సాదా, చారల నూలుదుప్పట్లు బల్లగుడ్డలు, టేబిల్ మ్యాట్స్, సర్వియెట్టులు, న్యాప్‌కిన్స్, తలగడా గలేబులు.

బిన్‌టెక్స్

బిన్నీ లిమిటెడ్‌వారి పురస్సరణ అమ్మకము

రాశిఫలం

మార్చి

వృత్తివ్యాపారాల్లో అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

ఏప్రిల్

ఈ నెలలో మీ కార్యక్రమాలకు యేవో ఆటంకాలు వస్తాయి. కాని మీరు నేర్పుగా వాటిని తొలగించుకొనగలరు. అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు శ్రమమీద నెరవేరతాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి.

మే :

వృత్తివ్యాపారాల్లో మీరు యిదివరకుచేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. కొన్ని వ్యవహారాల్లో మీరు తొందరపడడం వలన చేజిక్కిన అవకాశాలను కూడా కోల్పోవచ్చును.

జూన్ :

ఈ నెలలో మీ కార్యక్రమాల్లో వ్యతిరేకత యేర్పడుతుంది. ఇతరుల మూలంగా మీరు నిందలకు గురి కావలసి వస్తుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఆరోగ్యం బాగుండదు. దూరప్రయాణాలు వాయిదా వేయడం మంచిది.

జూలై

కొన్ని వ్యవహారాల్లో మీరు మొగమాటాలకు లొంగిపోవడం వలన అనవసరమైన శ్రమ కలుగుతుంది. వృత్తివ్యాపారాల్లో ఆదాయ వ్యయాలు రెండూకూడా పెరుగుతాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. ఉద్యోగంలో అనుకూలత లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

ఆగష్టు :

మీకు ముమ్మందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. విలాస వస్తువులు కొంటారు. శుభకార్యాల విషయంలో స్వల్పాభివృద్ధిని సాధించగలరు.

సెప్టెంబరు :

వృత్తివ్యాపారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. పుణ్యకార్యాలు చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. కొన్ని వ్యవహారాల్లో మీకు సందేహాలు కలగడంవలన మీరు పొందవలసినంత ఫలితాన్ని పొందలేక పోవచ్చును.

అక్టోబరు

కొన్ని వ్యవహారాల్లో శ్రమ కలిగినా, దానికి తగిన ఫలితం లభిస్తుంది. వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. నూతన వ్యవహారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి.

నవంబరు :

వృత్తిలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి. ప్రయాణాలు స్వల్పంగా లాభిస్తాయి. కొంతమంది మిత్రుల మూలంగా మీరు శ్రమకు గురికాగలరు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. ముఖ్యమైన వ్యవహారాల్లో ఓరవ చూపించవలసిన సమయం.

డిసెంబరు :


వ్యాపారంలో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో మిత్రులకు సహాయం చేయగలరు. కొన్ని వ్యవహారాల్లో ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరు వరకు నిలవదు. దైవకార్యాలు నెరవేరతాయి.

—మహేష్

(పైవారం: సింహం, కన్య)

ప్రపంచ జూడో ఛాంపియన్ తన శిక్షణ రహస్యాన్ని వెల్లడిస్తున్నాడు

క్రొత్త వ్యాయామసాధనం కేవలం రోజుకు 5 నిమిషాలలోనే ఛాంపియన్ కండలు పెంచింది.



ఎంస్టెర్‌డాం: ప్రపంచ హెవీ వెయిట్ జూడో ఛాంపియన్ వింరస్కా, తన శిక్షణ 'రహస్యం'—ఒక అద్భుతమైన నవీన వ్యాయామసాధనం బుల్‌వర్కర్ 2 అని తెలియ చేశాడు. ఇదిగో అతను మాకు వ్రాసిన లేఖ:

"ప్రియమైన అయ్యలారా,

మీరు జూడోలో పాల్గొనదలచెనంటే, మీ కండరములు శక్తివంతములై, దృఢముగా ఉండాలి. అందుకోసమే నేను ప్రతిరోజు బుల్‌వర్కర్‌తో పని చేస్తాను. అది నిజంగా అద్భుతమైన కండలు పెంపొందిస్తుంది, మరియు చెప్పుకోతగ్గ సత్యమేమంటే కేవలం రోజుకు 5 నిమిషాలలో బుల్‌వర్కర్ అతిక్లిష్టమైన పోటీలలో పాల్గొని నాకు ఉత్కృష్టమైన పద్ధతిలో విజయం చేకూర్చుటకు అవసరమైన అదనపు బలము మరియు సహనశీలత నాకు లభింప చేసింది. నేను నా జీవితములో అధికభాగము ఈ సంభ్రమజనకమైన పూర్వపు వ్యాయామ పద్ధతికి ఈయవలసి ఉంది. ఎవరైనా సరే ఆటగాడైనా కాకపోయినా జీవన విజేత కావాలనుకొంటే వారికి బుల్‌వర్కర్‌ను మనస్ఫూర్తిగా సిఫారసు చేస్తున్నాను.


మీ విధేయుడు

(signature)

వింరస్కా

ప్రపంచ ఛాంపియను బ్లాక్ బెల్ట్ జూడో."

కేవలం రోజుకు 5 నిమిషాల ద్వారా మీరు బలిష్టమైన కండలు పెంచుటకు, భుజములు వెడల్పు చేయుటకు, పొట్ట చక్కగా తగ్గించుటకు, మీ శరీరాలకు తగిన ఆరోగ్యంగా, ఉత్సాహముతో పొంగులు వారేటట్లు చేయుటకు, ఆ అనుభూతి పొందుటకు, మరియొక



బుల్‌వర్కర్ గురించి మిగతా ఛాంపియన్లు కూడా ఆమోదముద్ర వేశారు ఎవరంటే వెనుకటి హెవీ వెయిట్ ఛాంపియను కేసియస్ క్లే, మూడు సార్లు ఇంగ్లీషు వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియను జాన్ పేర్స్ ప్రపంచ సైక్లింగ్ ఛాంపియను ఎడీ మెర్క్స్ మరియు అసంఖ్యాక స్పోర్ట్స్ డాక్టర్లు, శిక్షకులు మరియు పోషకులు.

ఛాంపియన్ కేసియస్ క్లే అంటాడు: "బుల్‌వర్కరు వ్యాయామములో ఉండే చమటను, కష్టమును లేకుండా చేస్తుంది మరియు అది నిజంగా పని చేస్తుంది!"

రెండు వారాలలోనే ఫలితాలకు గ్యారంటీ! మరి కేవలం రెండు వారాల శిక్షణ అనంతరం మీరు స్వయంగా మీ అభివృద్ధిని టేపుతో కొలుచుకొన లేక పోతే-స్వయంగా ఫలితాలు అద్దంలో చూచుకొనలేకపోతే—మీరేమీ చెల్లింపవద్దు. బుల్‌వర్కర్ తో మీ శక్తి ప్రతివారము సగటు 4% చొప్పున అధికమగునట్లు గ్యారంటీ ఛాంపియన్లందరూ ప్రశంసించిన అద్భుతమైన ఈ క్రొత్త శిక్షణ కార్యక్రమము గురించి చేసి చూపుతున్న ఫొటోలు కల పూర్తి వివరములతో వున్న ఉచిత ప్రోచరు అందుకొనుటకై నేడే ఈ కూపను పంపించండి

© Mail Order Sales Pvt. Ltd
15 Mathew Road Near Opera House, Bombay 4.

అన్ని వయస్సులలోని పురుషులూ అద్భుతమైన ఫలితాలు పొందినారు

"ఒక్క నెలలోనే నా శరీరములోని ప్రతిభాగము 1.3 సెం. మీ నుండి 2.6 సెం. మీ వరకు పెంపు. ఛాతి 5.2 సెంటీ-పెంచాను. బుల్‌వర్కర్ అత్యద్భుతం!"

జె.టి. (కాలింపాంగ్)

"బుల్‌వర్కర్ వలన ఫలితాలు నిజంగా చూపిస్తాయి. ఒక్క వారానికే నేనెంతో బలంగా ఉండే భావన కలిగింది, మరియు అది వ్యాయామ కాలాన్ని అవసరమే లేనంత తక్కువగా చేసింది"

ఎస్ ఆర్ (మద్రాసు)

"బుల్‌వర్కర్ కొనవలెనని నేనిన నిర్ణయం నిజంగా నా జీవితంలో నేను తీసుకొన్న అతి ముఖ్యమైన నిర్ణయములలో ఒకటి"

జె.యం ఆర్ (క్విలన్)

"బుల్‌వర్కర్ నాకు చాల లాభదాయకమైనది నా వయస్సు 65 సంవత్సరాలు"

డి.యం.బి (లాల్ నగర్)

ఉచితం

18/21 Tel

నాకు బుల్‌వర్కర్ శిక్షణ కార్యక్రమము గురించి వ్యాయామము చేసి చూపుతున్న ఫొటోలు గల వివరములతో కూడిన పూర్తి సమాచారము గల ప్రోచరు తిరుగుటపాలో పంపించండి.

పేరు SW5

చిరునామా ....

.... వయస్సు.....

BULLWORKER SERVICE 15 Mathew Road, Near Opera House, Bombay 4

దయయుంచిమా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

వారఫలం

10.12-1971 శుక్రవారం మొదలు 16 12-1971 గురువారం వరకు

మేషం : వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును.

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

వృషభం : వృత్తిలో ఆదాయం బాగుంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. వారం ఆఖరులో ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మిథునం: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సాటివారితో వాదప్రతివాదాలు తగవు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

కర్కాటకం: వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

స్త్రీలకు— సంతోషకరమైన వార్తలను వింటారు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

సింహం : భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు మీ మంచితనమే మీకు కొన్ని వ్యవహారాల్లో ఇబ్బందిని కలిగిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు.

కన్య: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

వృశ్చికం: మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితి యేర్పడుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు.

ధనుస్సు వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. బంధువులకు సహాయం చేస్తారు.

మకరం : రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి.

స్త్రీలకు—ప్రయాణాలోచనలు చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం : కొన్ని వ్యవహారాల్లో ఆందోళన కల్గుతుంది. వ్యాపారంలో శ్రమకు గురికాగలరు. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మీనం : వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. వారం మధ్యలో ప్రయాస కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తివ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

—మహేష ●



హే! ఆషాఢస్య ప్రథమ దివస!!

భారతి ముక్తేవి

✷ 'ఇదిగో' ఇంట్లో అడుగుపెట్టగానే అందించింది ఉత్తరాన్ని తల్లి.

'నా ముఖం, ఒళిఛాదస్తం' ఉత్తరం బల్లమీద పడేసి వో నవ్వు నవ్వాడు రామం.

'ఈవిడేది' అన్నాడు ఇల్లంతా కలయ చూస్తూ.

'ఇప్పుడే వస్తుందిలే— పేరంటాని కెళ్ళింది' తల్లి సమాధానం.

మళ్ళా వోమాటు ఉత్తరాన్ని చదివాడు రామం.

'ఎవరిదగ్గరనుంచి' రామం ముఖం చూస్తూ అడిగింది తల్లి.

'మామగారు — ఆషాఢమాసం వస్తోందిట, వాళ్ళ అమ్మాయిని పంపించాలిట.'

'అవును మరి తొలి ఆషాఢంలో ఆడపిల్ల పుట్టింట్లోనే ఉండాలి మరి.'

'నాన్సెన్స్' సాక్సు బల్లకిందకు విసిరి కొడుతూ అన్నాడు రామం.

'బావుంది— లోకానికంతా వున్నదే — తొలి ఆషాఢంలో ఆ అమ్మాయి అత్తారింట్లో ఉండకూడదు. నువ్వు కూడా అత్తారింటికి వెళ్ళకూడదు.' రామం ముఖం చూస్తూ నవ్వింది తల్లి. అమ్మ అలా నవ్వినపుడు రామానికి బలే కోప మొస్తుంది ఎందుకో?

'అయినా అత్తాకోడలు వో ఇంటో

ఉంటే ఏమవుతుందిట'— గొంతు కాస్త రెట్టించాడు రామం.

తల్లి పకపకా నవ్వింది. గదిలోంచి వస్తూ తండ్రి కూడా నవ్వాడు.

'అది కాదురా అత్తాకోడళ్ళు వో గడప దాటకూడదంతే' అన్నాడు తండ్రి.

'గడపదాటితే ఏమవుతుందో చూద్దాం మనం' రామం తండ్రికేసి చూసాడు.

'అదేం కుదరదులే.'

'అలాటప్పుడు ఆ ఆషాఢం ఏదో అయ్యాకే పెళ్ళిళ్ళు చెయ్యొచ్చుగా— వైశాఖంలో పెళ్ళిచేయటం దేనికి' — ఈమాటు అమ్మా నాన్నతోపాటు రామం కూడా నవ్వేశాడు.

పట్టుచీర ఫెళ ఫెళ మంటుంటే గుమ్మంలో అడుగుపెట్టింది ఇందిర.

'ఇదిగో మీ నాన్న ఉత్తరం.'

ఉత్తరం చదువుతున్నంతసేపు ఇందిర ముఖంలోకి చూచాడు రామం. సంతోషం ముఖంలో దాచుకోలేకపోతోంది. ఒక్కసారి గుమ్మంలోకి చూసాడు రామం. అమ్మ నాన్న లోపల కెప్పుడో వెళ్ళిపోయారు.

'ఊ — ఏమంటావ్' అన్నాడు కాస్త నెమ్మదిగా రామం.

'హాయిగా వెడతాను.'

'వెళ్ళిపోతావా' ఆవిడ అభిప్రాయాన్ని తెలుసుకోవాలని మళ్ళా అడిగాడు.

'వెళ్ళద్దు మరి—రెండు నెలలయింది మా వాళ్ళని చూసి — మా బుజ్జిగాడు ఎలా

హా! ఆషాఢస్యా..

వున్నాడో ఏమో —' ఇందిర క్షణంసేపు పుట్టింటి ఆలోచనల్లో తేలిపోయింది.

'సరే వెళ్ళు— అక్కడేవుండు— మళ్ళా రాకు' ఇందిర చేతిలో ఉత్తరం లాక్కుని విసిరికొట్టాడు రామం.

ఇందిర విస్తుపోయింది.

'మీరూ నేనూ కలిసే వెళదాం— కొన్ని రోజులుండి వచ్చేయొచ్చు మీరు — అయినా దిక్కుమాలిన ఆఫీసు రోజూ ఉండేదేగా—'

'నీ సలహా అడగలేదు నేను' —

పెళ్ళయి రెండు నెలలన్నా కాకుండా అప్పుడే రావాలా ఆషాఢ మాసం కొంప మునిగిపోతున్నట్టు! ఇంతకు ముందు ఎన్ని ఆషాఢాలు వచ్చి వెళ్ళలేదు కనక. ఎప్పుడు వచ్చేవో, ఎప్పుడు పోయేవో, — అయినా ఒక రోజా రెండు రోజులా — నెల్లాళ్ళు, అంటే ముప్ఫై రోజులు, ముప్ఫయి రాత్రులు, ముప్ఫయి పగళ్ళు —ఇంపాసిబుల్, ఇంపాసిబుల్.

వేలు చుర్రుమని కాలగానే సిగరెట్టు ముక్క యాష్ట్రేలో పడేశాడు రామం.

ఈ మామగారొకరు, పెద్ద సాంప్రదాయాలతో కొట్టుకు పోతున్నట్టు—రామానికి దూరంగావున్న మామగారిమీద చాలా కోపం వచ్చింది. ఆ కోపం పోస్ట్‌మన్ మీద, తల్లిమీదకూడా వ్యాపించింది.

అతి ముఖ్యమయిన ఉత్తరాలు చాలా ఆలస్యంగా అందించేడం; నాటుగిళ్ళ అవే తల వడేయుటము పోస్టుమాను కలవాటే — ఇదెందుకో అతి ముఖ్యమయిన దానిలా పట్టుకొచ్చి పడేశాడు — అమ్మమాత్రం, 'అబ్బాయ్, నీకేదో ఉత్తరం వచ్చిందిరా, చెప్పడమే మరిచాను., చూసావా ఎంత మతిమరుపో' అంటూ పదిహేను రోజుల తర్వాత ఉత్తరాన్ని చేతికిచ్చిన రోజులు లేక పోలేదు! మరి ఈ రోజు! ఇంతకీ తన దురదృష్టం.

* * *

వో మెరవులాటి ఆలోచన రామం బుర్రలో వెలిసింది. తండ్రి పక్కన ఫోం చేస్తున్న రామం సంభాషణ ఎలా ప్రారంభించాలో తెలియక తికమక పడ్డాడు. ముద్ద గొంతులోకి దిగటంలేదు —

'అమ్మా, పిన్ని మనింటికొచ్చి ఎన్నేళ్ళయిందో చూసావా' — రామం తల్లి ముఖంలోకి చూచాడు.

'నిజమే మరి, దాని కూతురి పెళ్ళికి కూడా మనం వెళ్ళలేదు. నాకూ చూడాలని ప్రాణం పీకుతోంది'

అమ్మమాటలకి రామం లేచి గంతు లెయ్యాలనిపించింది.

'చుట్టరికాలు వస్తూపోతూ వుంటేనే మరి' అన్నాడు రామం.

'దానికయినా నాకయినా ఒకటే గొడవ, ఇల్లు — ఇల్లువదలి పోవాలంటే కుదరదు'

'బావుంది — ఇల్లు ఏమీ అవదులే — మేమంతా వున్నాంగా—నువ్వ హాయిగా పిన్ని దగ్గరకెళ్ళి వో నెల్లాళ్ళుండిరా' — గుమ్మంలో నుంచున్న భార్యకేసి రహస్యంగా చూస్తూ అన్నాడు రాము.


'మీ ఆవిడ దోవను ఆవిడ, మీ అమ్మ దోవను అమ్మ వెళ్ళిపోతే నేను ఈ వంటలు వార్పులు చేయలేను బాబూ'

రామం ముఖం ఒక్కసారి పాలిపోయింది. పెద్ద ఆలోచన ఒక్క క్షణంలో ఆర్పేశారు నాన్నగారు.

అమ్మ పిన్నివాళ్ళ ఊరెడితే ఇందిర పుట్టింటి కెళ్ళాల్సిన సమస్య రాదు. గడపలు పెద్ద సమస్యలుగా కళ్ళముందు నిలవవు — ప్చ్! ఏం లాభం!

తానొకటి తలుస్తే నాన్నొకటి తలచారు!

'ఎంతసేపు కలుపుతావురా — తిను' అమ్మ గొంతు విని ఉలిక్కిపడ్డాడు



హే! ఆషాఢస్యా...

రామం

'నీ ఇష్టం — వెడితే పిన్ని సంతోషిస్తుందంతే' నెమ్మదిగా లేచాడు రామం.

ఆషాఢం దగ్గరకొస్తున్నకొలదీ రామం మనసుకి విశ్రాంతి దూరమవుతోంది. ఊళ్ళోనే అత్తారిల్లయితే, ఏ సినిమా హాల్లోనో, హోటల్లోనో, రోడ్డు చివర లోనో కలుసుకోవచ్చు—ఈ పెద్దవాళ్ళకేం ఇలాగే చెబుతారు. ఒకసారి అమ్మమీద, నాన్నమీద, మామగారిమీద, ఊళ్ళో పెద్ద వాళ్ళందరిమీద కూడా కోపం వచ్చింది రామానికి!

పెట్లో అగ్గిపుల్ల లయిపోయాయి. వెధవ అగ్గిపుల్లలకోసం ఎవడు వెడతాడు వంటింటిదాకా.

'ఇదిగో'—కేక పెట్టాడు రామం.

పనిలో వున్న ఇందిర చీరకొంగుతో చేతులు తుడుచుకుంటూ వచ్చింది.

'అగ్గిపెట్టె'

'దీనికేనా ఇంత కేకపెట్టారు.' ఇందిర అగ్గిపెట్టె రామం ఒళ్ళో పడేసింది.

'ఆగాగు' అన్నాడు.

'పని అయ్యాక వస్తాను'

'నేను పెద్ద సమస్యతో తల బాదుకుంటూంటే నీకేం పట్టదు—సరే వెళ్ళు'—

ఇందిర సోఫాలో కూలబడింది.

'మా స్నేహితుడు గది ఖాళీచేసి ఇవాళ ఊరెడుతున్నాడు ఆఫీసు పనిమీద—వాడి గది మనం తీసుకుందాం—ఎలావుంది ఆలోచన'—ఇందిర పకపకా నవ్వేసింది రామం మాటలకి.

'స్టుపిడ్—ఏమీ అర్థంకాదు — వెళ్ళు—పని చేసుకో'—రామం కిటికీలోకి చూస్తూ నిలబడ్డాడు.

'నెల్లాళ్ళకోసం గది తీసుకుంటే అందరూ నవ్వరూ—అయినా అత్తగారూ మామగారూ ఒప్పుకోవద్దూ'

'ఎవరో నవ్వితే నాకేమిటి — ఇప్పుడు ఆషాఢం అని వెడతాం—ఆ తర్వాత మీ అమ్మ శ్రావణమాసం నోములని ఉంచేస్తుంది—నేనొక్కణ్ణే ఉండలేను ఇందూ'—

రామం కిటికీలోకి చూస్తూ నిలబడ్డాడు.

ఇందిర మాట్లాడలేదు.

'అమ్మ పిలుస్తోంది'

ఇందిర కదలలేదు.

'నిన్నే, అమ్మ పిలుస్తోంది వెళ్ళు'

గబగబా పమిటతో కన్నీళ్ళు తుడ్చుకుని వెళ్ళిపోయింది ఇందిర.

*

రామం గదిలో అడుగుపెట్టాడు. తండ్రి పేపరు చూస్తున్నాడు. తన అభిప్రాయాన్ని బయటపెట్టడానికి నానా ఇబ్బందీ పడుతూ చివరకి తేల్చాడు రామం.

'హాయిగా వెళ్ళి ఉండండి—నెల్లాళ్ళు ఇట్టే తిరిగొస్తాయి' అన్నాడు పేపరులోంచి తల తీయకుండానే తండ్రి. తండ్రికి ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియక ఉక్కిరిబిక్కిరయ్యాడు రామం.

* * *

రామం, ఇందిర చిన్నగదిలో హాయిగా వున్నారు. 'ఏమో బాబూ ఎలా వుంటారో, పురుళ్ళకని, పెళ్ళిళ్ళకని పుట్టింటికెళ్ళి కూచుని' అనుకుంది ఇందిర ఆషాఢాన్ని గెల్చుకున్నామన్న ఆనందంలో.

* *

'ఇదేమిటండీ ఖర్మ'

ఇందిరమాట క్షణం అర్థంకాలేదు రామానికి.

'ఏమైంది'

'ఏమవాలో అదే అయింది— ఆ ఇంటాయన వచ్చాడు, నాదగ్గర నుంచి గది తీసుకున్న మనిషి నాకు అప్పగించాలి కాని ఇదేమిటని ఒకటే గోల—నాకు తెలియదు మీతో మాట్లాడమన్నాను'—

ఇందిర చిరాగ్గా ముఖం పెట్టింది.

రామం బట్టలు మార్చుకుని కాఫీ తాగుతున్నాడు — యమునిలా ప్రత్యక్షమయ్యాడు ఇంటివాడు—

ఎంతో నచ్చచెప్పాడు, బతిమాలాడు రామం ఇంటివాణ్ణి. 'ఈనెల అయిపోయాక ఒక్కరోజయినా మాకొద్దు ఈ గది' అన్నాడు.

'అదేమీ కుదరదు, ఆషాఢంలో మా అమ్మాయి వస్తుంది. మా అల్లుడికి ఇక్కడే ఉద్యోగమయింది. అత్త అల్లుడు ఒక గడపలోంచి నడవకూడదు. అందుకు ఈ గది ప్రత్యేకంగా కావాలి' అన్నాడు వేరో మాటకి అవకాశం లేకుండా.

ధర్మపత్ని — ధర్మపథం



— బులుసు వెంకటరమణయ్య

భార్య భర్తయొక్క శరీరంలో సగం భాగమని అంటారు. 'అర్ధోహవా ఏష ఆత్మనో యత్పత్నీ' అని శ్రుతి. మగవానికి సంపూర్ణ పురుషత్వం భార్యతో ఉన్నప్పుడే కలుగుతుంది.

భార్య, భర్త గృహానికి రాగానే అతని బాధ్యతను అంతా తానే వహించి, అన్ని విధాలా అతని శ్రేయోభివృద్ధికి పాటుపడు తుంది. పాటుపడడం ఆమె ధర్మం.

ఉత్తమురాలైన భార్యయే ధర్మపత్ని! ఆమె భర్త విషయమై ఎలా ఉండవలసినదీ యీ శ్లోకం తెలుపుతున్నది—

'కార్యేషు దాసీ కరణేషు మంత్రీ
రూపే చ లక్ష్మీః క్షమయా ధరిత్రీ,
స్నేహే చ మాతా శయనే చ వేశ్యా
షడ్ధర్మ యుక్తా ఖలు ధర్మపత్నీ.'

ధర్మపత్ని ఆరు ఉత్తమగుణాలు కలిగి ఉండాలి. పనులు చెయ్యడంలో దాసి వలె ప్రవర్తించాలి. చేయవలసినవాటిని గురించి సలహా లివ్వడంలో మంత్రివలె ఉండాలి. చక్కదనంలో లక్ష్మీదేవిని పోలి ఉండాలి. ఓర్పులో భూమిని తలపునకు తేవాలి. స్నేహం చూపడంలో తల్లివలె తోచాలి. శయన సమయంలో వేశ్యవలె భర్త మనస్సును ఆకర్షించాలి—అని దీని అభిప్రాయం.

భర్తకు సేవ చెయ్యవలసినప్పుడు భార్య, తానూ అతనితో సమానురాలననే భావాన్ని విడిచి, పనికత్తె మాదిరిగా అతనికి కావలసిన పనుల నన్నిటినీ నెరవేరుస్తూ ఉండాలి. ఆయా సందర్భాల్లో ఏమి చెయ్యాలో తెలియక భర్త అయోమయ స్థితిలో ఉన్నప్పుడు—మహారాజుకి మంత్రి సలహా యిచ్చినట్లు చక్కని సలహానిచ్చి, ఆ సమస్యను పరిష్కరించాలి. దీనికి ఆలోచించే సామర్థ్యం ఎంతో అవసరం.

ఎట్టి శక్తి సామర్థ్యాలు ఉన్నా, మహిళ వికార రూపం కలిగివుంటే భర్తకు సంతృప్తి కలగడం కష్టం! అందువల్ల భార్య గొప్ప సౌందర్యవతి కాకపోయినా, కళ కళ లాడుతున్న ముఖంతో లక్ష్మీదేవి వలె కానవస్తూ ఉండాలి.

ఉత్తమురాలైన యువతికి సహన గుణం వుంటుంది. భూదేవి ఎలా అన్నిటినీ సహిస్తూ వున్నదో అలాగే ఆమె కూడా ఎంతో సహన గుణం అలవరుచుకోవాలి! సంతానవతి అయిన యువతికి శాంతగుణం లేకపోతే పిల్లలను పెంచి పెద్ద చేయడం సాధ్యం కాదు.

ఎవరు ఎన్ని విధాల ప్రేమ చూపినాసరే! తల్లికున్న ప్రేమ మరెవ్వరికీ ఉండదు. తాను ఎన్ని బాధలనైనా పడి బిడ్డల అభివృద్ధికి పాటుపడేది మాతృదేవి మాత్రమే! తల్లి ప్రేమతో చూచే మాదిరిగా ప్రేమ చూపే భార్య ఉత్తమ యిల్లాలు!

మనస్సును ఆకర్షించడంలో వేశ్యవలె ఉండాలి. వేశ్యతోడి సామ్యం వేశ్యా సహజమైన ప్రవర్తననూ, ధనం ఆకర్షించడాన్నీ అనుసరించికాదని గ్రహించాలి. ●

హే! ఆషాఢస్యా...

క్షణకాలం దిక్కుతోచలేదు రామానికి.

'సరే చూడు ఇందూ, ఆఫీసుకి సెలవు పెట్టేస్తాను—మీ వాన్నకి రాయి, నాకు ఏ గది ప్రత్యేకించమని, ఏం'—ఇందిర ముఖం ఒకసారి వెలిగింది. హాయిగా పుట్టింట్లో తను భర్త ఏ నెల్లాళ్ళు గడపవచ్చు.

రామం ఆఫీసుకెళ్ళిన అర్థగంటకే వీధి తలుపు చప్పుడయింది. అప్పుడే సెలవు పెట్టి వచ్చేశాడేమో అని ఆలోచిస్తూ తలుపు తీసింది ఇందిర.

గుమ్మంలో మామగారు!!

'చూడమ్మాయ్, మీరిలా విడిగా ఉండటం మీ అత్తగారికి నచ్చలేదు—అయినా ఆవిడ చెల్లెల్ని చూడాలని అనుకుంటోంది—వాడేమో నిన్ను పుట్టింటికి పంపడాయే — అందుకని ఆషాఢంలో మీ అత్తగారు ఇక్కడ లేకుండా వుంటే సరిపోతుంది గదా అని ఆవిడ చెల్లెలింటికి వెడతానంటోంది—అబ్బాయిరాగానే ఇద్దరూ వచ్చేయండి'—

'హమ్మయ్యా' ఇందిర విశ్రాంతిగా ఊపిరి పీల్చుకుంది మామగారు వెళ్ళిపోగానే'

ఇంటివాడితో పేచీ అక్కర్లేదు.

ఆఫీసుకి సెలవక్కర్లేదు

టిక్కట్లకి డబ్బు తగలెయ్యక్కర్లేదు!

గుమ్మంలో అడుగుపెట్టగానే రామానికి చెప్పింది శుభవార్త. రామం పొంగిపోయాడు.

'చూసావా మావాళ్ళు. ఎంత మంచి వాళ్ళో' అన్నాడు ఒక్కసారిగా.

తల్లి రేపు ప్రయాణం. ఎల్లుండితో ఆషాఢం వచ్చేస్తుంది. అవి ఇవి సర్దుతోంది. పిన్నికి ఇష్టమని చిన్న జాడీలో ఊరగాయ సర్దింది.

నాలుగు గంటలకి ప్రయాణం. సామానంతా సర్దుకోటం అయింది.

కాఫీ ఫలహారాలుచేసి హాలులో కూచుని కబుర్లు చెప్పుకుంటున్నారు. రామం, ఇందిర, తల్లి, తండ్రి.

పోస్ట్‌మాన్ పడేసిన ఉత్తరాన్ని చదువుతున్నాడు తండ్రి.

'మళ్ళీ మామగారేమో చూడండి'

అన్నాడు రామేం:

ఉత్తరం చదవటం పూర్తిచేసి తల్లి కేసి చూసాడు ముసలాయన.

రామంకేసి చూసాడు తర్వాత.

'మీ చెల్లాయి మొగుడు వస్తున్నారట రాత్రికి'

తల్లి ముఖంలోకి చూచాడు తండ్రి.

రామం ముఖం ఒకసారి పాలిపోయింది.

ఇందిర కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

'ఏమిటో చెప్పండి సరిగ్గా' అంది ఖంగారుగా తల్లి.

'ఏముంది – మీ మరిది నెల్లాళ్ళు సెలవు పెట్టి వస్తున్నాడు. అక్కను చూడాలని మీ చెల్లాయి చాలా అనుకుంటోందిట. పైగా వాళ్ళ అల్లుడు ఉద్యోగ ప్రయత్నాలకోసం వస్తున్నాడట. ఆషాఢ మాసంకదా అత్త అల్లుడు ఒకే గడపలో నడవకూడదనీ, చాలా రోజులై అక్కని చూడాలనుకుంటోందని – బయల్దేరి వస్తున్నారు—ఈ ఉత్తరం నిన్న ఇయ్యాల్సింది, ఇవాళ ఇచ్చాడు. అదీ – విన్నావా' – ముసలాయన రాముం ముఖంలోకి చూచి నవ్వాడు.

రామమూ నవ్వాడు ఏడ్వలేక!

ఇంక ఉపాయాలు ఆలోచించే స్థితి దాటిపోయింది రామం బుర్ర.

తను నిమిత్తమాత్రుడు, తను చేయగలది ఏమీలేదు!

ఇందిర రైల్లో కూర్చుంది.

అనుబంధాల్ని, ఆప్యాయతల్ని దూరానికి దగ్గరికి తీసుకుపోయే రైలుకూసి కదిలింది.

రామం గుండె కదిలింది!

తనూ ఈ రైల్లో ఎక్కిపోతేనేం!

నీళ్ళు నిండిన కళ్ళతో రామంకేసి చూసింది ఇందిర.


రైలుతోపాటు, రామమూ కదిలాడు!

'ఇంక నెల్లాళ్ళు' – ఏడ్వాలనిపించింది రామానికి. నీళ్ళు తిరిగిన కళ్ళు రహస్యంగా తుడుచుకున్నాడు నడుస్తూ'

రాత్రి నిద్రలేకుండానే ఆషాఢ లోరి ఉషస్సును చూశాడు రామం!! ●

సీరియల్

పిల్లలతో ప్రేమయాత్ర



పరిమళా సోమేశ్వర్

జరిగిన కథ

కాంతారావు పెళ్ళయిన దగ్గర్నుంచీ హనీమూన్‌కి వెళ్ళాలనుకుంటున్నాడు. ఇద్దరు పిల్లలు కలిగినా అతని ఆశ తీరలేదు. అనుకోకుండా వచ్చిన డబ్బుతో పిల్లలతోసహా ప్రేమయాత్రకి బయల్దేరి తీరాలి అనుకున్నాడు. అతని కోరిక కళ్యాణిని మొదట్లో ఆశ్చర్యపరిచినా — ఆ ప్రయాణం ఆమెకి ఆనందమే. బయల్దేరదామంటే బయల్దేరదామనుకున్నారు. రైల్లో ప్రయాణంచేస్తూ భార్యాభర్తలిద్దరూ ఆ యాత్రలోని ఆనందాన్ని అనుభవిస్తున్నారు.

4

పది నిమిషాలలా గడచేక కళ్యాణి ఒడిలోని పాప నిద్రపోవటానికి పొజిషన్ సరీగా దొరక్క కాళ్ళూ చేతులు కొట్టుకుంటూ చిరాకు పడసాగింది.

'ఇంక మామూలుగా కూర్చోండి. పాప ఏడుస్తోంది' అంటూ తను కూడా సరీగ్గా కూర్చుంది కళ్యాణి.

కాంతారావు తేరుకుని చుట్టూ వోసారి చూసి అందరూ నిద్రపోతున్న సంగతి గమనించి, తృప్తిపడి మంచిగా సర్దుకుని కూర్చున్నాడు. ఇతే వాళ్ళకెదురుగా ఉన్న పై బెర్తుమీద పడుకున్న గడ్డం సింగు అర్ధ నిమీలిత నేత్రాలతో అప్పటి నుండీ ఆ దంపతుల ప్రణయలీలలను గమనిస్తున్న సంగతిని గుర్తించనే లేదు కాంతారావు.

కాంతారావు అతని వంక చూసినప్పుడల్లా రెండుకళ్ళూ గట్టిగా మూసుకుని గుర్రుతో సహా నిద్ర నటిస్తుండటం వల్ల కాంతారావు మోసపోవలసి వచ్చింది.

ఇంకా వారి ప్రణయం పాకానపడుతుందేమోనని వోరకంట చూసీ చూసీ చివరకు వాళ్ళు ఎవరికివారు నిద్రలోకి వొరగటం చూసి నిరుత్సాహ పడిపోయి, తాను కూడా నిజం నిద్రలోకి వొరిగేడు సింగు.

కళ్యాణికి మెలకువ వచ్చేసరికి భళ్ళున తెల్లవారింది. పిల్లలింకా గాఢంగా నిద్రపోతూనే ఉన్నారు. కాంతారావు ఆమె బుజం మీద వాలి, సొమ్మసిల్లి పోయినట్లు నిద్రపోతున్నాడు. రాత్రి అతను చేసిన చిలిపి చేష్టలు గుర్తుకు వచ్చి చిన్నగా నవ్వుకుంది కళ్యాణి,

భర్తను నిద్రలేపే యత్నంలో ప్రేమగా అతని బుజం నిమిరింది. కాంతారావు కళ్ళు తెరిచేడు.

కళ్యాణి నవ్వు ముఖంతో కనపడే సరికి లేచి సరీగ్గా కూర్చున్నాడు కాంతారావు.

ఇంటి దగ్గర రోజూ ఉదయం మెలకువ రాగానే కళ్యాణి ముఖం చూడనిదే పక్కమీద నుండి లేవడు కాంతారావు. ఈ రైలు పెట్టిలో ఏ మహానుభావుడి ముఖం కనబడుతుందోనని హడలిపోతున్న కాంతారావుకి మామూలుగా కళ్యాణి నవ్వు ముఖం కనపడేసరికి సంతోషపడ్డాడు. 'ఫరవాలేదు. ఇవ్వాళ శకునం బాగానే ఉంది' అనుకుంటూ.

అప్పటికి పెట్టిలోని చాలా మంది ప్రయాణీకులు నిద్రలేచి ముఖం కడుక్కుని కాఫీలు, యిడ్లీల మీదకు దండయాత్ర ప్రారంభించేరు.

మరికొందరు ఆలస్యం చేస్తే రైలు ఎక్కడ బయలుదేరుతుందో, యిడ్లీలు తినటం తప్పుతుందో నన్న భయంతో గబగబ ముఖాలు కడుక్కుంటున్నారు.

నిద్రలోని తియ్యని సుఖాన్నెరిగిన కొందరు యిడ్లీలను కూడా త్యాగం చేసేసి హాయిగా నిద్రపోతున్నారు.

కాంతారావు రైలు దిగి కాంటీన్‌లోకి వెళ్ళి ఒక ఫ్లాస్కులో పాపకి పాలు, మరొక ఫ్లాస్కులో కాఫీ పోసుకుని ఇడ్లీల పొట్లంతో సహా పరుగులు పెడ్తూ కదులుతున్న రైల్లోకి ఎక్కి కూర్చున్నాడు.

కళ్యాణి, కాంతారావు ముఖాలు కడుక్కుని ఇడ్లీలు తింటూ పిల్లలిద్దరికీ చెరోటి యిచ్చేరు.

ఆ దంపతులిద్దరూ కబుర్లలో పడి తింటూ, పిల్లల సంగతే. మర్చిపోయేరు. తీరా తినటం పూర్తయి చూసేసరికి పాప యిడ్లీని తిన్నంత తిని మిగతాది తుంపి వంటికి నలుగు పెట్టుకోసాగింది.

బాబిగాడు అమ్మా నాన్నలలా పచ్చడితో కలిపి యిడ్లీ తినాలని ముచ్చట పడి, ఆ తిన్న చేతినో కంట్లో పెట్టుకుని కీచు కీచుమంటూ ఏడవటం మొదలెట్టేడు.

పాపకు వళ్ళంతా కడిగి, బాబు కళ్ళు తుడిచి వాళ్ళను సముదాయించే సరికి ఆ దంపతులు తిన్న యిడ్లీలు కాస్తా పూర్తిగా జీర్ణం అయిపోయినయ్.

అప్పుడు వేడి కాఫీ గొంతులో పోసుకుని పోబోతున్న ప్రాణాన్ని నిలబెట్టుకున్నారు.

కొంతసేపు పెట్టెలోని వాళ్ళందరూ ఉదయకాలపు మత్తులో ఆట్టే మాట్లాడకుండా కూర్చుండి పోయేరు. పిల్లలిద్దరూ కిటికీ దగ్గర నిలబడి బయటకు చూస్తూ ఆనందిస్తుంటే అదే సమయమనుకుని తాము తెచ్చుకున్న వారపత్రికలను తిరగవేసేరు కాసేపు కళ్యాణి, కాంతారావు.

పత్రికలలో సి ని మా బొ మ్మ లు చూస్తుంటే తాము సినిమాచూసి చాలారోజులయిందనే సంగతి జ్ఞాపకంవచ్చింది కళ్యాణికి. 'ఈ ప్రయాణంతో మద్రాసులోకాని, బెంగుళూరులోగాని వో సినిమా చూడాలి' అనుకుంది.

'తిరుపతికి యింకా ఎన్ని మైళ్ళుందండీ?' అనడిగేడు కళ్ళజోడు ముసలాయన వారపత్రికను దీక్షగా చదువుతున్న కాంతారావు ఏకాగ్రతను భగ్నంచేస్తూ.

'బహుశా మరో వందమైళ్ళుండవచ్చు' పుస్తకంలోనుండి తలెత్తకుండానే సమాధాన మిచ్చేడు కాంతారావు. భర్త అంత ఏకాగ్రంగా చదువుతున్నది ఏమిటా అని కొంచెం వంగిచూసింది పత్రికలోకి కళ్యాణి. అతను చదువుతున్నది పాఠకుల ప్రశ్నలకు ఎవరో మంచి గ్లామరున్న సినిమాతార జవాబులు!

చెప్పొద్దూ! అది చూడగానే చిన్నగా జెలసీలాటి భావమేదో మెల్లగా కదిలింది ఆమెలో.

'ఇలాటి' వెర్రినాగమ్మలందరూ ఎగబడటం వల్లనే ఆ సినిమా తారలకు అంత టెక్కు! వీళ్ల బలహీనతలను యిటు పత్రికాధిపతులు గూడా ఉపయోగించుకుంటున్నారు.' అనుకుంది కసిగా.

'ఐనా ఎవర్నని యేం లాభంలే! నానాటికీ ప్రతి రంగంలోనూ అసలైన విలువలు తమ అర్థాన్నే మార్చుకుంటున్నాయి. ఈ కాలంలో నిజంగా సినిమా తారలందరూ తమ నటనా చాతుర్యంతోనే పేరు తెచ్చుకుంటున్నారా? ఏతార ఎక్కువగా తన శరీరభాగాలను ప్రేక్షకులకు చూపగలిగితే ఆ తారకు అంత గొప్పవిలువ ఉన్నట్లులెక్క! ఆ తా ర కే 'సెక్సు శ్రీ' 'సౌందర్య శ్రీ' అంటూ పేర్లుపెట్టి జనం వేలం వెర్రిగా ఆరాధిస్తారు. ప్రజలు సినిమాలకు వెళ్ళేది నీతిబోధలు వింటానికీ కాదు, మెదడును పదును పెట్టుకుంటానికీ కాదు. నాలుగైదు సెక్సుసీన్లు, మంచి బాణీలతో వ్రాసిన రెండుమూడు పాటలు, వో గిన్నెడు కన్నీళ్లుఉంటే చాలు—ఆ సినిమా ఆ బాలగోపాలాన్నీ ఆనందింపజేసి రజతోత్సవం లేదా అథవా శతదినోత్సవం



పిల్లలతో ప్రేమయాత్ర

చేసుకున్నట్లే! వీళ్ల అభిరుచులకు తగ్గట్టే ఆ సినిమాలు కూడా అలాగే తగలడుతున్నాయ్! ఈఘోరాలు చాలక యింకా చలనచిత్ర రంగంలో 'ముద్దును' కూడా ప్రవేశపెడుతున్నారట ఖర్మ! అసలు ముద్దులోని మాధుర్యం ఎరిగిన ఏమనిషైనా అలా పబ్లిగ్గా జరుగుతున్న ముద్దుల ప్రదర్శనను చూడటానికి పోగలడా? తాము వాస్తవిక జీవితంలో అనుభవించలేని అందాలను, మాధుర్యాన్ని పుస్తకాలలోను, సినిమాలలోను చూట్టానికి ప్రయత్నిస్తుంటారు మాటికి తొంభై మంది మనుషులు. ఆ సంగతి తెలిసే ప్రొడ్యూసర్లందరూ వాళ్ళలోని బలహీనతలతో ఆటలాడి డబ్బు చేసుకుంటున్నారు. సినీ నిర్మాతలనుమించిన గొప్ప మనస్తత్వవేత్తలు, వ్యాపారస్తులు ఎవరున్నారీలోకంలో?' అనుకుంది కళ్యాణి.

'ఇదో ఈ వార్త విన్నావా? రాణి శ్రీ మళ్లీపెళ్లి చేసుకుందిట—' అన్నాడు కాంతారావు ఉత్సాహంగా అదో గొప్పన్యూస్ అయినట్లు.

'సినిమాతారలు అంతకంటె గొప్ప కార్యాలేం చేస్తార్లే!' అంటూ అంతవరకు తాను సినిమా తారలమీద పెంచుకుంటూ వచ్చిన కసిని కక్కేసింది కళ్యాణి.

'అహా! అలాగనకు సినిమాతారల్లోనూ మంచివాళ్లు ఉంటారు వాళ్లుమాత్రం మనుషులుకారూ? చెడుఅనేది ఏ రంగంలోనైనా ఉండేదే. ఒక్క సినిమారంగంలోనే ఉంటుందని మనం ఎందు కనుకోవాలి?'' అన్నాడు కాంతారావు.

'పర్లేండి. వాళ్లను మీరేమీ వేనకేసుకు రానక్కర్లేదు' అంటూ మూతి తిప్పుకుంది కళ్యాణి.

'వాళ్లు వ్యక్తిగతంగా ఎలాటివాళ్లయితే మనకెందుకు? మూడుగంటలపాటు మంచి వినోదాన్ని కొంతలో కొంత విజ్ఞానాన్ని కలిగించే సినీ పరిశ్రమకు, అందులోని వ్యక్తులకు సామాన్య ప్రేక్షకులమైన మనంచాలా ఋణపడి ఉన్నాం' అన్నాడు కాంతారావు.

'ఓ పక్క 'వ్యక్తిగతంగా వాళ్లెలాటి ళ్లైతేనేం' అంటూనే, మళ్ళీ రాణిశ్రీ కున్న రెండో పెళ్ళిమీద అంత ం చూపుతారెందుకు? మీలాటి ప్రేక్షకులందరూ' ఆ మూడు గంటల వినోద కాలక్షేపంతో సంతృప్తి చెంది యివతలకు వస్తే లేందేముంది? ఆ తారల వ్యక్తిగత జీవితాల్లోని ఎత్తుపల్లాలను గురించి తెలుసుకుంటేగాని మీ కడుపు నిండదు. అందుకే తారల అంతరంగిక విషయాలను పతాక శీర్షికల్లో ప్రచురిస్తున్నారు పత్రికలవాళ్లు' అంది ఆవేశంగా కళ్యాణి.

కాంతారావు చిత్రంగా చూసేడు భార్య వంక.

కళ్యాణి యింకా చెప్పుకుపోతూనే ఉంది: 'ఈ మనుషుల్లో ఉన్న జబ్బే యిది. ఒక రచయితగాని, నటుడుగాని తమ తమ రంగాల్లో ఉన్నతంగా ఉన్నంత మాత్రాన చాలదు ప్రజలకు. వాళ్ళ అంతరంగిక జీవితంలోకి తొంగి చూసి అందులో ఉన్న వెలితిని చూస్తేగాని సంతృప్తి చెందరు వాళ్లు. అసలు 'స్కాండల్'లో ఉన్న ఆకర్షణే అది. అందునా గొప్పవాళ్ళను గురించిన స్కాండల్సు మరింత చెవులూరిస్తుంటయ్, అలాటిది రోజూ వెండితెర మీద కనపడే తారల సంగతి వేరే చెప్పాలా?'

కాంతారావు వోసారి చుట్టూతా చూసి, తమ ధోరణి చూసి తాము దెబ్బలాడుకుంటున్నామని వాళ్లంతా ఎక్కడ అనుమానపడతారోనని భయపడి 'భోజనం వేళయినట్లుంది. వచ్చే స్టేషనులో తెప్పించుకుని తిందామా?' అన్నాడు మాట మారుస్తూ.

కళ్యాణి మాట్లాడలేదు. ఊపిరి పీల్చుకుంటానికి కాసేపు మౌనంగా ఉండిపోయింది.

కళ్యాణి కనుక వాదనలోకి దిగిందంటే దాని అంతు తేల్చుకోందే వదిలిపెట్టదు. పైగా వాదిస్తున్నంతసేపూ మనిషి మహా ఆవేశపడిపోతూ ఉంటుంది, అందుకే కాంతారావుకు ఆమెతో వాదన పెట్టుకోవాలంటే చచ్చే భయం. ఒక్కోప్పుడు ఆ వాదన తీవ్రరూపందాల్చిందంటే (ముఖ్యంగా ఆ ప్రతిపక్షం మొగుడైనప్పుడు) ఆ మనిషిని చీల్చి, చెండాడి, కొట్టినంత పని చేస్తుంది. పరిస్థితి విషమించక ముందే ఆమె దృష్టిని మరో విషయం వైపుకు మళ్లించి సదా తనను తాను రక్షించుకుంటూంటాడు కాంతారావు. మరో గంటలో పిల్లలకు పాలుపట్టి వాళ్ళిద్దరూ భోజనం చేసేరు.

తమ ప్రయాణం సాగుతున్నకొలదీ, తిరుపతి దగ్గర పడుతున్నకొలదీ రైలు పెట్టెలోని (ముఖ్యంగా తిరుపతి వెళ్తున్న వారికి) మనుషులందరికీ భక్తి పారవశ్యం కూడా ఎక్కువవసాగింది,

'శనివారం ఉదయం 'సుప్రభాతం' చదువుతుండగా ఆ వెంకటేశ్వరస్వామి వారి అందాన్ని చూసి తీరాలి. నిజంగా అప్పుడే నిద్రలేచి, స్నానంచేసి, నూతన వస్త్రాలను అలంకరించుకున్నట్లే కనపడతాడు ఆ పరమాత్ముడు' అంది చేతులు జోడిస్తూ ఒకామె.

ఆ మాటలు తనవంకే చూస్తూ అనటంవల్ల కళ్యాణి చిరునవ్వు నవ్వి 'ఔను సుమండీ! ఏడుకొండలవాడి లీలలను మీలాటివాళ్లు చెప్తుంటే చాలాసార్లు విన్నాను. స్వయంగా చూడబోతున్నాను యిప్పుడు' అని ఎంతో వినయంగా సమాధానమిచ్చింది. లోపల మాత్రం 'పిచ్చి మొహం. ఆ భక్తి పారవశ్యంలో ఏం మాట్లాడుతోందో కూడా యీవిడకు తెలియటం లేదు. లేకపోతే రాతి విగ్రహం నిద్రలేచి, స్నానం చేయటమేమిటి?' అనుకుంది. 'ఈ మనుషులు కనీసం దైవాన్ని స్మరించేటప్పుడైనా తమని తాము మర్చిపోరు. ఈ విశాల విశ్వంలో అణుమాత్రమైన తమ ఉనికిని, యీ మహా శక్తివంతమైన సృష్టిలో ఒక వ్యక్తిగా తన నిస్సహాయతను గ్రహించి, తనలోని యీ మానసికమైన బలహీనతను భయాన్ని మర్చిపోయే నిమిత్తం తన అజ్ఞానానికి, అశక్తతకు దేవుడనే పేరు పెట్టి తాత్కాలికంగా తృప్తిచెంద దలుచుకున్న యీ మానవుడు కనీసం ఆ ప్రయత్నంలో కూడా పూర్తిగా విజయాన్ని సాధించలేక పోతున్నాడు. తనలోని 'మకిలి'ని ఆ దేవుడికికూడా అంటగడితే తప్ప తృప్తి కలగటంలేదు మనిషికి. తనలాగే దేవుడు అన్నంతిని, బట్టలు కట్టుకుని, భార్యాబిడ్డలతో సుఖించే సంసారి అన్న భావం సామాన్య మానవుడికి ఎంతో ఆనందాన్నిస్తుంది. ఇలాటి మానవుల అజ్ఞానం వల్లనే ఆ 'దేవుడన్న పదం ఏ ఉద్దేశ్యంతో సృష్టించబడిందో ఆ పరమార్థం నశించి


ఇతర డస్ట్ టీల అన్నిటికంటె
ఎక్కువ కప్పుల టీ ఇచ్చును
నేడే వాడి చూడండి. ఇతర డస్ట్ టీలన్నింటికంటె ఎక్కువ కప్పుల టీ లిప్టన్ రూబీ డస్ట్ టీ ఇచ్చును. అంతేకాదు. రూబీ డస్ట్ టీ మంచి చిక్కదనము. సువాసనగల టీ కప్పులను అతి త్వరలో పొందగలరు. అందుచేతనే లిప్టన్ రూబీ డస్ట్ టీ "డస్ట్ టీలలో చక్రవర్తి" అనుటలో విచిత్రమేమియులేదు.
లిప్టన్
రూబీ డస్ట్
డస్ట్ టీలలో చక్రవర్తి
RUBY DUST
FOR STRENGTH AND FLAVOUR
RUBY DUST
LIPTON
లిప్టన్స్ అంటే మంచిటీ
ప్యాకెట్లలోవున్న టీ మాత్రమే తాజాతనము, సువాసన నిలిచివుండును
LRC

పోయి ఆ దేవుడిని ఆరాధించే కర్మ కాండలు మాత్రం చెక్కు చెదరకుండా యింకా నిల్చిఉన్నయ్' అనుకుంది కల్యాణి.

'ఆమధ్య ఎవరో ఒక మహా భక్తుడు పేరుకూడా తెలపకుండా హుండీలో లక్ష రూపాయల నోట్లకట్టను పడేసేడట. ఆ ఏడుకొండలవాడి మహాత్యానికి అంతకంటె గొప్ప నిదర్శనం లేదమ్మా. ఒక్కసారి రెండు కళ్లతోనూ ఆ స్వామి విగ్రహాన్ని దర్శిస్తేచాలు ఎంతటి నాస్తికుడికైనా భక్తి పుట్టుకురాక మానదు' అన్నది మరొ కామె.

'ఎంత భక్తుడైతే మాత్రం పేరు తెలపకుండా లక్షరూపాయలు హుండీలో వేసేడంటే దానికి బలవత్తరమైన కారణం ఉండక మానదు. ఆయిన యింట్లో ఎన్ని లక్షల 'బ్లాక్‌మనీ' మూల్గుతుంటేనో యిక విసుగెత్తి వో లక్ష దేవుడికి సమర్పించుకుని ఉంటాడు. ఆ సంగతి పాపం యీవిడకేం తెలుస్తుంది? అసలు 'నల్లడబ్బు' అంటూకూడా ఒకటుంటుందని మూడవక్లాసు రైలుపెట్టెలో ప్రయాణం చేస్తున్న అక్షరజ్ఞానంలేని యీ ఆడ మనిషికి తెలిస్తేగా?' అనుకుంది కల్యాణి. పైకి మాత్రం 'నిజం సుమండీ! ఎంత భక్తుడు కాకపోతే లక్ష రూపాయలను చూస్తూ చూస్తూ దేవుడి కర్పించు కుంటాడు? అందునా—పేరు కూడా తెలపకుండా' అంది.

కాంతారావు ముఖానికి వారపత్రికను అడ్డం పెట్టుకుని పైకి ఎంతో వినయంగా ఆడవాళ్ళతో మాట్లాడుతున్నా భార్యవంక వోరగా చూస్తూ ఆ సమయంలో కళ్యాణి మనసులో ఎలాటి భావాలు కదులుతున్నవో స్పష్టంగా అర్థం చేసుకుని ముసి ముసిగా నవ్వుకున్నాడు. 'ఫరవాలేదు. కళ్యాణి కూడా అమోఘంగా నటించగలదు.' అనుకున్నాడు.

కాంతారావు కూడా కళ్యాణి చేసే తర్కాన్ని అంగీకరించినా మరీ అంత బొల్తిగా నాస్తికుడనిపించుకోవటం అతనికిష్టంలేదు అవసరమైతే కళ్యాణిని వెనకేసుకొస్తూ విగ్రహారాధనను తీవ్రంగా ఖండించగలడు. కాని ఆచరణలోకి వచ్చే [illegible]కి ఏదో జంకు అతనిని ఆవరించుకుం[illegible] [illegible]వుని విగ్రహం ముందు మోకరిల్లి,

పిల్లలతో ప్రేమయాత్ర

హారతిని కళ్ళ కద్దుకుని, కాస్తంత తీర్థం నోట్లో పోసుకున్నంత మాత్రాన ముంచుకు పోయేదేముంది లెద్దూ!' అంటాడు.

మొత్తానికి మిగతా ప్రయాణమంతా దైవ నామస్మరణతోనే గడచిపోయింది.

చివరకు వాళ్ళు తిరుపతి చేరుకుని కొండ మీదకు వెళ్ళే బస్సులో కూర్చునేసరికి సాయంత్రం ఆరు గంటలయింది.

* * *

ఘాటుకిరువైపులా పచ్చనిచెట్లతో నిండిన కొండలు. వాటిని రాచుకుంటూ మెల మెల్లగా తేలిపోతున్న మేఘాలు ఇంకా దూరంగా అప్పుడే ఉదయిస్తున్న మినుకు మినుకుమనే నక్షత్రాలు—ప్రకృతిమాత తన సహజ సౌందర్యాన్ని సగర్వంగా చూపించు కుంటోంది బస్సులో ప్రయాణంచేస్తున్న యాత్రికులందరికీ.

అజ్ఞానంతో, అహంభావంతో, అత్యాశతో, అన్యాయకరమైన ఆలోచనలతో, అసంతృప్తితో, విరక్తితో, రక్తితో, మోహంలో, మిథ్యతో కరడుగట్టిన ఆ ప్రయాణీకులందరి మనసులూ ఆ ప్రశాంత వాతావరణంలోకి రాగానే క్రమంగా తమ సహజమైన కోమలత్వాన్ని పొందసాగినాయ్. అంతవరకు దూరప్రయాణంచేసి అలసిపోయిన వారి శరీరాలు, విసుగుచెందిన మేధస్సులు విశ్రాంతి తీసుకుంటున్నయ్. తాము ఎదురు చూస్తున్న గమ్యం—ఆ పవిత్రస్థలం చేరువ కాబోతోందన్న ఆనందంలో మైమరచి పోయిన వారు తమతోటి ప్రయాణీకుల మకిలి ముఖాలలోకి చూస్తే అందులో తమ ప్రతిబింబం ఎక్కడ కనపడుతుందో నన్న భయంతో బయటకు తలలు పెట్టి ప్రకృతి సౌందర్యారాధనలో మునిగి పోయేరు.

ఎవరికీ పక్కవారితో మాట్లాడాలన్న కోరిక లేదు. తమ అస్తిత్వాన్ని గూర్చిన ధ్యాసకూడా ఆ సమయంలో ఎవరికీ ఉన్నట్టు కనపడటంలేదు. ఏదో లోకాతీతమైన భావనతో నిండిపోయి ఉన్నాయ్ వారి మనసులు. నీరస నేత్రాలతో బయటకు చూస్తున్నవారి అంతర్నేత్రం ఆ పరిసరాలను దాటి ఎన్నడూ తాము చూడని, చూడలేని ఏవో దూరప్రదేశాలను సందర్శించాలని తహ తహ లాడుతోంది.

అప్పటివారి మానసికస్థితికి అతిగా అలసిపోయిన వారి శరీరాలు, చుట్టూ ఉన్న ప్రశాంత వాతావరణం భగవత్సందర్శనాతురతతో నిండిన వారి మనసులు— వీటిలో ఏ ఒక్కటైనా కారణం కావచ్చు.

కళ్యాణి, కాంతారావుల మనసులుకూడా ఆ ప్రశాంత సమయంలో ఎంతో తేలిక పడినట్లనిపించింది. పిల్లలు కూడా ఆ వాతావరణానికి లొంగి పోయినట్లు నిశ్శబ్దంగా తల్లిదండ్రుల ఒడులలో ఒదిగి పోయి కూర్చున్నారు.

కాసేపుండి ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ 'చాలా బాగుందికదూ?' అనడిగేడు కాంతారావు.

'బాగుంది' అన్నపదం అతడు దేని నుద్దేశించి అన్నాడో తెలియకపోయినా 'ఔను చాలా బాగుంది.' అని సమాధానమిచ్చింది కళ్యాణి.

నిజానికి ఆ సమయంలో ఆమెకు అన్నీ బాగానే ఉన్నాయ్. ఆ చల్లని వాతావరణం తనతోపాటు పరుగులుపెడుతున్న ఆ పచ్చని కొండలు, ఎదురుగా మినుకు మినుకుమంటూ కనిపిస్తున్న దీపాలు, పైన అల్లంతదూరంలో దీపాల తోరణంతో వెలిగిపోతూ భక్తులకు నేత్రానందకరంగా కనిపిస్తున్న దేవాలయం, తమ మనసులు, కుదురుగా కూర్చున్న పిల్లలు—ఒకటేమిటి, అన్నీ అద్భుతంగా ఉన్నాయ్. జీవితాంతం యిలాగే, నిర్విచారంగా బాధ్యతా రహితంగా కూర్చుని అనంతయాత్ర సాగిస్తూంటే ఎంత బాగుండును! అనిపించింది కళ్యాణికి.

'ఈ ప్రయాణం ఈ అన్వేషణ, ఈ ప్రశాంతత...ఎన్నటికీ ఆగిపోకూడదు. ఇలా సాగిపోతూనే ఉండాలి; అనిపిస్తోంది నాకు' అంది కళ్యాణి చిరుచీకట్లలుము కున్నా బయటి ప్రపంచంలోకి దీర్ఘంగా చూస్తూ.

తనుకూడా బయటకు చూస్తున్న వాడల్లా కళ్యాణిమాటలకు ఉలికిపడినట్లు ఆమె ముఖంలోకి చూసేడు కాంతారావు. 'కళ్యాణిలో అణగారిపోయిన కవితావేశం మళ్లీ ఈ ప్రయాణంలో మేల్కొంటోంది' అనుకున్నాడు.

ఆక్షణంలో కళ్యాణి ఎవరో నూతన వ్యక్తిగా గోచరించింది అతని కంటికి. కళ్యాణిలో అప్పుడప్పుడు కనపడే ఆ 'నూతన

వ్యక్తి' అంటే యిష్టంలేదు కాంతా తిడ్తూ, మొట్టికాయలు వేస్తూండే గోచరించే యిప్పటి కళ్యాణిని చూడలేక
రావుకు. ఇంకా చెప్పాలంటే భయం కళ్యాణినే తను భరించగలడు ప్రేమించ పోతున్నాడతను.
కూడాను. తనని ప్రేమిస్తూ, లాలిస్తూ, గలడు. ఆమె తనకు ఎక్కడ దూరమైపోతుందో
కవ్విస్తూ, కోప్పడుతూ, ముద్దు ముద్దుగా గంభీరంగా, మౌనంగా, తపస్వినిలా నన్న భయంతో గట్టిగా ఆమె అరచేతిని

తన గుప్పిటలో యిముడ్చుకుని 'కళ్యాణి' అని కొంచెం హెచ్చుస్వరంలో పిలిచేడు.

సుపరిచితమైన ఆస్పర్శలోని సంకేతాన్ని అర్థం చేసుకున్న కళ్యాణి అతని ముఖంలోకి చూచి చిన్నగా 'నవ్వింది. మనం వెళ్ళేసరికి ఏడుదాటవచ్చు' అన్నాడు అసంబద్ధంగా.

'ఔను భోజనాలవీ ఎక్కడ దొరుకుతాయో యేమో మనకి ప్రదేశం కొత్త' అన్నది కళ్యాణి కూడా తన వాక్యాలలోని కృతిమతను తానే గమనిస్తూ.

మనసులు నిండి ఉన్నపుడు మాటలు పేలవంగా ఉంటయ్. మళ్ళీ వాళ్ళిద్దరూ బస్సుదిగేవరకు మాట్లాడుకోలేదు. బయటకు చూస్తూ మౌనంగా కూర్చుండిపోయేరు. కళ్యాణి చెయ్యిమాత్రం కాంతారావు గుప్పిటలో అంతసేపూ ముడుచుకుపోయే ఉంది.

కొండమీద బస్సు ఆగగానే కళ్యాణిని, పిల్లలను అక్కడదింపి కాటేజీని బుక్ చేసుకోవటానికి ఆఫీసుకు వెళ్ళేడు కాంతారావు. అతను తిరిగివచ్చే పదహారు నిమిషాల లోపల నానా అవతారా లెత్తవలసి వచ్చింది కళ్యాణికి పిల్లలతో.

పాప తల్లిచంకలో ఉండనని మొరాయిస్తూ మాటిమాటికి జారి నేలమీద చతికిల పడటానికి ప్రయత్నిస్తుంటే బాబిగాడు తండ్రితోపాటు తానుకూడా వెళ్ళకుండా తల్లి అడ్డగించిందన్న కసితో గట్టిగా ఏడవసాగేడు. ప్రతిసారీ క్రిందకు జారుతున్న పాపను ఎత్తుకోటానికి ఒంగటంలో ఆమె పమిట తొలగిపోయింది. వెంట్రుకలు ముందుకు పడి కళ్ళను కప్పివేస్తున్నయ్. వేసవికాలం అవటంవల్ల వళ్ళంతా చెమటతో తడిసిపోయి దూర ప్రయాణంలో తమతోపాటు మోసుకు వచ్చిన దుమ్ము, ధూళిని శరీరానికి మరింత బిగువుగా అతుక్కుపోయేటట్లు చేస్తున్నది. ముఖాన బొట్టులేదు. కాటుక ఎప్పుడో కరిగిపోయింది.

ఈ అవతారంతో దూరప్రదేశంలో ఒంటరిగా నిల్చున్న తనని చూసి తానే ...గ్గపడుతూ, తన యీ దురవస్థకు ...గ్గట్టు ఎవరైనా తనని చూస్తున్నా ...నని చుట్టూ కలియజూసింది కళ్యాణి ...కూ ఆమెవంక చూడటమేలేదు. అంతగా పట్టించుకునేదిలేదు.

ఆ ప్రదేశానికి రోజూ వేలకొలది ప్రయాణికులు, రకరకాల వేషధారణలతో వివిధ రకాల భాషలు మాట్లాడుతూ కనపడతారు. కనుక ఎవ్వరూ అక్కడి వాళ్ళ కంటికి ప్రత్యేకంగా, వింతగా కనపడరు. అక్కడ ఉండే దుకాణాలవాళ్ళు, దేవస్థానం తాలూకు మనుషులు వచ్చేపోయే ప్రయాణికులందరినీ చూసీ చూడనట్లు చూసి తమ పనులలో తాము మునిగిపోతారు. ఆ సంగతి గమనించి, కళ్యాణి మనసు కుదుటబడేసరికి కాంతారావు తిరిగి వచ్చేడు.

తమ కాటేజీలోకి వెళ్ళేసరికి పూర్తిగా అలసిపోయేరు. వెళ్ళగానే కళ్యాణి పిల్లలిద్దరినీ పంపుకింద పడేసి స్నానం చేయించింది. తాముకూడా స్నానం చేసి బట్టలు వేసుకుని కరకరలాడే కడుపులతో భోజనం వేట ప్రారంభిస్తూ బయిట పడ్డారు.

దేవస్థానం కాంటీన్‌లో భోజనం మంచిగా ఉంటుందని ఎవరో చెపితే అటువైపుగా నడక ప్రారంభించేరు.

దేవాలయం మీదుగానే అక్కడకు పోవాలి. దేవాలయం వద్దకు వచ్చేక 'ఓసారి లోపలికి వెళ్ళి చూసొద్దామా ?' అనడిగింది కళ్యాణి—ఎవరో మిత్రుల యింటికి, పరిచయిస్తుల యింటికి వెళ్ళొద్దామా ? అన్నట్లు.

దాంతో కోపం వచ్చింది కాంతారావుకి. 'చూసొద్దామా ఏమిటి నీమొహం ! దైవదర్శనం చేసుకొద్దామా ? అని అడగాలి' అన్నాడు.

'చిత్తం' అంది కళ్యాణి.

కాంటీన్‌లో భోజనం ముగించేసరికి ప్రళయం ముగిసినంత పనయింది. బయట హొటల్లో భోజనం చెయ్యటం అదే మొదటిసారి అవటంవల్ల పిల్లలు నానా హంగామా చేసేరు. పాప తల్లిఒడిలో నిలబడి విస్తట్లోని పదార్థాలన్నీ కెలికివేసింది. బాబిగాడు తనకికూడా అమ్మా నాన్నలకు మల్లె వేరే విస్తరి కావాలని వేయించుకుని అన్నమంతా చిందర వందర చేసి పారేసేడు.

ఓసారి ఎందుకో తండ్రి కోప్పడేసరికి అన్నం విసిరి అవతలకు కొట్టేడు. ఆ మెతుకులన్నీ వడ్డిస్తున్న వంటవాళ్ళమీద పూల జల్లులా కురిసినయ్. వాళ్ళముఖాలు వక్కసారిగా మాడిపోయినయ్ ఆ సంఘటనకు.

కాని వెంటనే తమకి మర్యాద చేసిన వ్యక్తి మరీ పసివాడన్న విషయాన్ని గ్రహించి వెంటనే మెత్తపడ్డారు. ముఖాల నిండా నవ్వు పులుముకుని 'ఏమిటి బాబూ అల్లరి?' అంటూ వెళ్ళిపోయేరు.

కాంతారావు, కళ్యాణి తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు.

'ఇంకా నయం. పోట్లాటకు రాలేదు. లేచినవేళ మంచిది' అనుకున్నారు.

భోజనాలుచేసి తిరిగి కాటేజ్‌కి వస్తుండగా దారిలో పనస తొనలు కనిపించినయ్. వాటిని చూస్తూనే కళ్యాణి ముఖం చేటంత అయింది. 'అబ్బ. పనస తొనలు తిని ఎన్నాళ్ళయిందో! మన హైద్రాబాద్‌లో పనస పళ్ళు దొరకనే దొరకవు. చిన్నతనంలో ఎప్పుడు తిన్నానో!' అంది నోరూరించుకుంటూ.

ఓ రూపాయి తొనలు కొని ఆమె

ఓం నమః శివాయ

కం. నమ్మతి నమస్కరించితినన్న
నావాడవంచు వ్రాయుచుంటి పద్య
ములన్
నిక్కష్ట కవిత్రి నందురన్న
నిదే నా హృదయవీణమధుర రాగం.

కం. మహయోగింతు నీ ప్రతిభ
నూరడింతు మర్త్యజనులనావేదనముల్
కృపాలా, లాలించుము
కృగా, సృష్టింతు, కల్పింతు,కవినై అక్ష
రముల కెల్లన్

కల. నెవరే రీతి తర్కించిన
నే నెదురించి, వాదించి, ఖండించి చెప్ప
గలన్
నై, నై యనిపించుకొనియెద
నొక్కింతయు నొచ్చుకొనను వారు
లెన్నెన్ని నిందించినన్

కం. ఓ రార రమ్మంటె రావు
రౌనయు, నేనెంతటి దాన నిన్‌పిలువన్
వంగివాచి వనుకొంటివి
నఃమఃశివాయ యంచు అంగలార్చు
అతివనయ్యా

—రచయిత్రి: శ్రీమతి సరస్వతి గిరి

చేతిలో పోసి 'చాలా యివి? లేక వో బస్తాడు కొనమంటావా—హైదరాబాదు తీసుకుపోవటానికి' అన్నాడు కాంతారావు.

'అబ్బో! కొనే షావుకారు బయల్దేరేడు. కావాలంటే ఆ బస్తాడు కొని తీసుకుపోయి మీవాళ్లందరికీ పంచిపెట్టుకోండి. హుఁ!' అంది మూతి ముడుచుకుంటూ కళ్యాణి.

ఆమెకు కోపం వచ్చిందని గ్రహించి మాట మార్చేయటంకోసం వో తొన చప్పరించి 'చాలా తియ్యగా ఉన్నాయ్ కదూ ?' అన్నాడు.

'పనస తొనలు తియ్యగా ఉండక యింకెలా ఉంటయ్? అందుకే అన్నారు పనసతొనల్లాంటి పిల్లల్ని కనాలి అని' అంటూ తొనలతో మూతి, బుగ్గలు జిడ్డు జిడ్డు చేసుకున్న పాప బుగ్గ మీద ముద్దు పెట్టుకుంది కళ్యాణి.

'మన పిల్లలు మాత్రం పనసతొనల్లాయేమీ లేర్లే. భయపడకు.' వెక్కిరింపుగా అన్నాడు కాంతారావు.

'ఏమిటి మీరనేది ?' చురుమంటూ అరచింది కళ్యాణి.

'నా పిల్లలకేం ? లక్షణంగా ఉన్నారు. మీకంటె లక్షరెట్లు అందంగా ఉన్నారు. ఈ పనస తొనలకంటె వెయ్యిరెట్లు మధురంగా ఉన్నారు. తెలిసిందా ? ఇకనుండి 'నా' పిల్లలని గురించి అలా మాట్లాడకండి. నాకు వళ్లు మండుతుంది.' అన్నది 'నా పిల్లలు' అన్న పదాన్ని వత్తిపలుకుతూ— అక్కడికి వాళ్లు అతనికేమీ కానట్టు. కళ్యాణి ఏకాంతంగా ఉన్నప్పుడు అప్పుడప్పుడు తన పిల్లల్ని చూసుకుంటూ వాళ్లు తను కోరుకున్నంత అందంగా లేరే అని వాపోతూనే ఉంటుంది. ఐనప్పటికీ ఎవరైనా తన పిల్లలు అందంగా లేరని అంటేమాత్రం ఆమెకు ప్రాణం విలవిల లాడిపోతుంది. ఆ అన్నమనిషిని నిలువునా చంపి పారెయ్యాలన్నంత కోపం వస్తుందామెకు.

ఎంతైనా కాకిపిల్ల కాకికి ముద్దు కదా !

'పిచ్చిదాన్లా ఎందుకలా అరుస్తావు ? నేనేదో సర్దాగా అన్నమాటను నువ్వెందుకలా సీరియస్‌గా తీసుకుంటావు ? వాళ్లు మాత్రం నా పిల్లలుకారూ ? నాకంటికి వాళ్లు రాజకుమారుల్లానే కనిపిస్తారు.' అంటూ తనెత్తుకున్న బాబును ముద్దు పెట్టుకున్నాడు కాంతారావు.

కళ్యాణి అప్పటికి శాంతించింది.

కాటేజిలోకి వెళ్లగానే ప్రయాణపు బడలికతో అలసిపోయినవారు చాలా త్వరలోనే గాఢ నిద్రలోకి ఒరిగిపోయేరు.

తెల్లవారి నిద్రలేచేసరికి ఆరుగంటలయింది.

అప్పటికే ఆలస్యం అయిందంటూ కాంతారావు కళ్యాణిని తొందరపెట్ట సాగేడు.

'పిల్లలిద్దరికీ తల నీలా లిప్పించాలి స్నానాలు అవీ అక్కడనే. టిఫినుమాట యిప్పుడెత్తటానికి వీల్లేదు' అని కాంతారావు చెప్తుంటే ఆమె నీరసపడిపోయింది. 'ఏమిటో ఈయన పిచ్చి...ఎంతచెప్పినా అర్థంకాదు ఈమనిషికి' అనుకుంది పైకి మాత్రం 'ఆ నీలాలో, పగడాలో పిల్లలకు మాత్రమే యిప్పించండి. మీరు గుండు చేయించుకున్నారంటే మీ ముఖం నేను చూడలేను. నాకు భయంవేస్తుంది' అన్నది

ఆమె మాటలకు ఒక్కసారిగా గతుక్కుమన్నా వెంటనే పకపక నవ్వేసేడు కాంతారావు 'సరేలే అలాగే నాబదులు కూడా పిల్లలకే తీయించేస్తా స్వామిని క్షమించమని వేడుకుంటాను. పద బట్ట లవీ సర్దు' అన్నాడు.

(ఇంకా ఉంది)

ఈ సమరం సాగిస్తాను

'వాచస్పతి'



సాయంత్రం ఆరుగంటలయింది. వేసవి కాలం కావడంవల్ల వెలుగు చీకటిని ఇంకా దగ్గరకు రానివ్వలేదు. పశ్చిమ కొత్త కాంత తీరికలేక హడావుడిగా ముఖాన కున్న ఎర్రని కుంకుమలా ఉంది.

పగటిపూట సూర్యునివేడిమికి వేడెక్కిన గాలి బాగా చల్లబడి, అలసిన శరీరాలకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. అరవింద వరండా లోకి వచ్చి వీధిచివరివరకూ చూపులు బరపి చూసింది.

వీధి వచ్చేపోయేవారితో రద్దీగా ఉన్నా తను ఎదురు చూస్తున్న వ్యక్తిజాడ కనిపించనందుకు నిరుత్సాహం ఆమెను ఆవరించింది. మెల్లగా అడుగులో అడుగు వేస్తూ తిరిగి లోపలికి వచ్చి కుర్చీలో జారగిలబడింది.

పొడవాటి జడలో అందంగా అమర్చుకున్న మల్లెపూల మాలలోని పువ్వులు అప్పుడప్పుడే విచ్చుకుంటూ సౌరభాన్ని గదంతా విరజిమ్ముతున్నాయి.

రెండు నిముషాలలా కూర్చుందో లేదో, తిరిగి వరండాలోకి వెళ్ళాలన్న కోరిక కలిగింది!

తన ఆత్రుతకు లోలోపలే నవ్వుకుంది. కిటికీ దగ్గరగా వెళ్ళి రోడ్డులోకి చూసింది. ఉహూ...ఫలితం శూన్యం.

కిటికీ కర్టెను సర్దింది. తర్వాత రేడియోముందు కూర్చుని మందస్థాయిలో ట్యూన్ చేసింది.

'అబ్బ. ఈమె గొంతులో వీణ అమర్చాడా, దేవుడు!' అని ఆకంఠ మాధుర్యానికి ఆశ్చర్యపోయింది. రోజుకు కనీసం రెండుసార్లయినా, ఆమె కంఠ మాధుర్యాన్ని మెచ్చుకోకుండా ఉండలేదు అరవింద. కానీ, ప్రస్తుతం పాటమీద ఆమె మనసు నిలుపలేక పోతుంది. తన ప్రమేయం లేకుండానే ఆలోచనలు సాగిపోతున్నాయి. నిన్ననగా వస్తానన్న వారు, ఇంతవరకూ రానందుకు కారణ మేమిటో?

ఏదన్నా అత్యవసరమైన పని ఉండి ఆగిపోవలసి వచ్చిందా? లేక అక్కడికి వెళ్ళాక ఏదన్నా జబ్బు చేసిందా? లేక దారి మధ్యలో ఏదన్నా ప్రమాదం సంభవించిందా? చివరి ఆలోచన ఆమె కేమాత్రం నచ్చలేదు. దాన్ని వెంటనే కొట్టి పారవేసింది.

పై రెండింటిలో ఏదో ఒకటి జరిగి ఉంటుందని తన్నుతాను సమాధాన పరచుకుంది.

అయినా, ఇక్కడ తనొక్కతే ఉంటుందని తెలుసు కదా! ఒంటరిగా ఉండడం తనకెంత భయమో కూడా వారికి బాగా తెలుసు. తెలిసి రాలేక పోయారంటే, కారణం బలీయమైనదే అనిపిస్తుంది.

ఏమిటబ్బా ఆకారణం?

బుగ్గన వేలుంచుకుని తీవ్రాలోచనలో

మునిగిపోయింది.

గేటు కిర్రుమన్న శబ్దం అయింది. ఒక్క ఉదుటున వరండాలోకి వచ్చింది. గాలికి కదలిన గేటు ఆమెనుచూసి పరిహసించింది.

నిరాశతో తిరిగి లోపలికివెళ్ళి యధాస్థానంలో కూర్చుంది.

ఏం చేసేందుకు తోచలేదు. ఏవేవో ఆలోచనలూ అర్ధంలేని ఆందోళనలూ ఆమె మనశ్శాంతిని దోచుకుంటున్నాయి.

టీపాయ్ మీదున్న పత్రికతీసి పేజీలు త్రిప్పసాగింది.

సాయంత్రం నుండి సీరియల్స్ చదువుదామని ఎంత ప్రయత్నించినా, మనసు వాటిమీద లగ్నం చేయలేక పోతుంది.

అలాగే చేతిలో పుస్తకం పట్టుకుని, అర్ధరహితమైన చూపులతో ముఖచిత్రం వేపు చూస్తూ కూర్చుంది.

ఈసారి బూట్లశబ్దం స్పష్టంగా వినిపించింది.

భయాలనూ, ఆందోళనలనూ విసురుగా ప్రక్కకునెట్టి, సంతోషం ముందుకు వచ్చి మందహాసం చేసింది.

చేతిలోఉన్న పుస్తకం టీపాయ్‌మీద పడేసి లేచి నిలుచుంది, ప్రకాశం కర్టెను తొలగించుకుని లోపలకు వచ్చాడు.

భర్తను చూడగానే అరవింద ముఖం ఆనందంతో ప్రపుల్ల పంకజమే అయింది.

కళ్ళు మిలమిల మెరిసాయి.

చేతిలో ఉన్న హాండ్‌బ్యాంగ్ విసురుగా వోమూల పడేసి, విసవిసా బాత్‌రూంవేపు నడచాడు ప్రకాశం.

తనవేపు ఒకేసారయినా చూడకుండా, ఒక మాటయినా లేకుండా భర్త అలా వెళ్ళడం, అంతులేని ఆశ్చర్యాన్ని కలిగించింది అరవిందకు. మనసు చివుక్కుమంది.

'ప్రయాణంలో అలసిపోయారు కాబోలు' అనుకుని సేద తీరేందుకు చల్లని పానీయం తెచ్చే ఉద్దేశంతో వంటగదివేపు నడచింది.

ఐదు నిముషాలయ్యాక ప్రకాశం హాల్లోకివచ్చి, సోఫాలో కూర్చుని బూట్ల లేసులు విప్పకోసాగాడు.

గ్లాసునిండా ఫ్రూట్‌జూస్ తెచ్చిన అరవింద, భర్తముఖంలో తీక్షతకు అదిరిపడింది.

అప్పటికే ఒక పలకరింపుమాట లేక వాయేసరికి కన్నీళ్ళ పర్యంతమైంది.

'జ్యూస్ తీసుకోండి!' అంటూ తనే పలకరించింది.

విసురుగా తలెత్తి కోపంగా భార్య ముఖంలోకి చూసి, తిరిగి తలవంచుకుని బూట్ల లేసులు విప్పకోసాగాడు.

అర్ధంలేని ఆ కోపానికి విస్తుపోయింది. హృదయం బాధతో జివ్వుమంది.

ఎక్కడికన్నా వెళ్ళి తిరిగి వచ్చాక ప్రేమగా పలకరించే భర్త అప్పుడంత నిరాదరణ చూపుతున్నందుకు ఆమె హృదయం బాధతో మెలికలు తిరిగిపోయింది.

చెమ్మగిలిన కళ్ళను దాచుకునే ప్రయత్నంలో నేల చూపులు చూస్తూ— 'జ్యూస్, ఇదోండి!' అంది మళ్ళీ.

'అక్కర్లేదు' కటువుగా సమాధానం ఇచ్చాడు.

'ఏం?' అని అడగాలనుకుంది. కానీ భర్తముఖం చూస్తూ ఆ ప్రశ్న వేసే ధైర్యం లేకపోయింది. జ్యూస్ టీపాయ్ మీదుంచి వంటింట్లో ఏం పనిలేకున్నా, వెళ్ళి డైనింగ్‌టేబుల్ ముందున్న కుర్చీలో కూలబడింది. చేతులు రెండూ మడచి టేబిలుమీద పెట్టి ఆ చేతులమీద తల పెట్టుకుని కళ్ళుమూసుకుంది.

భర్త కోపానికి కారణాల తోరణాలను గాలించసాగింది.

అది తన మీద కోపమేనా? లేక ప్రయాణం చేసిన విసుగువల్ల ఎవరిమీది కోపాన్నో తన మీద చూపుతున్నారా?

ఆ విసుగు పోయాక, కోపం తగ్గిపోతుందా? అప్పుడు తనను వెతుక్కుంటూ రారూ? అప్పుడు చెప్పాలి వారిపని— అనుకుని తన ఆలోచనకు బరువుగా నవ్వుకుంది.

అలా పిచ్చిపిచ్చిగా ఆలోచిస్తూ మరో పదినిముషాలు గడిపింది. అలా ఆలోచిస్తున్నా చెవులుమటుకు భర్త పాదాల చప్పుడుకు రిక్కించుకునే ఉన్నాయి.

భర్త పాదాల చప్పుడైతే వినిపించలేదు గాని, అతని కంఠస్వరం మటుకు కటువుగా వినిపించింది.

హడలిపోతో, తనవల్ల ఏ పొరపాటు జరిగిందోనని తడబడే అడుగులతో హాల్లోకి వచ్చింది.

ప్రకాశం బ్యాగ్‌లో ఏదో వస్తువుకొరకు వెదుకుతున్నట్లుంది. అతని ముఖం చికాగ్గా, కోపంగా ఉంది.

ఆ కోపానికి కారణమేమిటో అర్ధం కాని అరవింద బరువుగా నిట్టూర్చింది.

'వచ్చారా, అరవిందా దేవిగారూ!' అన్నాడు విసురుగా తలెత్తి ఆమె ముఖంలోకి చూస్తూ.

అరవింద భయంతో కంపించిపోయింది. చూపులు భూదేవిని కౌగలించుకున్నాయి.

'తమరికొరకో బహుమానం తెచ్చాను' అన్నాడు హేళనగా ... తనకొరకో బహుమానం తెస్తే, ఆ విషయం చెప్పేందుకు ఇంత వ్యంగ్యమూ, హేళన అవసరమా?

పెళ్ళయిన ఈ సంవత్సరంలో తన కొరకు ఎన్ని కానుకలు తేలేదు! వాటిని ఎంత ప్రేమగా తనకివ్వలేదు? ఈ నాటి ఈ వింతధోరణికి ఎలా భాష్యం చెప్పకోవాలి? లేక తనను ఏడిపించేందుకు శ్రీవారు ఆడుతున్న నాటకంలో ఒకభాగమా ఇది?

అలా ఆలోచిస్తూ తనలో తనే సతమతమైపోసాగింది.

'ఇదో, ఇది కాస్త చూడండి!' అంటూ ఒక కవరు ఆమె చేతికి అందించాడు.

కంపిత హస్తంతో దాన్ని తీసుకుంది.

'తీరిగ్గా కూచుని చదువుకోండి! ఆ ఫోటో ఎవరిది? కాస్త చూడండి!' ముందుకన్నా ఇంకా వ్యంగ్యంగా, హేళనగా అన్నాడు.

అరవింద కవరునుండి వో ఫోటో, ఉత్తరం వెలుపలకు తీసింది. ఆ ఫోటో వేపు చూడగానే నిశ్చేష్ట అయింది.

కాళ్లక్రింద భూమి కదలుతున్నట్లయింది.

తల గిర్రున తిరగ సాగింది.

కాళ్ళు వణుకుతున్నందువల్ల నిలుచోలేక కుర్చీలో జార్లబడింది.

'అది తమరి ఫోటోయేనా? లేక నేను పొరబడ్డానా?'

ఆ కంఠంలోని హేళన బాకులా ఆమె గుండెను చీల్చి రక్తసిక్తం చేసింది.

కళ్లల్లో గిర్రున నీరు తిరిగింది. కన్నీటి పొరగుండా ఫోటోవేపు చూసింది.

నాలుగు సంవత్సరాలక్రితం తను పతిలో చదువుకుంటున్నప్పుడు 'శ్రీ

ఓక్సార్ ఫోటో స్టూడియోలో తీయించుకున్న ఫోటో అది. ఆ సంవత్సరం పెదనాన్నగారింట ఉండి పి. యూ. సీ. చదువుకుంది. తర్వాత ఆర్థికమైన ఇబ్బందులవల్ల చదువుకు స్వస్తి చెప్పవలసి వచ్చింది.

'ఆ ఉత్తరం తమరు వ్రాసిందేనా ? మావాడిదగ్గర చాలా ఉన్నాయి. అయితే, మచ్చుకు ఒక్కటే తెచ్చాను !' అన్నాడు.

అగ్నికణాలను కుమ్మరిస్తున్న ఆ కళ్లల్లోకి చూడలేక పోయింది. అతని కోపాగ్నిశిఖలలో తన శరీరమూ, హృదయమూ యావత్తూ దహనమై పోతున్నట్లు విలవిలలాడి పోయింది. మంటల్లో చిక్కుకున్నప్పుడు చేసే ఆర్తనాదనం లాంటిది గుండెనుండి వెలువడ్డా గొంతు పెగుల్చుకుని వెలుపలకు రాలేక పోయింది,

మూగవేదన కన్నుల్లో బరువుగా పేరచుకుంది.

'ఏం చెప్తావు, పాపం ! కల్లబొల్లి కథలల్లేందుకు ఎలాంటి అవకాశమూ లేక పోయె ! ప్రొద్దుటే మీ పుట్టింటికి వెళ్తావు గానీ, ప్రయాణానికి సిద్ధంగా ఉండు !' అని చెప్పులు తొడుక్కుని విసవిసలాడుతూ బయటకు వెళ్లిపోయాడు.

వెర్రిదానిలా వెళ్తున్న అతని వేపు చూస్తున్న అరవింద శిలాప్రతిమే అయింది.

దాదాపు ఐదునిముషాల తర్వాతగానీ, ఆమెలో చలనం కలుగలేదు. కళ్లనుండి 'టప్, టప్' మని కన్నీటి బొట్లు చెక్కిళ్లమీదుగా జారాయి. గుండెనుండి రక్తాన్ని పిండుతున్నట్లు బాధపడింది.

గదిలోకి వెళ్లి, మంచంమీద వాలిపోయి, దిండులో తలదూర్చి వెక్కివెక్కి ఏడ్వ సాగింది.

ఏ అర్ధగంట గడచాక తాత్కాలికంగా కాస్త ఉపశమనం కలిగినట్లనిపించింది.

గుండె అంచులను తాకిన విషాదం, కన్నీటిద్వారా కాస్త వెలుపలకు వచ్చింది.

చెక్కిళ్ళమీదుగా, కన్నీటిధారలు ఇంకా ప్రవహిస్తూనే ఉన్నాయి. మనసు నాలుగు సంవత్సరాల వెనక్కి వెళ్లింది.

గతం స్పష్టంగా సినిమా చూస్తున్నట్లుగా, కళ్ళముందు కదలింది.

ఉన్న ఊళ్ళోనే ఎస్. ఎస్. ఎల్. సి. ఉండడంవల్ల ఎస్. ఎస్. ఎల్. సి.

ఈ సమరం సాగిస్తాను

పాసయింది. వేరే ఊరిలో హాస్టల్లో పెట్టి చదివించేస్తోమత నాన్నకులేదు. ఇరవైనాలుగ్గంటలు పనిచేసే ఎల్. డి. సి. నాన్న. చుట్టం చూపుగా వచ్చిన పెదనాన్న, కాలేజిలో చేరాలన్న తన ఉత్సాహాన్ని కోరికన్నూ చూసి ఏ సంవత్సరం తమఇంట్లో పెట్టుకుంటా మన్నారు. ఏనుగెక్కినంతగా సంబరపడి పోయింది. పి. యు. సి. చదువుకునేందుకు తిరుపతి వెళ్లింది. పెదనాన్న అప్పర్ ప్రైమరి స్కూల్లో హెడ్‌మాస్టరుగా ఉండేవారు. పెదనాన్నకు ఇద్దరే సంతానం. అన్నయ్య, రాఘవ ఫైనల్ బి. యస్. సీ. లో ఉన్నాడు. నీరజ తన ఈడుదే. ఇద్దరూ పి. యు. సీలో చేరారు.

పెదనాన్నగారింట ఉండగానే వేణుగోపాల్‌తో పరిచయం అయింది. అన్నయ్య క్లాస్‌మేట్, స్నేహితుడు, వేణుగోపాల్. తరచుగా అన్నయ్యకొరకు ఇంటికి వచ్చేవాడు. వాళ్లిద్దరూ హైస్కూల్ నుంచీ స్నేహితులు. దగ్గర బంధువేమో అన్నంత చనువుగా మసలేవాడు. నీరజ వేణన్నయ్య అనేది. తను ఏవరసాపెట్టి పిలిచేదికాదు. తన పనేమిటో తను చూసుకునేది. వాళ్ళు ముగ్గురూ కేరమ్స్‌దగ్గర కూర్చుని, నాలుగోమనిషికొరకు తనను బలవంతంచేసేవారు. వెళ్లక తప్పేదికాదు.

వేణు చాలా సరదామనిషి. తన ఛలోక్తులతో ఇంటిల్లిపాదిని నవ్వించేవాడు. తను మటుకు చాలావరకూ మూతిబిగించే ఉండేది.

ఏ సాయంత్రం కారమ్స్ ఆడుతున్నారు.

ఏదో ఛలోక్తి విసిరాడు వేణు. ఫక్కున నవ్వారు—అన్నయ్యా, నీరజా. తను మటుకు వస్తున్న నవ్వును బలవంతంగా అణచి, పెదవులు బిగించింది.

'అరవిందగారి పలువరస అందంగా, దానిమ్మ గింజల్లా, ఉంటుందను కున్నాను' అన్నాడు తన ముఖంలోకి వోరగా చూస్తూ.

'కాదన్న సందేహం ఇప్పుడెందుకు కలిగింది?' అంది నీరజ.

'మరయితే నవ్వరేం? నవ్వితే ఎగుడు దిగుడు పళ్ళు కనిపిస్తాయనేగా ఆమెగారి భయం !' అన్నాడు తనను కవ్విస్తూ. తన క్కోపం వచ్చింది. మూతి మరీ బిగించింది.

'అలాగెందు కనుకోవాలి ; నీ జోక్ బాగాలేదని అనుకోకూడదూ?' అన్నాడు అన్నయ్య సన్నగా నవ్వుతూ.

'అరవిందగారూ; నవ్వకుండా మూతలా బిగిస్తే మీకు మీరే కీడుచేసుకుంటున్నారన్న మాట ! నవ్వు టానిక్‌లాంటిది. ఆరోగ్యమే ఒకవిధంగా అందమని చాలామంది, ముఖ్యంగా రేడియో వాళ్ళు చెప్తున్నారీమధ్య ! కాబట్టి, అందంగా ఉండాలన్న కోరిక మీకుంటే ఆరోగ్యంగా ఉండేందుకు మొదటి షరతు మనసును ఆరోగ్యంగా ఉంచుకోవడమే ! మనసును ఆరోగ్యంగా, నిర్మలంగా ఉంచుకోవడం ఎలాగంటారా ? ప్రతిరోజూ నవ్వనే 'టానిక్' ఏ డోసు పుచ్చుకోవాలి ! ఊఁ! నవ్వండి !'

ఆ మాటలకు శ్రోతలు ముగ్గురూ ఫక్కున నవ్వారు. అలాగ తను మాట్లాడకున్నా మాట్లాడించి, నవ్వకున్నా నవ్వించి రోజులు జరిగే కొద్దీ తనకు చేరువగా వచ్చాడు వేణు. దూరంగా వెళ్దామన్నా, అతని చూపుల్లోని స్నేహబాసం అయస్కాంతంలా ఆకర్షించేది. అతని మాటల్లోని చమత్కారం, తియ్యదనం మంత్రముగ్ధలా బంధించి అతని ముందు పడేసేవి !

ఒక్కరోజు అతను కనిపించకుంటే మనసులో దిగులు దిగులుగా ఉండేది. ఆరోజు దేనిమీదా మనసు నిలపలేకపోయేది.

రోజులు క్షణాల్లా దొర్లిపోయాయి.

తనూ నీరజా పబ్లిక్ పరిక్ష లు వ్రాసారు.

ఆ సంవత్సరంలో పెదనాన్న రిటైర్ అవుతారు గనక తనిక వాళ్లింట్లో ఉండి పై చదువులు చదువుకునే అవకాశంలేదు. ఆ విషయం జనవరి సెలవలకు వెళ్ళినప్పుడే అమ్మా నాన్నా చెప్పారు.

వేసవి సెలవలకు ఊరికి వచ్చేరోజు నీరజా, అన్నయ్యా, వేణూ బస్‌స్టాండుకు వచ్చారు.

బస్సుకొరకు ఎదురుచూస్తూ అంతా నిలుచొనున్నప్పుడు 'మీ ఊరెళ్ళి మమ్మల్నంతా మరచి పోకండి, అరవిందగారూ ! అప్పుడప్పుడూ గుర్తుకు తెచ్చుకోండి !'


రోజు కొక చెంచా-
శక్తిని వృద్ధిచేస్తుంది
SYRUP
MINADEX
మంచి కను దృష్టి:
సిరప్ మినాడెక్స్‌లో విటమిన్ ఎ కలదు.
కంటి యొక్క దివ్యమైన దృష్టి కొఱకై
రోజుకు 1 చిన్న చెంచాడు సిరప్
మినాడెక్స్ చాలును.
ఆరోగ్యకరమైన రక్తం:
సిరప్ మినాడెక్స్‌లో ఐరన్ కూడ గలదు
భారతదేశంలో అత్యధికులు (80%) ఐరన్ లోపించిన
ఆహారం భుజిస్తున్నారు. కావున 1 చిన్న చెంచాడు సిరప్
మినాడెక్స్ అతి త్వరగా ఆ లోపాన్ని నింపగల్గుతుంది.
దృఢమైన ఎముకలు:
సిరప్ మినాడెక్స్‌లో విటమిన్ డి కూడ గలదు. ప్రతి రోజూ
1 చిన్న చెంచాడు సిరప్ మినాడెక్స్ తీసుకొన్నచో
ఎముకలకు మంచి దృఢత్వమును కలుగజేస్తుంది.
గుర్తుంచుకోండి. రోజూ 1 చిన్న చెంచాడు సువాసనగల
మినాడెక్స్ బిడ్డకు మూడంతలు ఆరోగ్యరక్షణ నిస్తుంది.
సిరప్
మినాడెక్స్®
గ్లాక్సో
ఒకే చెంచాలో మూడు గుణములుగల టానిక్

ఈ సమరం సాగిస్తాను

అన్నాడు వేణు నవ్వుతూ తన కళ్లల్లోకి చూస్తూ.

'నన్ను మరచిపోవద్దు, సుమా!' అన్నట్లు అభ్యర్థిస్తున్నాయి అతని కళ్లు.

కళ్లు వాల్చి మెల్లగా తనలో తనే నవ్వుకుంది.

మనసు ఆనందడోలలో ఉయ్యాలలూగింది.

బస్సు వచ్చింది. బస్సులో ఎక్కి కూర్చున్నాక చివరిసారిగా వేణు కళ్లల్లోకి చూసింది.

ఆ కళ్లల్లో అదే అభ్యర్థన! బహుశా అది తన ఊహేనేమో? చూపులతోనే వీడ్కోలు తీసుకుంది.

బస్సు కదలింది.

'గుడ్‌బై ఫర్ ది ప్రెజెంట్!' అన్నాడు గాలిలో చెయ్యి ఊపుతూ వేణు.

బస్సు వేగాన్ని పుంజుకుంది.

సీటునానుకుని, ఆలోచనలో మునిగిపోయింది.

ఆలోచనలన్నీ వేణు చుట్టే పరిభ్రమిస్తున్నాయి.

తనకూ వేణుకూ మధ్య నున్న బంధం కేవలం స్నేహబంధమేనా? ఈ అనుబంధం శాశ్వత బంధంగా మారే అవకాశం ఉందా! వేణు కలవారి అబ్బాయి. అతని మీద తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు గొప్పగానే ఉంటాయి. పైగా అతనెప్పుడూ అలాంటి పిచ్చిపిచ్చి మాటలు తనదగ్గర మాట్లాడలేదు. అలాంటిది తనిలా పునాదులు లేని ఆశాసౌధం నిర్మించడం అవివేకం కదూ?

ఇది కేవలం స్నేహం.

ఈ స్నేహ సౌరభవాన్ని కొన్నాళ్ళపాటు అనుభవించాలంటే దీనిరూపం మార్చకుండా జాగ్రత్త పడాలి.

సెలవలు అయిపోతూ ఉండగా, వేణు దగ్గరనుండి వచ్చిన ఉత్తరం తనను ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరి చేసింది.

ఆ ఉత్తరాన్ని ఎన్నిసార్లు చదువుకుందో లెక్కేలేదు!

ఆ ఉత్తరంలోని సారాంశం: 'చాలా రోజులనుండీ ఉత్తరం వ్రాయాలని అనుకుంటూనే వ్రాసేందుకు సందేహించాననీ,

ఈ సమరం సాగిస్తాను

తనమీద అభిప్రాయమంటూ ఉంటే తప్పక ప్రత్యుత్తరం యిమ్మనీ, తిరుగు ఉత్తరం అందాక ఎన్నాళ్లనుండో చెప్పాలనుకుని కూడా చెప్పలేక పోయిన విషయాన్ని వ్రాస్తానని వ్రాసాడు.

ఆ ఉత్తరం చదువుకొని సంతోషంతో పొంగి పోయింది. అతను వ్రాస్తానన్న విషయం ఏమిటో ఊహించుకుని, అప్పుడే సిగ్గుల పెళ్లికూతురయింది !

ఎంత పిచ్చితనం !

అమ్మ అడిగింది, జాబు వ్రాసిన దెవరని.

కాలేజీలో తనతోపాటు చదువుకున్న ఆమ్మాయని చప్పున అబద్ధమాడింది.

అమ్మ నమ్మింది ! అమాయకురాలు ?

నాన్న కెప్పుడూ తన ఆఫీసు గొడవ తప్ప ఇంటి విషయం పట్టదు. నాన్న ఇంట్లో ఉండేకాలం చాలా తక్కువ.

పోస్టు వచ్చేవేళకు సాధారణంగా నాన్న ఇంట్లో ఉండరు. అందుకని తనకు ఉత్తరం వచ్చిన విషయం నాన్నకు తెలీదు.

ధైర్యంచేసి వేణు ఉత్తరానికి ప్రత్యుత్తరం వ్రాసింది. అతను తనను తప్పక వివాహం చేసుకుంటాడనే ప్రత్యుత్తరం ఇచ్చింది. ఒకరిమీద ఒకరికి వున్న అభిప్రాయం ఉత్తరాల మూలంగా వెల్లడయ్యాక వాటి రాకపోకల వేగం పుంజుకుంది.

వేణు కోరికమీద తన ఫోటోకూడా పంపింది.

ఆ ఫోటోనే ఇది!

దిండులోనుండి తలెత్తి ఫోటోవేపు చూసింది...

ఈఫోటో తనభర్త చేతికేలా వచ్చింది?

కొద్ది క్షణాలపాటు తీవ్రంగా ఆలోచించినా, ఆ ప్రశ్నకు సమాధానం దొరకలేదు.

తిరిగి మనసు గతంలోకి వెళ్లింది.

ఆరు నెలలు నాన్న దృష్టిలో పడకుండా ఉత్తరాలు వ్రాస్తూ ఉత్తరాలు అందుకుంది.

అయితే, ఏరోజు తన ఉత్తరం నాన్న చేతిలో పడుతుందోనన్న భయం క్షణ క్షణం మనసును పీడిస్తూనే ఉంది.

ఆరోజు రానేవచ్చింది!

ఆరోజు వంట్లో బాగలేదని సెలవు పెట్టి ఇంట్లోఉన్నారు నాన్న.

వేణు దగ్గరనుండి ఉత్తరం వచ్చింది.

ఆ ఉత్తరం నాన్న తీసుకుని చదివారు.

తను గదిలోకూర్చుని వణికిపోతుంది.

నాన్న అడిగితే ఏం సంజాయిషి ఇవ్వాలి?

వటింట్లోకి వెళ్లి అమ్మకు అసలు విషయంచెప్పి భోరున ఏడ్చేసింది.

నాన్న వంటింటివేపువచ్చి అమ్మద్వారా విషయం తెలుసుకుని మౌనంగా తిరిగి వెళ్లారు.

అప్పటికి వో తుఫాను తప్పిందని సంతోషించింది తను.

కానీ, ఆతుఫాను తిరిగి ఏరోజయినా చెలరేగవచ్చు!

ఆ మర్నాడే నాన్న తిరుపతి వెళ్లారు. వెళ్లేటప్పుడు తననడిగి వేణు వివరాలన్నీ తెలుసుకుని వెళ్ళారు.

సాయంకాలానికే తిరిగివచ్చారు నాన్న.

వేణు, నాన్నను వాళ్ళఇంటికి తీసి కెళ్లాడట.

వేణు తండ్రి ఈ సంబంధానికి ఏమాత్రం అంగీకరించలేదట.

వేణును ఫారెన్ పంపి, తిరిగి వచ్చాక, తమ బంధువుల్లోనే రెండులక్షల కట్నంతో పిల్లనిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారట.

వేణు ఎంతవాదించినా లాభంలేక పోయిందట.

చేసేదిలేక నాన్న తిరిగి వచ్చేసారట.

ఆ ముందురోజు రావలసిన తుఫాను తన ప్రచండరూపంతో ఆరోజు వీచి, ఇంటిలోని శాంతి సంతోషాలనే వృక్షాలను సమూలంగా పెకలించి వేసింది.

తను మూగదయింది. పిచ్చిదయింది. రోగిష్టిదానిలా మంచంలోనే ఉంది కొన్నాళ్ళు.

వేణు పిరికితనంపట్ల కోపం, అసహ్యం కలిగాయి.


అంత ధైర్యం లేనివాడు తనకు ఉత్తరాలెందుకు వ్రాయాలి ? ప్రేమించానని, పెళ్లిచేసుకుంటానని ఎందుకు చెప్పాలి ? తను పూర్తిగా కోలుకుని మామూలు మనిషిగా నలుగురిలో తిరగను దాదాపు వో సంవత్సరం పట్టింది.

ఈ విషయం నలుగురికీ తెలియక ముందే ఏదోఒక సంబంధం కుదిరి మూడు ముళ్ళూ వేయించాలన్న నిర్ణయాని కొచ్చారు అమ్మా, నాన్నా. అలాంటి పరిస్థితుల్లో తన కర్తవ్యమేమిటో సరిగ్గా అర్థం కాలేదు. పెళ్ళి చేసుకోవడమా ? మానడమా ?


భావిసౌధాన్ని రంగురంగుల ఆశలతో, సుందర స్వప్నాలతో అలంకరించింది. దాని సొగసులుచూసి మురిసిపోయింది. ఆ సౌధంలో ఎప్పుడెప్పుడు ప్రవేశిద్దామా అన్న కోరికతో తహతహ లాడిపోయింది.

(52వ పేజీ చూడండి)






మీ శరీరానికి 23 "ఆహారాలు" ముఖ్యము



పాలలో 9 ఉన్నాయి



కాంప్లాన్‌లో మొత్తం 23 ఉన్నాయి

(ప్రోటీన్, విటమిన్, ఖనిజాలతో కలిసి)

కాంప్లాన్‌లో ఉన్న 23 పోషక పదార్థములు. అవి మీకు ఏవిధంగా సహాయపడతాయి.

ప్రొటీన్ ...	జీవాణువులను తయారుచేయుటకు. మరమ్మతు చేయుటకు
లిపిడ్స్ .	శక్తికి ఏకాగ్ర మూలము
కార్బోహైడ్రేట్లు	శరీరము చురుకుగ పనిచేయు నిమిత్తము
కేల్షియం	ఆరోగ్యమైన పళ్లు, ఎముకల వృద్ధికి
ఫాస్ఫరస్ .	శరీరములో ద్రవములకు, ఎముకలకు, పళ్లకు అవసరము
సోడియమ్ .	సహజ రక్త ప్రతిక్రియ నిర్వహించుటకు
క్లోరైడ్. ..	(సిఎల్ రూపములో) కండరములు, పనిచేయుటకు ముఖ్యము తిమురులను అడగిస్తుంది
పొటాషియం	దీని లోపమువలన మానసిక ఉదాసీనత, కండరముల బలహీనత కలుగుతుంది
ఐరన్	(ఇనుము) ఆరోగ్యమైన రక్తము కొఱకు
ఐయోడిన్ ...	థైరాయిడ్ సంతులితంగా పనిచేయుటకు అవసరము. దీని లోపమువలన బరువుకు సంబంధించిన సమస్యలు కలుగుతాయి; గొంతు మీద పెద్దకాయ లేస్తుంది (గాయిటర్.)
విటమిన్ ఏ .	కళ్ళను. ఇంకా పెదవులనుండి గర్భము వరకుగల అవయవములను కప్పిన పొరను ఆరోగ్యంగ ఉంచుతుంది
విటమిన్ బి1. .	పెరుగుదలకు, బలమైన నరములకు, బెరిబెరి రాకుండా అడ్డగిస్తుంది.
రిబోఫ్లేవిన్..... ..	నోరు, నాలుక, కళ్ళు- ఈ అవయవములను ఆరోగ్యంగ ఉంచుతుంది.
నికోటినమైడ్	చర్మమును ఆరోగ్యంగ, కళకళలాడుతూ ఉంచుతుంది
కేల్షియం పేంటోథెనేట్. ...	నరములను, కండరములను ఆరోగ్యంగ బలంగా ఉంచుతాయి.
కోలిన్. ...	కార్యము ఆరోగ్యంగ పనిచేయుటకు ఇది అవసరము.
పైరిడాక్సిన్ (బి6)	కండరములను సడలిస్తుంది.
విటమిన్ బి12.......	అనీమియా (రక్తము లేమి)ను అడగిస్తుంది.
ఫోలిక్ ఏసిడ్..... ..	కొత్త రక్త కణములను తయారుచేయుటలో ఉపయోగపడుతుంది.
విటమిన్ సి.........	శరీరములో రోగ సంక్రమణను అడ్డగించు శక్తిని పెంపొందిస్తుంది స్కర్వి (లవణ రక్త వ్యాధి)ని అడ్డగిస్తుంది.
విటమిన్ డి.........	బలమైన ఎముకలకు, పళ్ళకు
విటమిన్ ఇ.........	జనన సంబంధ కార్యములకు
విటమిన్ కె	మామూలుగా గడ్డలు కట్టుటకు తోడ్పడుతుంది.
ట్రేస్ ఎలిమెంట్లు.	శరీరము విటమిన్‌లను లోగొనుటకు, గ్రంథులు ఆరోగ్యంగ పనిచేయుటకు ఇవి ముఖ్యము.

ఆహార లోపములు మీకు హాని కలిగించవచ్చును సంపూర్ణ ఆహారం కాంప్లాన్—మీ ఆహారానికి అది ఒక ఆదర్శవంతమైన సమగ్ర పదార్థం మరియు భోజనానికి సరియైన ప్రత్యామ్నాయం

కాంప్లాన్ ఎలా తీసుకోవాలి

కాంప్లాన్ నీళ్లలో కలపండి మీరు కోరితే తప్ప పాలు కలపవలసిన అవసరంలేదు ఎందువలనంటే కాంప్లాన్‌లో అంతకు ముందే మీగడ తీయబడిన పాలు ఉన్నాయి సాదా కాంప్లాన్‌కు మీ కోరిక ప్రకారం వాసన కల్పించండి—కాఫీ, వనిల్లా, కేసర్ వగైరాలతో (నారింజ లేక నిమ్మపండ్ల రసంతో కలపవద్దు) కావాలంటే పంచదార వేసుకోండి.


కాంప్లాన్ ఎవరు తీసుకోవాలి

ప్రపంచమంతటా లక్షలాది సంతృప్తులైన కాంప్లాన్ వాడకందార్లలో, ఎదిగే పిల్లలు, పనితో సతమతమయ్యే పెద్దలు (ముఖ్యంగా గృహిణులు మరియు ఆఫీసుపనివారలు) గర్భిణీ లేక పాలిచ్చు తల్లులు ముదుసలులు మరియు ఆటగాండ్రు ఉన్నారు

కాంప్లాన్ సులభంగా జీర్ణమయ్యే, డాక్టరు సిఫారసు చేసే సుస్తీ సమయాలకు మరియు కోలుకొని విశ్రాంతి తీసుకొనువారికి ద్రవ్యాహారం.

ముఖ్యంగా కడుపులో పుండ్లు, విరేచనాలు, తగల విరేచనాలు లేక ఫ్లూతో బాధపడువారికి క్రొత్తగా పళ్లు వచ్చునపుడు, పళ్లు లేక చిగుళ్ల బాధలలో మామూలు ఆహారం పనికిరానపుడు ఇది చాలా ప్రయోజనకరం

కాంప్లాన్ అలవాటు పొందండి. మీ శరీరాన్ని ఆహార లోపాల నుండి రక్షించండి



కాంప్లాన్®

అనగా సంపూర్ణ ఆహారము

ఆహార లోపములనుండి మిమ్ములను కాపాడుతుంది.

గ్లాక్సో

రిసెర్చి యొక్క ప్రపంచ-వ్యాప్త ఉత్పత్తి

ASP/GL C-4

సీరియల్



జ రి గి న క థ

అప్పుడే బియ్యే పరీక్షలు రాసిన కృష్ణవేణి తాతయ్య శాస్త్రిగారి టెలిగ్రాము చూచి బయలు దేరి వస్తుంది. రాజశేఖరంతో పెండ్లి చూపులు, తర్వాత వివాహం జరుగుతుంది. రాజశేఖరం చెల్లెలు మీనాక్షి మహా మూఢాచారపరాయణులు అయిన అత్త మామల ఆరళ్ళు పడలేకపోతుంటుంది. భర్త శంకరం ఆమె కన్నీరు చూడలేని పిరికివాడు. తప్పించుకుని వచ్చిన ఒక స్త్రీకి మధు తన గదిలో ఆశ్రయం యిస్తాడు. ఆమె రాణి అనే ఒక వేశ్య. ఆమె ఎడబాటుని సహించలేకపోయాడు మధు. ఆమెని వెతుక్కుంటూ బయల్దేరాడు. తన వృత్తిలో వున్న రాణి కనిపించింది. ఆమెని పెళ్లి చేసుకుంటానన్నాడు మధు. అతని నిర్ణయం ఆమెని ఆశ్చర్య పరిచింది. బ్రహ్మానందం పుణ్యమా అని రాజశేఖరానికి అన్ని దుర్వ్యసనాలూ అబ్బాయి. అతని ఉద్యోగం పోయింది. కృష్ణవేణి ఉద్యోగం చెయ్యడానికి సిద్ధపడింది. ఇల్లు కాలిపోయి రాణి కూడా దహనమైపోయింది. మధు ఆశలు కూలిపోయాయి. బ్రహ్మానందానికి కృష్ణవేణి మంచి గుణపాఠం చెబుతుంది.

12

కృష్ణవేణి ఇల్లు చేరేసరికి ఎనిమిది దాటింది. అన్ని గదులలోను దీపాలు వెలుగుతున్నాయి. ఇల్లు సందడిగా వుంది.

కృష్ణవేణి లోపలికి వెళ్లేసరికి డాక్టర్ శ్రీనివాసరంగారావు, రాజశేఖరం రక్తపు పోటు చూస్తూ కనిపించాడు. ఆమె ఒక్క పరుగులో గది దగ్గరకు వెళ్ళింది.

'డాక్టర్' అంది కంపిస్తున్న స్వరంతో.

'ఏం ఫరవాలేదమ్మా. కొద్దిగా రక్తపు టు హెచ్చింది. ఊపిరితిత్తులు కూడ పాడయినయి. మళ్ళీ మనిషి కావాలంటే కనీసం రెండు మూడు నెలలు పడుతుంది. కాని—'

డాక్టర్ క్షణంసేపు ఆగాడు. అతని చూపులు ఖాళీ సీసాల మీద నిలిచినయి.

కృష్ణవేణి, శాంతమ్మ ఆందోళనతో చూశారు.

'మళ్ళీ దాని జోలికి పోకూడదు.'

ఇది సాధ్యమేనా ?

తల్లి ఒట్టు వేసుకున్నా లక్ష్యం చేయక తాగినవాడు.

కృష్ణవేణి భారంగా సజలనేత్రాలను మూసుకుంది.

'ఏమైనా నర్సింగ్‌హోంలో చేర్పిస్తే మంచిదనుకుంటాను.' అన్నాడు డాక్టర్.

కృష్ణవేణి గుండె దడ దడ కొట్టుకుంది.

ఇంజక్షన్ చేసి 'మరి నే వస్తానమ్మా. భయం లేదు.' అన్నాడు.

రాజశేఖరం భ్రష్టయోగిలా పడుకున్నాడు.

'ఏమైందత్తయ్యా?' అంది కృష్ణవేణి.

'మళ్ళీ దగ్గు వచ్చింది. రక్తం పడింది. భయపడి డాక్టర్‌ని పిలిపించాను. అవును, ఇంతసేపయిందేం ?'

కృష్ణవేణి అరనిముషం మాట్లాడ లేదు. కాని,జరిగిందంతా చెప్పకుండా ఉండలేకపోయింది.

'అత్తయ్యా, నన్ను నమ్ముతారా?'అంది ఆమె పాదాల మీద వాలి.

ఈ సంఘటన వింటుంటే శాంతమ్మ హృదయం బరువెక్కిపోయింది. ప్రేమతో జాలితో దుఃఖంతో ఆమె కోడలిని దగ్గరకు తీసుకుంది.

'పిచ్చి తల్లీ, నిన్ను నమ్మకపోవటమంటే నన్ను నేనే నమ్మలేకపోవటమన్న మాట. నీ మీద నాకెప్పుడు అనుమానం లేదు. నీ మనోబలం నాకు తెలుసు.'

కృష్ణవేణి హృదయభారం సగం తీరింది.

'నీ కోసరం ఆఫీసుకు కబురు పంపాను. తాళం వేసుందని తిరిగివచ్చాడు.'

'నా కేదో భయంగా వుందత్తయ్యా ?' అంది దిగులుగా.

శాంతమ్మ ప్రేమగా కోడలి తల నిమిరింది.

'భయపడి ఏం చేయగలం కృష్ణా ? వద్దనుకున్నా కొన్ని అనుభవాలు తప్పవు.'

కృష్ణవేణి మనస్సుకు హిస్టీరియా వచ్చినట్లయింది.

'ఆసుపత్రిలో చేర్చమంటున్నాడు డాక్టరు. ఏం చేద్దాం?' అంది శాంతమ్మ.

కృష్ణవేణి నిట్టూర్చింది.

'అదే మంచిదేమో!' అంది సాలోచనగా.

'కాని ఎలా? ఇంట్లోవాళ్ళుంటే అదోదారి ఆసుపత్రిలో ఎవరో ఒకరం ఉండాలి. నీకు ఆఫీసు—'

'పోనీ మీనాక్షిని రమ్మని రాయనా?'

'అంతే, దాన్ని రమ్మను' అంది శాంతమ్మ.

ఆరాత్రి ఆందోళనతో ఎవరికీ నిద్రపట్టలేదు. రాజశేఖరం తిరిగి రక్తం కక్కుకోలేదుగాని విపరీతమైన దగ్గుతో బాధపడ్డాడు. మనిషిలో రోగిష్టి కళలు పూర్తిగా వచ్చేసినయి. బాగా నీరసించాడు.

మరునాడు ఉదయం రాజశేఖరాన్ని నర్సింగ్‌హోంలో చేర్చటానికి సన్నాహం చేస్తుంటే అతను నిమిత్తమాత్రుడిలా చూస్తూ కూర్చున్నాడు. కాని ఒకసారి మాత్రం 'కృష్ణా, నన్నింకా ప్రేమిస్తున్నావా?' అన్నాడు బలహీనమైన గొంతుతో.

'ఆఁ, నేను బ్రతికున్నంతవరకు ప్రేమిస్తూనేవుంటాను' అంది కృష్ణవేణి అతని జుట్టులో వేళ్ళుపోనిచ్చి.

అతను నిట్టూర్చాడు.

జరుగవలసినవి జరుగక తప్పదు. అతన్ని ఆసుపత్రిలో చేర్చారు.

* * *

ఇటు ఇల్లు, అటు ఆఫీసు, ఆసుపత్రి అన్నీ చూసుకోవాలంటే కష్టంగానే వుంది కృష్ణవేణికి. శాంతమ్మ కూడ అలసిపోయింది. ఆ ఇంట్లో ఒంటిగా చదరంగపు పావుల్లా మిగిలిపోయారిద్దరు. రాజశేఖరం గదికేసి చూసినప్పుడల్లా దుఃఖం ఉప్పెనలా తన్నుకు వచ్చేస్తున్నది ఇద్దరికీ.

అయితే అదృష్టవశాత్తు ఉత్తరం అందగానే మీనాక్షి నాలుగేళ్ళ కొడుకుని తీసుకునివచ్చింది. శంకరంకూడ వద్దామనుకుంటే, ఏవో పరీక్షలకుపోతున్నాడు. మీనాక్షి వస్తూనే ఇంటి బాధ్యత స్వీకరించింది. దానితో ఇద్దరికీ కాస్త ధైర్యంవచ్చింది.

కాని ఆఫీసులో కూర్చున్నంతసేపు మనసంతా భర్తమీదేవుంటుంది. ఏ క్షణాన ఏ కబురు వినవలసివస్తుందోనన్న భయమే.

'రాజశేఖరాన్ని హాస్పిటల్‌లో చేర్చారుట. ఎలావుంది?' అన్నాడు బ్రహ్మానందం.

'పరవాలేదు.'

'శలవేమైనా కావాలా?'

'థాంక్స్, అవసరమైతే తీసుకుంటాను.'

'డబ్బు—'

ఆమె కళ్ళు కృతజ్ఞతతో మెరిసాయి.

'ప్రస్తుతానికేమీ అవసరంలేదు.'

'డాక్టర్లేమంటున్నారు?'

'పరవాలేదంటున్నారు.'

ఈ విధమైన సహకారం ఆఫీసులో అందరివద్దా లభించింది. ఆమె పనిచేసినా చేయకపోయినా ఎవరూ అడగటంలేదు!

* * *

రాజశేఖరం బలహీనంగా కళ్ళు తెరిచాడు. పైన మెల్లగా ఫాన్ తిరుగుతున్నది.

అతని ముఖం శుష్కించిపోయింది. రెండురోజులనుంచి నిద్రమాత్రలవలన అమితంగా నిద్రపోయాడు. అందువలన కాస్త తేలికగా వుంది.

అయితే అతని హృదయంలో విప్లవం జరుగుతున్నది. జీవితం భయంకరమైన పీడకలలా వుంది. అతనికి తెలుసు. దూరంగా అతని ఆత్మలో ఎక్కడో మృత్యుదేవత నవ్వు వినిపిస్తోంది. ఎప్పుడో తెర తీసేస్తుంది. తనంత తానుగా విలువని తగ్గించుకున్నాడు. ఇది అర్థంలేని అన్వేషణ. అన్నీ తెలుసు. ఏనాడైతే రంగనాథం తన మనస్సుని జోకొట్టాడో ఆనాడే మొదలైంది జీవితం వెనక్కి తిరగటం. వ్యక్తిత్వం బీటలువారిపోయింది. బ్రతుకు గుడ్డిపువ్వులా అయింది.

డాక్టర్ శ్రీనివాస రంగారావు అడుగుపెట్టాడు స్టెతస్కోపు ఊపుకుంటూ.

'గుడ్ మార్నింగ్.'

రాజశేఖరం చిన్నగా నవ్వాడు.

'గుడ్ మార్నింగ్.'

'బాగా నిద్ర పట్టిందా?'

'ఆఁ!'

'గుడ్, నువ్వింకో పదిరోజులుంటే ఇంటికి వెళ్ళిపోవచ్చు. కాని మళ్ళీ తాగనని నాకు మాటివ్వాలి.'

రాజశేఖరం ముఖం మరింత పాలిపోయింది.

'తాగినవాడి మాటలు నమ్మటం కష్టం.' అన్నాడు. మాటలు కూడదీసుకుని.

శ్రీనివాస రంగారావు ఆప్యాయంగా అతనిమీద చేయివేశాడు.



'కావచ్చు. రాజశేఖరంగా కాక శాంతమ్మ గారి కొడుకుగా నమ్ముతాను.'

రాజశేఖరం నిట్టూర్చాడు.

'డాక్టర్, నిజం చెబుతారా?'

'నా కబద్ధం చెప్పే అలవాటు లేదు.

'నేను బ్రతుకుతానా?'

'నువ్వనుకున్నంత జబ్బు లేదు నీ శరీరంలో.'

వీళ్ళకేం తెలుసు? ఈ డాక్టర్లు హృదయపు బాహ్య స్వరూపం చూడగలరు. దాని లోతులు వీళ్ళకేం తెలుస్తయి?

'చావంటే నాకు భయమనుకున్నారా? నేను సిద్ధమయ్యే వున్నాను. కాని కొన్నేళ్ళ క్రితం వరకు నాకు జీవితంమీద విపరీతమైన మమకారం ఉండేది. కాని ఒక్క రోజు హఠాత్తుగా కొత్త ప్రపంచంలో అడుగుపెట్టాను. మమతల విలువలు తారుమారయినయి. నా జీవితం జారిపోయింది. నాకు తెలుసు డాక్టర్. తెలిసే జీవితంమీద వైరాగ్యం పెంచుకున్నాను. జీవితాన్ని నిర్లక్ష్యం చేశాను. చాలామందికి చనిపోవటం తెలీదు. నాకు బ్రతకటం తెలీదు.'

డాక్టరు జాలిగా చూశాడు.

'రాజా, మనిద్దరం ప్రాణస్నేహితులం. ఆ స్నేహం మీద ఒట్టేసి చెబుతున్నాను. నీకు భయమేమీ లేదు. మళ్ళీ తాగకుండా వుంటే త్వరలో రికవర్ అయిపోతావు. పిచ్చిగా ఆలోచించి మనసు పాడు చేసుకోకు. నేను మళ్ళీ వస్తాను. విశ్రాంతి తీసుకో.'

డాక్టర్ వెళ్ళిపోయాడు.

* * *

భయంకరమైన నిశ్శబ్దం.

ఏవో ఆలోచనలు.

జీవితం ఎంత చేదుగావుంది? ఎందుకో? ప్రతి అనుభవంలోను విషాదాన్ని స్పర్శించటం వల్లనేనా?

ఉన్నట్లుండి చరిత్ర పునరావృత్తమవటం మొదలు పెట్టింది. జీవితం వెక్కిరిస్తున్నది. రాజశేఖరం కళ్ళు మూసుకున్నాడు. దివిభువి అంచులతో ఏకీభవించిన కనురెప్పలు మూసుకున్నయి. ఆవేదనంతా గూడుకట్టి కన్నీటి బొట్టుగా మారి రాలిపోయింది.

హృదయపు మూలలనుంచి ఏవో స్వరాలు వినిపిస్తున్నాయి. ఇంకా చనిపోని కోరిక నాగస్వరం విన్న పాములా పడగ ఎత్తింది.

తనకి తెలుసు. ఇది ఆఖరి మెట్టు.

అర్థం లేని ప్రహసనంలాంటి జీవితం అలాగే చరిత్రలో కలిసిపోతుంది.

కాని పోయే లోపుగా ఒక చుక్క — మనసు విలవిల్లాడింది.

అలవాటు ప్రకారం క్రింద చేతులు పెట్టి వెదికాడు. కాని శూన్యం మాత్రమే దొరికింది.

ఇది నర్సింగ్ హోం. అందరూ తనని దగాచేశారు. తాగకుండా ఇక్కడ చేర్చారు.

ఎలా? ఎలా దాన్ని సంపాదించటం?

'కొంచెం సరిగా పడుకుంటారా? ఇంజక్షన్ చేస్తాను' అంది సిస్టర్.

ఎదురుగా దేవత ప్రత్యక్షమైనట్లుంది.

'సిస్టర్, నాకో సహాయం చేస్తావా?' అన్నాడు.

'ముందు ఇంజక్ష నివ్వనివ్వండి.'

రాజశేఖరం ఆమెవంక చూసి 'సరే, మీ డ్యూటి మీరు చేయండి.' అన్నాడు.

సిస్టర్ ఇంజక్షన్‌చేసి 'ఏం కావాలి?' అంది.

'సిస్టర్ చిన్న సహాయం. దీనంగా వేడుకుంటున్నాను. నాకు నువ్వుతప్ప ఎవరూ లేరు. మరెవరు ఈ పని చేయరు.'

'ఏం కావాలి?'

'సిస్టర్ నాకు తెలుసు. ఈ ఇంజక్షన్లు, టాబ్లెట్లు, టానిక్కులు నన్ను బ్రతికించలేవు. నువ్వు, నేను, ఈ డాక్టరు అందరు ఏదో ఒకనాటికి పోయే వాళ్ళమే. అందుకని పోయేలోపుగా ఒక చుక్క — ఒక చిన్నబాటిల్ — విస్కి — సిస్టర్ వినిపించుకో సిస్టర్. ఈ ఆవేదనకి అదే మందు.'

'మీరు తెలిసే మాట్లాడుతున్నారా?' సంధిలోకి దింపిందేమోనని అనుమానంగా పల్స్‌చూసి తృప్తిపడింది.

'అవును సిస్టర్, తెలిసే మాట్లాడుతున్నాను. నాకు డెలిరియం కాదు. కాని ఒక చుక్కైనా పడకపోతే దానిలో దింపే మాట మాత్రం తథ్యం. చెప్పు సిస్టర్, మీ హాస్పిటల్‌లో వుందా? లేదా? ఈ డాక్టరు అవేవి ఉంచడు. నీ కాళ్ళు పట్టుకుంటాను సిస్టర్' అన్నాడు దీనంగా.

'నో, నో, నేనిక్కడికి వచ్చింది రోగులకు సేవచేయటానికి. చంపటానికికాదు.'

'సిస్టర్, మీ దృష్టిలో అది విషమే కావచ్చు. కాని నాపాలిట అది అమృత కలశం.'

'నిద్రపొండి. లేకపోతే మార్ఫియా ఇస్తాను.'

'వద్దు సిస్టర్. ఒక్క చుక్క చాలు. పోనీ నీ చేతిమీదుగా ఒక్కఔన్సు కొలిచి నువ్వే ఇవ్వు.'

'మీరనవసరంగా హైరానపడుతున్నారు. ఇటువంటివి నన్నడుగకండి.'

'సిస్టర్, మీరు ఎంతో దయగలవారనుకున్నానే, జాలి, కరుణ మూర్తీభవించిన వారనుకున్నానే. నామీద జాలి లేదా?'

సిస్టర్ నవ్వింది.

'చూడండి. శస్త్రచికిత్స చేసినంత మాత్రాన వైద్యుడు కసాయివాడుకాడు. మనం బ్రతకాలి. నూరేళ్ళు — కాదు — వెయ్యేళ్ళు.'

'అవును సిస్టర్. నూరేళ్ళు. కాని ఎందుకు? ఆనందం కోసరం. నేనదే కోరుకుంటున్నాను. నీకేం తెలుసు సిస్టర్? అది ఒక చుక్క లోపలికిపోతే స్వర్గం భూమిమీదికి దిగివస్తుంది.'

'నో, అది చాలా ప్రమాదం. ఆ ఆలోచన మాని పడుకోండి.'


అతను ఆవేశంతో రొప్పుతూ 'పడుకుంటాను సిస్టర్. ఒకచుక్కతాగి హాయిగా ప్రశాంతంగా పడుకుంటాను.' అన్నాడు.

సిస్టర్ విసుగ్గా చూసింది.

రాజశేఖరం ఆత్రంగా అందుకున్నాడు.

'నాకు తెలుసు సిస్టర్. ఇక్కడ అలాంటివి దొరకవని. అందుకే ఈ కాస్త డబ్బు తెచ్చుకున్నాను. ఇది తీసుకుని ఒక్క చిన్న బాటిల్ తెచ్చిపెట్టు. ఎవరికీ తెలీదు. నీకు మాట రానివ్వను. ఒకవేళ తెలిస్తే నేనే తెచ్చుకున్నానని చెబుతాను. సరేనా, సిస్టర్, ఆలస్యంచేయకు' అతని గొంతు జాలితో ధ్వనించింది.

'ఇప్పటికి రెండురోజులయింది దాని మొహం చూసి. దాన్ని తాగకపోతే బ్రతక


మీకు ఏ కారణము వల్ల
తల నొప్పి వచ్చినా
అది ఒకే ఒక
సారిడన్ తో
మటుమాయమై
పోతుంది
ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది. ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల నొప్పితోబాటు కలిగే జ్వరమును పోగొట్టును మరియు మీకు హాయి నవోత్సాహములను కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత!
సారిడన్
'రోష్'
భరించ లేని గాఢత వలన తల నొప్పి
ఎక్కువగా పని చేయుట లేక మామూలు అలసట వలన తల నొప్పి
అసౌఖ్యము కలిగి బాధగా వుండే రోజులలో తల నొప్పి
ఎండ, వేడి వలన తల నొప్పి
ముక్కు దిబ్బడ వేయుట లేక విపరీతంగా రొంప పట్టుట వలన తల నొప్పి
కళ్ల భారము లేక ఎక్కువగా చదువుట వలన తల నొప్పి.

లేను' అన్నాడు.

'సారీ, నేనాపనిచేయను. పడుకోండి' బలవంతాన పడుకోబెట్టి దుప్పటికప్పింది.

రాజశేఖరం నిరాశగా ఆమె నిష్క్రమణని చూశాడు.

అతని గొంతు భరించలేని దాహంతో అర్చుకుపోయింది. మనసులో కోపం, విసుగు పెనవేసుకుపోయినాయి.

* * *

రాత్రి!

తాగినవాడిలా తూలుతూ వచ్చింది. పగలు మెల్లగా కళ్ళు మూసుకుంది. రాజశేఖరం చాలసేపు మథనపడ్డాడు. వ్యథతో అతని హృదయం మూలిగింది. తరువాత ఎన్ని సార్లు సిస్టర్ వచ్చినా ఆశతో చూసే వాడు. కాని అవేవీ గమనించకుండా తన పని తాను చేసుకుపోయేది.

హాస్పటల్ అంతా నిశ్శబ్దంగావుంది. రోగులందరూ నిద్ర కుపక్రమించారు. అతనికి నిద్రపట్టటంలేదు. అతని చేతులు ఖాళీగ్లాసుని తడుముతున్నాయి.

ఈ జీవితం విసుగుపుడుతున్నది. కృష్ణవేణితో చెప్పి ఇంటికి వెళ్ళిపోవాలి. అక్కడ తనకు స్వేచ్ఛ.

రాజశేఖరం బరువుగా ఒత్తిగిలాడు. ఎదురుగా స్టూల్‌మీద మిల మిల మెరుస్తూ చిన్న విస్కీ సీసా.

తన కళ్ళను తనే నమ్మలేకపోయాడు. ఒక్క ఉదుటన లేచి కూర్చున్నాడు నిజమా?

'అబ్బ! ఎన్నాళ్ళకు—ఆనందం! హృదయమంతటా వ్యాపించింది. అతని గుండె దడ దడలాడింది. ఈ ఆనందం ఎక్కడో వున్న మృత్యువును మేల్కొలుపుతుందేమో? ఆవేశంతో, ఆనందంతో, ఆత్రంతో చప్పున దాన్ని తీసుకున్నాడు.

ఇదే — ఇదే తన అమృతకలశం.

సిస్టర్ ఎంత మంచిది. ముందు తనని ఏడిపించటానికి తీసుకురానంది. ఎవరూ చూడకుండా తెచ్చింది. అతను ఆప్యాయంగా సీసాని ముద్దు పెట్టుకున్నాడు. ఇక్కడ సోడాలు, జీడిపప్పులు, ఐస్‌ముక్కలు అడిగితే గొడవ అవుతుంది. అసలు అడిగే వోపిక, ఆగే వోర్పు సహనం లేవు. సీలు తీసేసి బాటిల్ ఎత్తుకుని గడ గడ తాగాడు. ప్రాణం కుదుటబడ్డట్లయింది.

ఎంత కష్టం. ఇది సంపాదించటం?

అమృత కలశం

జాగ్రత్తగా వాడుకోవాలి. ఎన్నాళ్ళకు డిశ్చార్జి చేస్తాడో ఈ పాడు డాక్టరు.

ఆపుకోలేని తృష్ణతో మరికొంచెం తాగాడు.

'ఏమిటిది? మైగాడ్—'

అప్పుడే వచ్చిన సిస్టర్ నోట మాటరాక నిలబడిపోయింది.

రాజశేఖరం కృతజ్ఞత వెల్లివిరుస్తున్న నేత్రాలతో ఆమె వంక చూశాడు.

'థాంక్స్ సిస్టర్. నీ మేలు ఈ జన్మలో మరిచిపోను. నీకిచ్చేందుకు నా దగ్గర ఇంకేమి లేదు. నేను ఒట్టివాడిగా మిగిలిపోయాను.'

సిస్టర్ చప్పున ముందుకు వచ్చి దాన్ని లాక్కుబోయింది.

'అదేమిటి సిస్టర్, నువ్వేగా తెచ్చి ఇచ్చావు. ఇంకొంచెం తాగనీ, ఇప్పుడు నీ మాట ప్రకారం అర ఔన్సే తాగాను.'

'అదేమిటి? నేను తెచ్చి ఇచ్చానా?' అంది తీవ్రంగా.

'మరింకెవరిస్తారు? నా ప్రాణం నిలబడిందంటే దీనివల్లనే.'

'ముందిలా ఇవ్వండి.'

రాజశేఖరం చిన్నపిల్లాడిలా దాన్ని దాచుకున్నాడు.

'నా ప్రాణాలు ఇందులో ఉన్నాయి సిస్టర్. నువ్వు తీసుకుపోతే పోతయి.'

ఆమెకేం చేయటానికి తోచలేదు.

'ఉండండి, డాక్టర్‌గారికి ఫోన్ చేసి వస్తాను.'

ఆమె కంగారుగా పరుగెత్తబోయింది.

'వద్దు సిస్టర్, నేనే తెచ్చిపెట్టాను.'

ఈ కంఠస్వరం తీక్షణంగావుంది. సిస్టర్ నివ్వెరపోయింది. అతను ఉలిక్కిపడ్డాడు. అప్రయత్నంగా ఇద్దరి చూపులు అక్కడ నిలబడివున్న కృష్ణవేణిమీద పడినయి.

'వెళ్ళు సిస్టర్. ఇది మా ఇద్దరిమధ్య వున్న రహస్యం. నీమీదకేం రాదు.'

ఆమె మాటలు తడిసినయి.

సిస్టర్‌కేం పాలుపోలేదు. ఆమెకు అయోమయంగా వుంది.

కృష్ణవేణి కేసి చూసి 'డాక్టర్‌గారికి ఫోన్‌చేయాలి. ఇక్కడ ఇలాంటివి పనికిరావు.' అని వెళ్ళిపోయింది.

రాజశేఖరం తేరుకున్నాడు.

'ఎలావుంది? బాగుందా? ఆడదాన్ని నాకు ఏదిమంచిదో తెలీదు. తోచింది తెచ్చాను.'

అతని గుండె నెవరో మెలిపెట్టినట్లయింది.

అతని మనసుకు ముల్లుగుచ్చుకుంది.

'కృ—ష్ణ' అన్నాడు.

వేదనతో అతని గుండె పూడుకుపోయింది.

ఆమె పలకలేదు.

'నువ్వే తెచ్చావా?' అన్నాడు హీన స్వరంతో.

'అవును.'

'ని—జం—గా—నా ?'

ఆమె నిట్టూర్చింది.

'సత్యాన్ని అసత్యంగా చెప్పే నేర్పు నాకులేదు.'

'అంటే, నామీద నీకు ప్రేమలేదా ?'

విచిత్రమైన ప్రశ్న.

'అలా ఎందుకనుకుంటూరు ?' -

'కాదు కృష్ణా. ఒక రహస్యం చెబుతున్నాను. నేనిన్నాళ్ళు ఎలా బతికానో తెలుసా? నేను చరిత్ర హీనుడ్నయినా, నా బతుకులో నా అంతట నేను విషాదం నింపుకున్నా, నన్ను ఎటువంటి స్థితిలోను ప్రేమించగల స్త్రీవుందనే ధైర్యంతో బతికాను. కృష్ణా.'

ఆమె ఏడుపు నాపుకోలేకపోయింది.

'నేనేమైనా భరిస్తాను. కాని నువ్వు నా చెడు కోరుకుంటేమాత్రం భరించలేను.'

ఆమె దుఃఖంతో అతని పాదాలమీద పడింది.

'చెప్పు కృష్ణా' అన్నాడతను గాద్గదికంగా.

'మిమ్మల్ని అమితంగా ప్రేమిస్తున్నాను' అంది.

ఆమె స్వరం వణుకుతున్నది.

అతను సజలనేత్రాలను ఆమె వంక తిప్పాడు.

'అందుకే, మనసు రాయి చేసుకుని తెచ్చాను' అంది.

'నేను మళ్ళీ తాగితే ఏం జరుగుతుందో తెలుసా ?'

'తెలుసు. తెలిసే సిద్ధపడ్డాను.'

'కృష్ణా!'

మీరు 1939 సం ముందుగా జన్మించిన వారైతే యీ అడ్వర్టయిజుమెంటును పూర్తిగా చదవండి




30 ఏళ్లకు పైబడిన వారిలో 10 మందిలో 9 మందికి కేశములు వూడి పోతాయి...కాని వారికి తెలియదు.


మీరు ఆ 9 మందిలో ఒకరైతే, ఈరోజే శుద్ధ సిల్వ్రిక్రిన్ వాడుట ప్రారంభించండి.

మీ జుట్టును గట్టిగా దువ్వుకోండి. మీ దువ్వెన్నలోకి జుట్టు వస్తే, మీ జుట్టు వూడిపోతోందన్న మాట. ఈ రోజే శుద్ధ సిల్వ్రిక్రిన్ వాడుట ప్రారంభించండి.

శుద్ధ సిల్వ్రిక్రిన్ జుట్టు రాలుటను అపుతుందని ఋజువు ఆరోగ్యకరమైన కేశములకు, కావలసిన 17 ఎమినో-ఎసిడ్స్ యొక్క పోటీలేని కలయికయే శుద్ధ సిల్వ్రిక్రిన్. అది కేశ మూలములలోనికి లోతుగా త్వరగా చొచ్చుకొని పోతుందని ఒక నోబెల్ బహుమాన సిద్ధాంతము ఋజువు చరుస్తోంది. అల్లాగ చేయుటవలన, శుద్ధ సిల్వ్రిక్రిన్ ప్రకృతి సిద్ధంగా మీ కేశ పోషణావసరములలోని లోపములను పూరించును. శుద్ధ సిల్వ్రిక్రిన్ నిరంతరము వాడుట వలన, అది జుట్టును బలపరచి ఆరోగ్యవంతమైన జుట్టు పెరుగుటకు తోడ్పడును.



సిల్వ్రిక్రిన్ ఎలా పని చేస్తుంది?



1. ఒక శుద్ధ సిల్వ్రిక్రిన్ బొట్టు పెద్దదిగా చేసి చూపబడింది. సిల్వ్రిక్రిన్ శరీరము నుండి పుట్టు ప్రకృతి సిద్ధమైన తల నూనెను పూరించి 17 ఎమినో—ఏసిడ్ల పోటీలేని కలయిక.

2. ఎమినో—ఏసిడ్లు, జుట్టుయొక్క ప్రకృతి సిద్ధమైన పోషక పదార్థముల లోపము జుట్టు వూడుటకు, అనారోగ్యకరమైన జుట్టునకు కారణము. ఈ లోపములను సరిచేయనంత వరకు జుట్టు వూడుతూనే వుంటుంది.

3. నోబెల్ బహుమతిని పొందే పరిశోధనా పద్ధతి శుద్ధ సిల్వ్రిక్రిన్ కేశ మూలములలోకి చొచ్చుకొని పోయి, లోపించిన సహజ పోషణ పదార్థముల నందించి, జుట్టుకి తిరిగి ఆరోగ్యమును చేకూర్చుతుంది అని ఋజువు చేసినది.

అత్యుత్తమమైన ఫలితములకు నియమానుసారంగా వాడకము!

శుద్ధ సిల్వ్రిక్రిన్ సరిగా పనిచేయుటకు, అధమం ఆరు నెలలు, నియమానుసారము వాడబడవలెను. నియమానుసారముగా వాడకపోయినట్లయితే పనిచేయదు. ప్రతి రోజు కొన్ని చుక్కల సిల్వ్రిక్రిన్‌ను రోజుకు రెండుసార్లు మర్దనాచెయ్యండి. మీ జుట్టు ఆరోగ్యకరమైన స్థితిని పొందే వరకు ఈ విధంగా చెయ్యండి. దాని తరువాత, ఏళ్లు తరబడి మీ జుట్టు ఆరోగ్యంగా, దృఢంగా వుండుటకు, మీరు జుట్టును బాగా దువ్వుకోవలసి వస్తుంది.

సిల్వ్రిక్రిన్

సహజ సిద్ధమైన కేశ పోషణ పదార్థము

శివమ్‌వారి విశిష్టమైన తయారీ

mcm/s/4 tt

'మీ అన్వేషణలో అర్థంలేదు. మీ తృప్తిలో ఒక మూలగా అసంతృప్తి వుంది. కాని బాధతో జీవించేకన్న ఆనందంతో మరణించటం మంచిదని అంటారు మీరు. మీ ఆనందం—జీవితాన్ని పిండుకుని తాగిన ఆనందం—ఏమిటి? ఇదే—ఏది ఏమయినా, ఏం జరిగినా, మీ ఆనందమే నా ఆదర్శం. నా లక్ష్యం. నా ధ్యేయం. నా బ్రతుకు. అందుకే—'

రాజశేఖరం కళ్ళు వర్షించినయి.

'కాని దీనివలన నీకు అపజయం తప్ప లభించేదేమిటి?'

'కాదనను. దాన్ని అనుభవిస్తాను.'

అతని మూగవేదనకి ప్రతిరూపంలా వుంది ఆమె. సుఖదుఃఖాల సరిహద్దు గీతలా వుంది.

అతని హృదయంలో అగ్నిపర్వతం బద్దలైంది.

ఆమె అంది.

'చూడండి, ప్రారబ్ధమైన కర్మని ఎవరూ తప్పించలేరు. కాని జ్ఞాన దరిద్రుడ్ని ఎవరూ క్షమించలేరు. మనిషి, వ్యక్తిగా నష్టపోకూడదు. అప్పుడు చరిత్ర మిమ్మల్ని వదిలిపెట్టదు. జీవితమంటే నిత్య సత్యాన్వేషణ. అంతేగాని దేవుడిచ్చిన ఖాళీని పూర్తి చేయటంకాదు.'

అతని మనస్సుకు తేలు కుట్టినట్లయింది. ఆమె మాటలు గదిలో జాలిగా ధ్వనించినయి.

'మీ ఆనందంలో సత్యంలేదు. సౌందర్యము లేదు. అందుకే మీ జీవితం బోర్లపడింది. జీవితాన్ని ఊహించటం ఒక ఎత్తు, దాన్ని అనుభవించటం మరొక ఎత్తు.'

అతను తీవ్రమైన ఆవేదనతో ఊగిపోయాడు. ఏదో స్మృతి అగ్నికణాల్లాంటి పెదవులతో అతని మనస్సును చుంబించింది. అతని మనస్సు భగ్గున మండింది.

'కాని కృష్ణా నేను ఏదో వెలితితో చచ్చిపోతాను. నీ చేతిమీదుగా నువ్వే ఇచ్చిన ఈ విషం త్రాగి ఇక బ్రతుకుతానను కోను.'

ఆమె గుండె చెరువయింది.

'నీ ఎదుట పడటానికి ఇదే భయం. నువ్వెక్కడ నన్ను ప్రేమించావోనని. నీ ప్రేమని సందేహించలేదు. కాని అది

అపూర్వ కలశం

అబద్ధమని ఇప్పుడు తెలిసింది. ఈ ఆఖరి క్షణంలో నాకీ నిజాన్ని ఎందుకు తెలిసేటట్లు చేశావు కృష్ణా?' అన్నాడు.

ఆమె నీరసంగా అంది.

'నేను స్త్రీని. యుగయుగాలుగా సహనానికి, త్యాగానికి ప్రతీకగా బ్రతికాను. ఆ స్త్రీత్వమే నాచేత ఈ పని చేయించింది. భర్త కోరగానే తనంత తానుగా అతన్ని మరొక స్త్రీ వద్దకు తీసుకెళ్ళింది సుమతి. వారి ఆదర్శమే నాలోను ఉంది. చెప్పండి. సుమతి చేసింది పాపమా? నేను అదే చేశాను.'

అతని గుండెలో గాఢాంధకారం నిండింది.

'అది కథ. ఇది యదార్థం.'

'కావచ్చు. కాని మీరు ఈ ఆనందం కోసరం నీతిని త్యాగం చేశారు. నేను మీ ఆనందం కోసం, నా ప్రాణాలను బిగబట్టుకుని మిమ్మల్ని త్యాగం చేస్తున్నాను.' అంది రుద్ధకంఠంతో.

'నేను బ్రతకనని తెలిసీ—'

అర్థోక్తిలో ఆగిపోయాడు.

'అది నా దురదృష్టమనుకుంటాను.' అన్నది దిగులుగా.

'అంటే నేను చనిపోవాలని కోరుకుంటున్నావా?'

'ఏ స్త్రీ అలా కోరుకుంటుంది?'

'సూటిగా చెప్పు.'

'నేను వ్యాఖ్యానం చేయలేను.' అంది వ్యథతో.

'నా హృదయం భరించలేదీ సత్యాన్ని.'

ఆమె నిట్టూర్చింది. చాలా రోజుల తరువాత ఆమె హృదయం విప్పి మాట్లాడింది.

'ఆనందం సంపాదించుకోటం తప్పు కాదు. కాని అంతమాత్రంచేత మన సరిహద్దు గీతలు దాటిపోకూడదు. మనిషి అసత్యాన్ని నమ్మి ఏమీ సాధించలేడు.'

'మరి నువ్వు సాధించిందేమిటి?'

'లోకం దృష్టిలో అది పాపం కావచ్చు కాని ఆత్మ సంతృప్తికోసరం చేశాను.'

అతనిముఖం జేవురించింది.

'త్రాగకపోతే బ్రతకలేరు మీరు. పిస్టర్‌ని బ్రతిమాలారు. ప్రయోజనం లేకపోయింది.

మీ అంతటమీరుగా మృత్యువును సమీపిస్తున్నారు. అటువంటప్పుడు, ఒక జీవి అసంతృప్తితో అశాంతితో బాధతో కన్ను మూసేకన్నా తృప్తితో కన్నుమూస్తే చాలనే భావంతోనే చేశాను. మీరు త్రాగకుండా ఉండలేరు. త్రాగినా ఫలితమంతే. నా నిర్ణయం తప్పే అయితే దేవుడికి నేను సంజాయిషి ఇచ్చుకుంటాను.'

అతను అశాంతిగా తలతిప్పాడు.

'కనీసం అమ్మముఖం చూసయినా—'

ఆమె పిచ్చిగా నవ్వింది.

'కాని మీరు ఏం సుఖపెట్టారు? ఈనాటి వరకు ఆవిడ కన్నీరుకార్చని క్షణంలేదు. పరోక్షంగా ఆమెని హింసించారు.'

అతను సూటిగా ఆమె వంకచూశాడు. ఆమె అంది.

'నేను మీపట్ల చేసింది పాపమే, నరకానికి పోవటానికి సిద్ధంగా వున్నాను. కాని మీరు మాపట్ల చూపవలసిన కనీస ధర్మాన్ని కూడా విస్మరించారు.'

అతని మనస్సులో కదలిక ప్రారంభమైంది. నిద్రాణమై వున్న అనంత జాగృతి ఒక్కసారి మెల్లగా కళ్ళు తెరుచుకుంది. జీవితం ఒక అసంపూర్ణ చిత్రంలా కనిపించింది.

అతను కోపం పట్టలేక పోయాడు.

'నువ్వు పతివ్రత వేనా?'

ఆమె నిట్టూర్చింది. బాధతో ఆమె ముఖం నల్లబడింది. కేశాలు చెదిరి పోయినయి.

'అంటే భర్త ఏంచేసినా నోరు మూసుకుని కూర్చోటమేనా పతివ్రత యొక్క ధర్మం? కాలం మారింది. పతివ్రతయొక్క నిర్వచనము మారింది.'

అతని మనస్సు హోమగుండమై పోయింది.

బాటిల్‌ను చూస్తున్న కొద్దీ కసి ఎక్కువై పోతున్నది.

'ఛీ, దుర్మార్గురాలా నువ్వు చనిపోమన్నా నేను పోను.' అన్నాడు పళ్ళు పటపట కొరుకుతూ, కోపంతో బాటిల్‌ను తీసి విసిరి నేలకేసి కొట్టాడు. సీసా ఒక్క అరుపుఅరిచి బద్దలై పోయింది.

ఒక్కక్షణం——

ఆమెకు స్పృహ తప్పినట్లయింది.

ఆమె నుదుటికి సీసాతగిలి రక్తం చిమ్మింది. అతను వొంగిచూశాడు!

సీసా ముక్కలు ముక్కలైంది. దానిలోని నీళ్లు జల జల బయటకు వచ్చినాయి. సీసాముక్కలతో పాటు అతని మనస్సు చెదిరిపోయింది. అతనిగుండె

ఒక్కక్షణం ఆగి తిరిగి కొట్టుకోవటం మొదలైంది.

'నీ—ళ్లా?' అన్నాడు దిగ్భ్రాంతితో నమ్మలేక భార్యవంక చూశాడు. కృష్ణవేణి బిగబట్టిన కన్నీళ్లు కట్టలు తెంచు కున్నాయి.

'అ—వు—ను—నా—క—న్నీ—ళ్ళు—'

అతనిముఖం ఆ నీళ్ళలో లీలగా ప్రతి బింబించింది. అతనికళ్లు బైర్లు కమ్మినాయి. అతని తల తిరిగి పోతున్నది. ఒక్కక్షణం—ప్రాణం ఎక్కడకో పోతున్నట్లే అనిపించింది.

ఏవిచిత్రమైన శక్తికి ఒకనాడు లొంగిపోయాడో ఆశక్తి ఈ సీసాతో పాటు బద్దలైంది. ఒక విచిత్రమైన అనుభవం బరువెక్కి పోతున్నది.

పాలిపోయిన అతనిముఖం కాంతిహీనంగా వుంది. భావాలు రాజుకుంటున్నాయి. లోలోపల, అంతరాంతరాలలో అజ్ఞానం హారతి కర్పూరంలా హరించుకు పోతున్నది. హృదయంలో భయంకర విప్లవం చెల రేగింది.

అతను కళ్లు మూసుకున్నాడు. కన్నీరు హృదయపు మూలలనుంచి ప్రవాహంగా కళ్లలోంచి బయటకు వచ్చింది.

అతని హృదయంలో దీపం వెలిగింది. సీసాపెంకులు హృదయానికి పట్టిన పొగను గీరుతున్నాయి.

చాలాసేపు నోటమాటరాక నీరసంతో నిరాశతో, నిస్పృహతో అలాగే ఉండి పోయాడు. కాని ఆ అవ్యక్తమైన మౌనంలో అతని ఆత్మ మరో కొత్త రూపం ధరించింది. అందులో ఇన్నాళ్లు సూక్ష్మంగా కనపించకుండా దాగిన రాజ శేఖరం క్రమ క్రమంగా పెద్దవాడై అతని జీవితంలో నిండిపోయాడు. అతని జీవితంలో సూర్యోదయం జరిగి నట్లయింది.

'కృష్ణా, నన్ను క్షమించు.'

ఏదో బరువు తొలగిపోయి తేలిగ్గా గాలి పీల్చాడు.

ఆమె ముఖంలోకి అంత దుఃఖంలోను వెలుగు వచ్చింది.

'నువ్వే గెలిచావు కృష్ణా. నాకుసిగ్గుగా వుంది. కాని ఇక దీన్ని ముట్టుకోనని నీ కన్నీళ్లమీద ప్రమాణం చేస్తున్నాను. నన్ను క్షమించగలవా?'

ఇన్నాళ్ళకి కృష్ణవేణి పెదవులమీద నవ్వు వెలిగింది.

చెప్పలేని ఆనందంతో అతని గుండెల్లో తల దాచుకుంది.

'నిజం.' అంది అంత దుఃఖాన్ని

నెం. 90: 14 క్లూలు (తెలుగు తర్జుమా)

(1) మనుష్యుడు తన స్వయం సిద్ధులకు/కానుకలకు అసమానుడు. ఇప్పటికిన్నీ తన్యయంగా తనకే సమస్యగా అయోమయంలో నిలిచియున్న ఆధునిక వ్యక్తికి అది విషాదకర విరుద్ధాభాసం.

(2) స్వయంగా తన అభిప్రాయంతో, ప్రపంచమందలి ఏ దేశమున్ను గంభీర రూపంతో ఆక్రమణ/దోషపూర్ణం కాదు. మరియు ఇతర జనుల అభిప్రాయంలో ఎవరికిన్ని జీవన లావణ్యత యుండదు.

(3) జన్మ/యవ్వనంకు స్పష్టంగా హద్దు తెలియదు.

(4) సభ్యత/సాక్షాత్కారం ఒక ప్రక్రియ, తయారైన వస్తువు కాదు.

(5) అపరాధిత్వం / క్రూరత్వం మానవులలో అప్పుడప్పుడు ఉద్భవించే ఒక జబ్బు.

(6) సమాజ విజ్ఞానాభివృద్ధివల్ల మానవజాతికి తమ ప్రౌఢతను పొందుటకు మరియు తమ స్వీయ సాంస్కృతిక / అంతిమ నియతిపట్ల ప్రవీణతను సిద్ధింప జేసుకొనే అవకాశం సమకూర్చ బడింది.

(7) జీవనం సంతోషప్రదం లేక ఘటనా రహితం/నిరాశాపూరం అయిన యెడల జనులు పరివర్తనకోసం ఏమీ భావమును కనపరచరు.

(8) జీవనమే మన రహస్యములను మనకు దీటపరచును మరియు దుర్భాగ్యవశాత్తు అట్లు చేసే ప్రక్రియలో జీవితం తరచుగా మనమానవతను /వ్యక్తి ప్రాముఖ్యతను అత్యధికమేరకు పతింపజేయుచున్నది.

(9) బవుద్ధిక / నైసర్గిక ప్రావీణ్యత వ్యక్తుల మధ్య గొప్ప యెత్తున బేదించుచుండును. కాని జాతి మరియు తెగ సంబంధమున సగటున నిష్కర్షగా ఎక్కువ మార్పు గోచరింపదు.

(10) యుద్ధానికి సిద్ధపడుటకోసం మరియు యుద్ధ భీతిపట్ల ఆధారిత సామాజిక వ్యవస్థ, అసలు యుద్ధం జరుగని జరిగే స్థితి లేనప్పుడు సహితం తానే స్వయం వ్యక్తిగత స్వతంత్రత/సురక్షతకు చాలా విధ్వంసకారి.

(11) వివాహం / ద్రవ్యం దాంతోపాటు అనేక సౌకర్యాలను గొనివస్తుంది. కాని వివిధ బాధ్యతలు కూడా గలవు.

(12) మనం స్వయం మన సాధనల/యంత్రగతులకు బానిసలమై పోయాము.

(13) నీతులు మనుష్యులు ఎల్లప్పుడు నిరపేక్షగా వుండి మరియు మార్పు జెందకపోతే అభివృద్ధి నెట్లు పొందును?

(14) నిజమైన క్రాంతి/విరామం మీ అంతఃశక్తిని పునర్జీవితపరచే అగ్రరూప సజంగ ప్రవృత్తి కాలం.

No: 90—14 CLUES

(1) Man is unequal to his own ACHIEVEMENTS/ENDOWMENTS—the tragic paradox of the modern man, who still remains an enigma to himself.

(2) No country in the world is, in its own opinion, seriously ACQUISITIVE/DEFECTIVE; and none in the opinion of other peoples, possesses the graces of life.

(3) BIRTH / YOUTH, apparently, knows no deadline.

(4) CIVILIZATION / REALIZATION is a process, not a product.

(5) CRIMINALITY/CRUELTY among men is an occasional disease.

(6) With the development of the social sciences, humanity is presented with the opportunity of attaining its adulthood, and of mastering its own CULTURAL/EVENTUAL destiny.

(7) If life is either satisfactory or EVENTLESS / HOPELESS, people will show no spirit to change

(8) It is living that makes us clear to ourselves and unfortunately, in the process of doing so, life often wears off a good deal of our HUMANITY/INDIVIDUALITY.

(9) INTELLECTUAL/NATURAL ability varies greatly among individuals, but racial and tribal averages have not been conclusively shown to differ much.

(10) A social order based on the preparation for, and fear of, war, even excluding the occurrence of war itself, is in itself highly destructive to individual LIBERTY/SECURITY.

(11) MARRIAGE/MONEY brings with it many privileges, but there are various obligations as well.

(12) We have become the slaves of our own MEANS/MECHANISMS.

(13) If MORALS/MORTALS were absolute and rigid for all time, how could they grow?

(14) A real REVOLUTION/VACATION is a period of intensety conscious activity which revivifies your inner fire.

(CLUES DUET: 1st 2 CLUES)

లిట్ క్విజ్ కొటేషనులన్నియు రచయితల రచనలనుండి గ్రహింపబడినవి. అవి వేనికవే పూర్తి అర్థము గలవి. ఒక్కొక్క క్లూకు మూడు పదములు అక్షరక్రమమున యేర్పాటుచేయబడినవి. మొదటి మూడు పదముల యొక్క అక్షర క్రమమున క్లూలన్నియు యేర్పాటుచేయబడినవి. లిట్‌క్విజ్ విశ్లేషియల్ సొల్యూషనుతో రచయితల పేర్లు, వారి రచనల పేర్లు ప్రకటించబడును.

అమృత కలశం

మరిచిపోయి.

'నిజం. ఇక నన్ను నువ్వే రక్షించు. కాని నా ఉద్యోగం లేదు. ఆస్తి లేదు...'

ఆమె అతని నోరు మూసింది.

'ఏం లేకపోయినా మీరు మీరుగా నాకు దక్కితే అంతే చాలు.' అంది అతని హృదయానికి మరింత గట్టిగా అంటుకుపోయింది. ఈ స్పర్శకి అతను పులకించిపోయాడు.

అతను ఆమె నలాగే పొదివి పట్టుకున్నాడు. ఆమె మాటలు అతనిగుండెలో ధ్వనిస్తున్నాయి.

'భగవంతుడు మనకిచ్చింది ఖాళీ పాత్ర. దానిలో అమృతాన్ని నింపినా, శూన్యాన్ని నింపినా మనమే బాధ్యులం.'

సీసా పగిలిన శబ్దం విని సిస్టర్, డాక్టరు పరుగెత్తుకు వచ్చారు. కానీ రాజశేఖరం, కృష్ణవేణి ఈ లోకంలో లేరు. అనంతంలో ఇద్దరూ ఒకటై పోయారు. అతనిలో జ్ఞానం జ్యోతిలా తిరిగి ప్రకాశించింది.

సిస్టర్ ముఖం ఎరుపెక్కింది. తలదించుకుని వెళ్ళిపోయింది.

డాక్టర్ శ్రీనివాస రంగారావు కూడా నవ్వుకుని 'విష్ యు గుడ్‌లక్' అని వెళ్ళిపోయాడు.

• • •

ఇంట్లో నిద్రరాని గోపాలకృష్ణుడు శాంతమ్మ ఒడిలో కూర్చుని వచ్చీ రాని మాటలతో దసరా పద్యం చదువుతున్నాడు.

దర సిమ్హాసనమై నబంబు గొడుగై
తదేవతల్ బుత్యులై
పరమా మాయము లెల్ల వందిగనమై
బమ్హాండ మాకారమై
సిరి బార్యామణియై విరించి కొడుకై
శ్రీగంగ సత్పుత్రియై
వరుసన్ నీ గన రాజసంబు నిజమై
వర్ధిల్లు నారాయణా!

(అయిపోయింది) ●

అంకితం :

శ్రీ పరమేశ్వరుని
పాద పద్మాలకు — అరుణ

లిట్ క్విజ్ నెం. 90 అధికార ఎంట్రీ ఫారము

మొత్తము బహుమతి. రు. 1,00,000/- ఆఖరు ముగింపు తేది 15-12-71 గురువారం

ADDRESS LITQUIZ No 90 ALANKAR BALARAM STREET, BOMBAY-7

గమనిక:— 1 ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. 2. ఒక కూపను మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి, 3. ఎంట్రీ రుసుము M. O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండి పొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. 4. I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 90 బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

	1	Re. 1	2	Re. 1	3	Re. 1	4	FREE
1	ACHIEVEME-	ENDOWMENTS	ACHIEVEME-	ENDOWMENTS	ACHIEVEME-	ENDOWMENTS	ACHIEVEME-	ENDOWMENTS
2	ACQUISITIVE	DEFECTIVE	ACQUISITIVE	DEFECTIVE	ACQUISITIVE	DEFECTIVE	ACQUISITIVE	DEFECTIVE
3	BIRTH	YOUTH	BIRTH	YOUTH	BIRTH	YOUTH	BIRTH	YOUTH
4	CIVILIZAT-	REALIZAT-	CIVILIZAT-	REALIZAT-	CIVILIZAT-	REALIZAT-	CIVILIZAT-	REALIZAT-
5	CRIMINAL-	CRUELTY	CRIMINAL-	CRUELTY	CRIMINAL-	CRUELTY	CRIMINAL-	CRUELTY
6	CULTURAL	EVENTUAL	CULTURAL	EVENTUAL	CULTURAL	EVENTUAL	CULTURAL	EVENTUAL
7	EVENTLESS	HOPELESS	EVENTLESS	HOPELESS	EVENTLESS	HOPELESS	EVENTLESS	HOPELESS
8	HUMANITY	INDIVIDUA-	HUMANITY	INDIVIDUA-	HUMANITY	INDIVIDUA-	HUMANITY	INDIVIDUA-
9	INTELLECT-	NATURAL	INTELLECT-	NATURAL	INTELLECT-	NATURAL	INTELLECT-	NATURAL
10	LIBERTY	SECURITY	LIBERTY	SECURITY	LIBERTY	SECURITY	LIBERTY	SECURITY
11	MARRIAGE	MONEY	MARRIAGE	MONEY	MARRIAGE	MONEY	MARRIAGE	MONEY
12	MEANS	MECHANISMS	MEANS	MECHANISMS	MEANS	MECHANISMS	MEANS	MECHANISMS
13	MORALS	MORTALS	MORALS	MORTALS	MORALS	MORTALS	MORALS	MORTALS
14	REVOLUTION	VACATION	REVOLUTION	VACATION	REVOLUTION	VACATION	REVOLUTION	VACATION

90	5	Re. 1	6	Re. 1	7	Re. 1	8	FREE
1	ACHIEVEME-	ENDOWMENTS	ACHIEVEME-	ENDOWMENTS	ACHIEVEME-	ENDOWMENTS	ACHIEVEME-	ENDOWMENTS
2	ACQUISITIVE	DEFECTIVE	ACQUISITIVE	DEFECTIVE	ACQUISITIVE	DEFECTIVE	ACQUISITIVE	DEFECTIVE
3	BIRTH	YOUTH	BIRTH	YOUTH	BIRTH	YOUTH	BIRTH	YOUTH
4	CIVILIZAT-	REALIZAT-	CIVILIZAT-	REALIZAT-	CIVILIZAT-	REALIZAT-	CIVILIZAT-	REALIZAT-
5	CRIMINAL-	CRUELTY	CRIMINAL-	CRUELTY	CRIMINAL-	CRUELTY	CRIMINAL-	CRUELTY
6	CULTURAL	EVENTUAL	CULTURAL	EVENTUAL	CULTURAL	EVENTUAL	CULTURAL	EVENTUAL
7	EVENTLESS	HOPELESS	EVENTLESS	HOPELESS	EVENTLESS	HOPELESS	EVENTLESS	HOPELESS
8	HUMANITY	INDIVIDUA-	HUMANITY	INDIVIDUA-	HUMANITY	INDIVIDUA-	HUMANITY	INDIVIDUA-
9	INTELLECT-	NATURAL	INTELLECT-	NATURAL	INTELLECT-	NATURAL	INTELLECT-	NATURAL
10	LIBERTY	SECURITY	LIBERTY	SECURITY	LIBERTY	SECURITY	LIBERTY	SECURITY
11	MARRIAGE	MONEY	MARRIAGE	MONEY	MARRIAGE	MONEY	MARRIAGE	MONEY
12	MEANS	MECHANISMS	MEANS	MECHANISMS	MEANS	MECHANISMS	MEANS	MECHANISMS
13	MORALS	MORTALS	MORALS	MORTALS	MORALS	MORTALS	MORALS	MORTALS
14	REVOLUTION	VACATION	REVOLUTION	VACATION	REVOLUTION	VACATION	REVOLUTION	VACATION

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/- ఈ పూర్తి ఎంట్రీ ఫారము (8 కూపనులకు) ఫీజు రు. 6/- M. O. రసీదు / I. P. O. / లిట్‌క్విక్ క్యాష్ రశీదు ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం.......................

నెం. 91 ఫారములు పొందుటకై దీనిని పూర్తిచేయండి.

FULL NAME ....

....

ADDRESS ....

....

....

POST .... DIST.. ....

90 (ASVP)

IN ENGLISH BLOCK LETTERS

FULL NAME ....

....

ADDRESS ....

....

....

POST ....DIST....................

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

4 వ కూపను ఉచితము

గమనిక:— ఇవన్నియు కొటేషనులు. వీనికి రచయిత వాడిన పదములే సరియైన జవాబులు. అఫిషియల్ సొల్యూషన్ తేది 19-12-71 గల సండే స్టాండర్డ్ సిటీ ఎడిషన్ (కడపటి పేజీ) నందున్ను, బహుమతుల పట్టీ లిట్‌క్విజ వీక్లీ అడ్వాన్సు 26-12-71 యందును, పూర్తిగా కుదింపబడి తేదీ 2-1-72 సండే స్టాండర్డ్ నందును ప్రకటింప బడగలదు. 30 పైసలు పంపి 3 భాషలలో అనగా తమిళము, తెలుగు కన్నడ భాషలందుగల తర్జుమాలను పొందండి.

క్రాస్-డ్యూయెట్ రు. 20000

కానీ, అది పూర్తిగా, పునాదులతోసహా కూలిపోయింది.

వేణు పిరికితనమే ఇందుకు కారణం.

అయితే, తన జీవితం అప్పుడే సమాప్తమవుతుందా? తనలోని కోరికలకు, ఆశలకు సమాధి కట్టవలసిందేనా? ఉహు ...

క్రొత్త సౌధం నిర్మించాలన్న ఆశ ఉంది. దానికి కావలసిన శక్తి ఉంది. కోరిక ఉంది.

ఫలితంగా మనోలోకంలో, మరో సరిక్రొత్త సౌధరాజం వెలసింది. అమ్మానాన్నల మాటవిని పెళ్ళి చూపులకు కూర్చుంది.

రెండు మూడు సంబంధాలు వచ్చినా కుదరలేదు.

చివరకు పెదనాన్న తెచ్చిన ప్రకాశం గారి సంబంధం కుదిరింది.

భవిష్యత్తనే బంగారు కొలనులో ఆశల కలువల రేకులు అందంగా విచ్చుకున్నాయి.

సుందర స్వప్నాల రాయంచలు విలాసంగా సరసులో తిరిగాయి. కోరికల అలలు సుతారంగా ఊగాయి.

మానవత్వంపుమీది నమ్మకం పున్నమి వెన్నెలై తన పెళ్ళిపందిరిని శోభాయమానంగా అలరించగా పెళ్ళిపీటల మీద కూర్చుంది.

పెళ్ళిజరిగి దగ్గర దగ్గర సంవత్సరం కావొస్తుంది.

కాని ఇంతలోనే ఈ వైవాహిక జీవితం కూడా సమాప్తం కాబోతుంది!

కన్నీరు తుడుచుకుని గాఢంగా నిశ్వసించింది.

ఆ క్షణానే ప్రకాశం గదిలో అడుగు పెట్టాడు.

ఆమె ముఖంలోకి అసహనంగా చూస్తూ 'ఏం? ఆఫోటో, ఉత్తరమూ తమరివేనా?' అన్నాడు.

అరవింద ముఖం మరి కాస్త క్రిందకు వంచుకుంది. కళ్ళనుండి నీరు జలజల రాలింది.

'**పాపం!** అతణ్ణి ప్రేమించి, నాతో సంసారం చేయవలసి వచ్చినందుకు విచారంగా ఉందా?' అసహ్యంగా ఆమె ముఖంలోకి చూస్తూ అన్నాడు.

అశ్రునయనాలతో అతని వేపు చూస్తూ, ది: 'క్షమించండి! ఒకప్పుడు అతణ్ణి

ఈ సమరం సాగిస్తాను

(38 వ పేజీ తరువాయి)

ప్రేమించిన మాట నిజమే! అతను పిరికివాడు. నేనూ పిరికి దాన్నయి ఉంటే, ఆత్మహత్య చేసుకుని ఉందును...'

ప్రకాశం క్రూరంగా నవ్వుతూ, ఆమె మాటలకు అడ్డువెళ్ళి అన్నాడు.

'ఆ పని ఇప్పుడు చేయవచ్చు!'

కన్నీరు తుడుచుకుని, అతని ముఖంలోకి చూస్తూ, విషాదంగా, బరువుగా నవ్వుతూ అంది:

'ఉహూఁ ... నేను చాలా మొండిదాన్ని! జీవితంమీద ఇంకా ఆశ ఉంది. మానవుని మంచితనం మీద నమ్మకం ఉంది. ఈ జీవన సమరంలో పోరాడేందుకు ఇంకా చాలా శక్తి ఉంది! అప్పుడే ఈ జీవితానికి మంగళ హారతి పట్టదలచుకోలేదు'

'అయితే, ఇంకెవడో నాలాంటి తల మాసిన వాడికి వల వేయబోతున్నావన్న మాట!' అన్నాడు హేళనగా, కటువుగా.

ఆమె హృదయంలో ఉవ్వెత్తున బాధ కెరటాలు లేచాయి. బాధనంతా అణచుకుని అంది 'ప్రేమా, పెళ్ళి ఈ రెండూ ముగిసాయి. జీవితంలో, ఈ రెంటికీ ఎక్కువ ప్రాముఖ్యత ఉన్నమాట వాస్తవమే. కానీ, ఇదే జీవితం కాదుగా?'

'అవును పెళ్ళయిందనిపించుకుంటే ఇంకా బాగా స్వేచ్ఛా విహారం చేయవచ్చు!' వ్యంగ్యంగా అన్నాడు. అతని ముఖంలో అసహ్యం కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. అది గమనించిన అరవింద మూగగా రోదించింది.

'మీరు పొరబడుతున్నారు. పి. యూ. సీ వరకూ చదువుకున్నాను గౌరవంగా నా పొట్ట నేను పోషించుకోగలను. ఇంతవరకూ నా కొరకు నేను జీవించాను ఇక మీదట చిన్న పిల్లల జీవితాలను తీర్చి దిద్దేందుకు నాశేష జీవితాన్ని వినియోగిస్తాను' అంది తిప్పి కంఠంతో

'ఎంత ఉన్నతమైన ఆదర్శం! అలాగే చేయండి, అరవిందాదేవిగారూ!' అరవింద తలెత్తి భర్త ముఖంలోకి కొద్ది క్షణాల పాటు చూసి, చూపులు వాల్చుకుంది. ఉద్రేకానికి పూర్తిగా లోనయిన అతని మనసులో వివేచనకు స్థానంలేదని తెలుసుకున్న ఆమె ప్రస్తుతానికి మౌనం అన్ని విధాలా శ్రేయస్సనుకుంది.

నిలుచోలేక క్రింద కూలబడి, గోడకు జార్లబడింది.

కోపంతో వణకిపోతూ **అక్కడే కుర్చీలో** కూర్చున్నాడు ప్రకాశం.

ఐదు నిముషాలు బరువుగా జరిగిపోయాయి.

'వేణు మీకు తెలుసా?' అంది ఆ ఉత్తరమూ, ఫోటో ఎలా వచ్చాయో తెలుసుకోవాలన్న కుతుహలంతో.

'హోహో! ఇవి నాచేతికెలా వచ్చాయని సందేహంగా ఉందా? తీర్చవలసిన సందేహమే! వేణు మాకు దూరపు బంధువు. పెండ్లిలో కలుసుకున్నాము. తిరుపతి రమ్మని పట్టుబట్టాడు. వెళ్ళాను. ఆ మధ్యాహ్నం ఏంతోచక వాడిలైబ్రరీకెళ్ళి వాడు ఉందనిచెప్పిన ఒక ఇంగ్లీషు నవలకొరకు వెదకసాగాను. వో పుస్తకంలో నుండి ఈఫోటో, ఈ ఉత్తరమూ జారి పడ్డాయి. ఫోటో చూసాను. ఉత్తరం చదివాను. విషయమంతా అర్థమైంది. రెండూజేబులో పెట్టుకున్నాను. వాడినేమీ ప్రశ్నించలేదు. కానీ, వాడివిషయం నేను వినిఉన్నాను. నైతిక విలువలు లేనివాడు! ఇక మనిద్దరికీ కుదరదు. ఉదయాన్నే ప్రయాణానికి సిద్ధంగా ఉండు' అని అక్కడనుండి లేచి వెళ్ళిపోయాడు.

శిలా ప్రతిమలా **ఉండిపోయింది** అరవింద.

ఆరాత్రి ఇద్దరూ పస్తే ఉన్నారు.

ఉదయాన ఆరుగంటలకు నిద్రలేచిన ప్రకాశం, మరో అరగంటకు కానీ, ఇల్లంతా చాలా నిశ్శబ్దంగా ఉన్నట్లు గమనించలేదు. లేచి అరవిందకొరకు చూచాడు.

ఇంట్లో, పెరట్లో ఎక్కడా ఆమె కనిపించలేదు.

పది నిముషాల తర్వాత హాల్లో టేబిలుమీద పేపర్‌వెయిట్ క్రింద రెపరెపలాడుతూ, అరవింద వ్రాసిపెట్టిన ఉత్తరం కనిపించింది.

'చచ్చిందా ఏమిటి?' అనుకుంటూ, ఆత్రంగా జాబుతీసి చదివాడు.

ఈ సమరం సాగిస్తాను

శ్రీ వారికి,

నేను చెప్పాలనుకున్న విషయాలన్నీ మీ ముఖంచూస్తూ చెప్పలేక ఈ ఉత్తరం వ్రాసిపెట్టి పోతున్నాను.

ఆత్మహత్య చేసుకోమని సలహా ఇచ్చారు. కానీ అంత పిరికితనం నాలోలేదు- లేదా, అంత ధైర్యం నాకులేదు.

'అసలు ఆత్మహత్య నే నెందుకు చేసుకోవాలి?' అని మిమ్మల్ని ఎదురు తిరిగి ప్రశ్నిస్తే మీరేం సమాధానం చెప్తారు. నేనుచేసిన తప్పేమిటో దయచేసి చెప్తారా?

అందరిలాగే నేనూ ప్రేమించాను కానీ, నా ప్రేమ ఫలించలేదు. ప్రేమించిన ఆ గొప్పపురుషుడు చాలా పిరికివాడు! పిరికితనమంటే ఏరూపంలో ఉన్నాసరే, నాకు చెప్పలేనంత రోత! బహుశా, ఈ కారణం వల్లనే నేను మొండిగా బ్రతుకుతున్నా నేమో? ఒక వ్యక్తిని ప్రేమించి మరో వ్యక్తితో కాపరం చేయడం నేనుచేసిన మరో తప్పుగా మీరు భావిస్తున్నారు కదూ?

ప్రేమించి విఫలమొందిన ప్రతి కన్య ఆత్మహత్య చేసుకోవడమో, లేదా, ఆ ప్రియుని నామం స్మరిస్తూ సజీవసమాధి కావడమో గొప్పతనమే కాని, అంతటి గొప్పతనం అందరిలోనూ ఉండదు. ముఖ్యంగా నాలాంటి సామాన్యులకు జీవ వాహినిలో కొట్టుకు పోవడమే తెలుసు.

మరో విషయం మీరు బాగా గుర్తుంచుకోవలసింది —'లవ్ ఈజు కండిషన్డ్ బై లవ్' అన్న ఆర్యోక్తి. ఇది నూటికినూరు పాళ్ళు నిజం. నేనంటే లెక్కలేని వ్యక్తిని, నన్ను ప్రేమించని వ్యక్తిని ఎల్లకాలం నేను ప్రేమించలేను. చిన్న బిడ్డ సైతం ప్రేమిస్తేనే తిరిగి తన ప్రేమ నందిస్తుంది. కసరికొడ్తే దూరంగా పోతుంది. ఇది మానవ ప్రకృతి.


మిమ్మల్ని పెళ్ళి చేసుకున్నాను. గౌరవిస్తున్నాను. మనసారా అభిమానిస్తున్నాను. మీరెంతో ఆదరంగా ప్రేమగా నన్ను చూస్తుంటే వాటికి ప్రతిస్పందించని రాతి మనసుకాదు నాది. ప్రేమాదరణలనే బీజాలు ఊరకేపోవు. అది ఎదుట వారి హృదయోద్యానంలో మొలకెత్తి, చిగురించి, పుష్పిస్తాయి. ఇది ప్రకృతి సత్యం.

వేణుకు నాకు మధ్యనున్న సంబంధం గురించి మీకు చాలా అనుమానాలున్నాయి. మీ ఉద్దేశాలను నేను మార్చలేను, కానీ, ఒక నిర్ణయానికి వచ్చేముందు బాగా ఆలోచించమని మిమ్మల్ని మరీమరీ ప్రార్థిస్తున్నాను. ఈ తప్పే మీరు చేసినట్లయితే ఇది తప్పనిపించుకుంటుందా?

ప్రస్తుతం నీరజ దగ్గరకు వెళ్తున్నాను. తను కాళహస్తిలో టీచర్‌గా పని చేస్తుంది. నా కాళ్ళమీద నేను నిలుచుకునే వరకు తన సహాయం తీసుకోకతప్పదు. నా సంసారాన్ని నా చేతులతో కూల్చదోసుకునేటంతటి అవివేకిని కాను. నా తప్పేమీ లేదని మీకనిపిస్తే, తిరిగి వచ్చేందుకు నాకెలాంటి అభ్యంతరమూలేదు. 'నేను స్వీకరించని పక్షంలో ఏం చేస్తుందో?' అన్న సందేహం మీకు కలగవచ్చు. ఈ జీవిత సమరాన్ని చివరి శ్వాస తీసుకున్నంత వరకు సాగిస్తాను.

ఉంటాను,
నా తప్పు లన్నింటినీ క్షమించమని
కోరుతూ —
అరవింద'

నాలుగుసార్లు చదివాడా ఉత్తరాన్ని. మనసంతా బరువుగా తయారైంది. గాఢంగా నిట్టూర్చి, వాలు కుర్చీలో కూర్చుని బరువుగా కళ్ళు మూసుకున్నాడు. చాలాసేపు ఆలోచించాక 'నేను త్వరపడ్డానా!' అన్న ప్రశ్న కలిగింది ప్రకాశానికి! ●



ఈ రోజు నుండి మన చింతపండు పేరు ఇన్‌స్టామ్. చింతపండు తన హోదా పెంచుకొంది. ఇది ఆధునిక శాస్త్ర పరిశోధన వల్ల సాధ్యపడింది. ఇన్‌స్టామ్ రూపంలో చింతపండు, చాలా చిక్కని గుజ్జుగా, తక్షణతయారీ చింత పండుగా అవుతుంది. ఇన్‌స్టామ్‌లో రసాయనములు గాని, రంగులుగానీ చేర్చబడ లేదు. పరిశుభ్రముగా శుద్ధి నొంది, అందమైన గాజు జాడీ లో మీ చేతికి వస్తుంది! బజారులో, అంగడిలో, మట్టి పేరుకొన్న బుట్టలతోను, క్రిమి కీటకాలతోనూ ఉన్న చింతపండుకి యిక పనిలేదు. ఇన్‌స్టామ్‌తో వంట ఎంతో రుచి– చిన్న చెంచాడు ఇన్‌స్టామ్‌తో ఎనిమిది మందికి సరిపడే వంట చేసుకోవచ్చు. ఇప్పుడు ఇన్‌స్టామ్‌కి మీ ఆధునిక గృహంలో చక్కని చోటు దొరికింది. సెన్‌ట్రల్ ఫుడ్ టెక్నొలాజికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారి పరిశోధనా ఫలితం ననుసరించి అతి పరిశుభ్రముగా ఉత్పత్తి చేయబడింది.

శ్రీ వెంకటేశ్వర ఫుడ్ ప్రాసెసింగ్ (ప్రై) లిమిటెడ్, ఎస్. పి. రోడ్, నిడదవోలు– ప. గోదావరి జిల్లా. ఆం. ప్ర.

ఆంధ్రప్రదేశ్ అన్ని చోట్ల లభించును.

దక్షిణ ఇండియాలో ప్రాతినిధ్యము లేని పట్టణాలకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

సినిమా

భానుమతి ప్రత్యేకత

సినిమారంగంలో భానుమతికి వున్న స్థానం మరెవ్వరికీ దొరకనిది, అర్జించలేనిది అనడమే వుచితం. ఆమె నటిగా ఎంత గొప్పదో, వ్యక్తిగా అంతకంటె అపున్న త్యాన్ని బడసినది అనే చెప్పాలి.

భానుమతి నటించిన ఏపాత్రనయినా పరిశీలించండి? సహజత్వం, సౌలభ్యం, నిండుదనం, జీవం ఆమె నటనలో కని పిస్తాయి. నటిగా మాత్రమేగాక మధురగాయ నిగా, రచయిత్రిగా, చక్కటి దర్శకురాలిగా, ఆదర్శ నిర్మాతగా భానుమతికి ఆమేసాటి అని చెప్పాలి. పాత్రలో జీవించినట్టు నటించడం ఆమె నిర్వహించిన 'లైలా, దేవదేవి, మాధవి' పాత్రలే ప్రత్యక్ష సాక్ష్యాలు. తెరపై కనపడితే, అభిమాన ప్రేక్షకుల కరతాళధ్వనులను అందుకునే ఏకైక సినిమామహిళ భానుమతి అంటే అతిశయోక్తికాదు.

ప్రస్తుతం భానుమతి తమ స్వంత చిత్ర నిర్మాణంలో నిమగ్నలైవున్నారు 'కథ, సినిమా అనుకరణ, దర్శకత్వం, సంగీతసారథ్యం, నాయికపాత్ర నిర్వహణ'— ఇవన్నీ ఒక్కరు చేపట్టడం అంటే మాటలా? ఆ ధైర్యం భానుమతికే ఉంది.

భరణిసంస్థ నిర్మించిన 18 చిత్రాలను ప్రజలు బాగా ఆదరించారు. ఇప్పుడు 19వ చిత్రం షూటింగు ప్రారంభమై, రాకెట్టు వేగంతో తయారవుతూ వుంది. ఈ చిత్రం సర్వజనరంజకంగా, వుండేవిధంగా భానుమతి ప్రత్యేకశ్రద్ధను కనపరుస్తున్నారు వీనులకు విందయిన పాటలను వినే అవకాశాన్నికూడా ఆమె ఈ చిత్రం ద్వారా కలిగిస్తారని తెలుస్తుంది. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను ఆమెతో బాటు నాగభూషణం, క్రిష్ణ, ధూళిపాళ, కృష్ణంరాజు, సూర్యకాంతం, కుమారిపద్మిని పోషిస్తున్నారు. ఈ చిత్రంతోబాటు రామకృష్ణగారి దర్శకత్వంలో భరణీసంస్థ మరొక సముజ్వల సాంఘికాన్ని నిర్మించే ప్రయత్నాల్లో వున్నట్టు తెలుస్తోంది.



'భార్యాబిడ్డలు'లో జయలలిత, నాగేశ్వరరావు - విద్దరం ఒకటే అనా! మరి ఆశ్చర్యానికి అర్థం?

క్రయిమ్‌లో ప్రత్యేకత

గత రెండు మూడు సంవత్సరాల్లో మనం ఎన్నో క్రయిమ్ చిత్రాలను చూశాము. అన్నింటిలో ఒకేరకం కథ, చవుకబారు శృంగారం, కాపీ సంగీతం, ఒళ్లు విరుపుల సోయగాన్నే చూశాము. హీరో క్రిష్ణ నిర్మించిన 'మోసగాళ్లకు మోసగాడు' వచ్చి పెద్దరిలీఫ్ నిచ్చింది.

కొత్త రకం క్రయిమ్ థ్రిల్లర్

గతవారం శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ 'జగత్ + జెంత్రీలు' చూశాను. చిత్రం ఆద్యంతం హుషారుగా, వుత్సాహ జనితంగా స్పీడుగా సాగిపోయింది. పేరుకి క్రయిమ్ చిత్రమేఅయినా, కథలో వెరైటీ, సంగీతంలో సొంపు కెమరాలో నిండుదనం నటీ నటుల పాత్రపోషణలో సహజత్వం వుండి, నన్ను ఎంతో ఆకర్షించింది. క్రయిమ్ చిత్రంలో అసభ్యశృంగారమో, చవుకబారు నృత్యమో వుండాల్సిన పనిలేదు అని నిరూపించారు నిర్మాతలు పిచ్చేశ్వరరావు, రాఘవలు. చిత్రం చాలా రిచ్‌గావుంది. దర్శకుడు లక్ష్మీదీపక్‌కి 'జగత్ జెంత్రీలు' మంచి భవిష్యత్తును యేర్పరుస్తుంది.

రైతు కుటుంబం

అదొక చిన్న గ్రామం. అందులో ఒక మధ్యతరగతి రైతు కుటుంబం, ఆకుటుంబానికి పెద్దవాడు సత్యనారాయణ. రెండవ వాడు అక్కినేని. మూడవవాడు రామకృష్ణ. సత్యనారాయణకు ధర్మపత్ని అంజలీదేవి.

పెద్దవాడయిన సత్యనారాయణ యింటి పట్టునవుండక, బాధ్యతను గుర్తించక యథేచ్ఛగా తిరగడంవల్ల, సంసారసాగరాన్ని యీదేభారం నాగేశ్వరరావుపై పడింది. ఆయన తన వదినను కన్నతల్లి కన్నా మిన్నగా పూజిస్తూ, తను కష్టపడి పొలంలో ఎక్కువ ధాన్యాన్ని పండిస్తూ, ఒక ప్రక్క కుటుంబానికి సంరక్షకుడిగా, మరొకప్రక్క తమ్ముడి చదువుకి సహాయకుడిగా వుండి, ఆ గ్రామప్రజల మెప్పును పొందాడు.

మూడవవాడు రామకృష్ణ పోలీసు ఆఫీసరవుతాడు. యూనిఫారమ్‌తో యింటికి వచ్చి, వదిన కాళ్ళకు నమస్కరిస్తాడు.

ఆమె దీవెనల నందుకుని, తను తెచ్చిన చీరెను బహూకరిస్తాడు. ఆమెపై తను కున్న భక్తిభావాన్ని, ఆప్యాయతల్ని హీరో నాగేశ్వరరావు వెల్లడించారు. ఎలాగో తెలుసా?

'అమ్మా, అమ్మా: చల్లని మా అమ్మా
వో త్యాగమయీ; అనురాగమయీ
మా అమ్మా'
కన్న తల్లిని ఎరుగములే —
నే మెరుగములే
మము పెంచిన తల్లివి నీవేలే —
మా అమ్మా'—

ఈ పాటకు దాశరథి మది ఎంత సహకరించిందో, చలపతిరావు సంగీతం నిధిగా ప్రయోగపడింది. ఇంతకీ ఈ దృశ్యం ఏందులోనిదో చెప్పాలిగా! నవభారత్ మూవీస్ వారి 'రైతు కుటుంబం' చిత్రం లోనిదే. పి. వి. సుబ్బారావు, పి. ఎస్. ప్రకాశరావులు నిర్మించిన ఈ చిత్రం యిటీవల వచ్చిన సాంఘికాలకు భిన్నమయిన కథాంశం గొన్నదని తెలుస్తోంది.

తాతినేని ప్రతిభ

'సుపుత్రుడు' చిత్రం తాతినేని రామారావుకు 'గట్టి దర్శకుడు, ఉజ్వల

భవిష్యత్తున్న యువ నిర్దేశకుడు' అన్న పేరును ప్రసాదించింది. తమకు వచ్చిన ఆ పేరును 'రైతు కుటుంబం'లో సార్థకం చేసుకున్నారు. ప్రముఖ దర్శకుడు ప్రత్యగాత్మవద్ద చేసిన శిష్యరికం తాతినేని వృథా పోనీక, తన సహజసంపత్తిని క్రోడీకరించి, తను చేపట్టే బాధ్యతకు పరిపూర్ణ న్యాయం చేకూరుస్తున్నారని విడుదలయిన ఆయన చిత్రాలనుబట్టి నిర్ధారణ చెయ్యొచ్చు. 'రైతు కుటుంబం' ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి కుటుంబం చూడతగ్గ చిత్రంగా రూపొందినట్లు తెలుస్తోంది. డిసెంబరులో లక్ష్మి ఫిలింస్ ద్వారా ఈ చిత్రం విడుదలవుతుంది.

పెండ్లి తర్వాత చదువు

అదొక పల్లెటూరు. ఆ వూళ్ళో మోహన్ అనే అందాల యువకుడు ఒకడున్నాడు. అతడికి పెండ్లి అయింది. బిడ్డలుకూడా వున్నారు. అయినా అతడు పట్నంలో పెద్దచదువు (ఎమ్.ఎస్.సి) రెండు సంవత్సరాలు శ్రద్ధగా పఠించాడు. ఎమ్. ఎస్. సి. లో ప్రథమ శ్రేణి తెచ్చుకున్న మోహన్, పల్లెటూరిలోవున్న తన భార్యాబిడ్డలను చూడడానికై ఆనందాతిభరితుడై బయల్దేరాడు. దారి పొడుగునా ఎగిరే పక్షులు, పారే సెలయేళ్ళు, సుందరప్రకృతి మోహన్‌లో నూతనోత్సాహాన్ని కల్గించాయి. అంతు తెలియని ఆవేశం హృదయాన్ని ఆవరించి, అతనిచేత ఒక కమ్మటి పాటను పాడించింది. పాట విని ప్రకృతి పరవశిస్తే, ప్రకృతిని చూసి మోహన్ పరవశించి పాడసాగాడు. ఏమని?

'చెల్ మోహనరంగా
చెల్ చెల్ మోహనరంగా
రెక్కలొచ్చి రివ్వు రివ్వున ఎగిరిపోవాలి
వా లాణి కౌగిట జివ్వు జివ్వున కరిగి
పోవాలి'

ఈ పాటను ఆచార్య ఆత్రేయ వ్రాసారు' కె. వి. మహదేవన్ సంగీత సారథ్యంలో ఘంటసాల ఆలాపించారు. ఇంతకీ మోహన్ ఎవరు? ఆయన భార్య ఎవరు? ఈ దృశ్యం ఏ చిత్రంలోనిది? మీకు చెప్పాలిగా. మోహన్ అక్కినేని నాగేశ్వరరావు; ఆయన భార్య క్రిష్ణకుమారి. ఈ దృశ్యం ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ 'భార్యా బిడ్డలు.



తప్పక చూడండి!
మయూర్ మూవీస్
జేమ్స్‌బాండ్ 777
నిర్మాతలు
బిమ్మాలాల్ అగర్వాల్, జి.వి.గుప్త, యం.యస్.నాయుడు
దర్శకత్వం: కె.యస్.ఆర్.దాస్
NAVRANG

సినిమా

చిత్రంలో కనిపిస్తుంది.

మంచి కథలకోసం ఆరాటపడే నిర్మాతల్లో అనుమోలు వెంకట సుబ్బారావు ఒకరు. ఈ చిత్రాన్ని ఈస్టుమన్ కలర్‌లో, భారీ ఎత్తున నిర్మించారు. దర్శకత్వాన్ని తాతినేని రామారావు నిర్వహించారు. నాయిక పాత్రను గ్లామర్ క్వీన్ జయలలిత పోషించింది. ఈ చిత్రంయొక్క రచన్ను ఆచార్య ఆత్రేయ, సంగీతాన్ని మహదేవన్, ఛాయను వెంకటరత్నం నిర్వహించడంవల్ల, సాంకేతికంగా వున్నత ప్రమాణాల్లో సాగిపుంటుందనడం వుచితం ప్రజల విశ్వాసానికి, ప్రేమానురాగాలకు పాత్రమయిన పి. ఏ. పి. సంస్థకు 'భార్యా బిడ్డలు' చిత్రం మరింత గొప్పదనాన్ని తెచ్చిపెడుతుంది. ఈ చిత్రంలోని ముఖ్య పాత్రలను నాగేశ్వరరావు, జయలలిత, క్రిష్ణకుమారి, సూర్యకాంతం, హేమలత సుమ, గుమ్మడి, రాజబాబు, అల్లు రామ లింగయ్య, లక్ష్మీకాంతమ్మ, డాలీ, శ్రీదేవి పోషించారు. నవరస భరితంగా తయారైన ఈ చిత్రం జనవరి మొదటివారంలో నవ యుగ ఫిలింస్‌ద్వారా విడుదలవుతుంది.

రాజబాబు కుమారునికి బారసాల

తెలుగు సినిమారంగంలో హాస్య నటులకు ఒక ప్రత్యేకస్థానాన్ని తెచ్చిన ఘనత ఒకప్పుడు రేలంగికి దక్కింది. ఆయన కనిపిస్తేచాలు, ప్రేక్షకులు విరగబడి నవ్వేవారు, ఆయనకు వారసుడుగా 'నేను పనికివస్తానేమో, చూడండి; చూచి, నానటన నచ్చితే నాలుగు అక్షింతలు వెయ్యండి' అంటూ రాజబాబు వెండి తెరపై ప్రత్యక్షమయ్యారు. తక్కువ వ్యవధిలో ప్రేక్షకుల అభిమాన హాస్య నటుడు కాగలిగారు. 'మీరు యింతవాళ్ళు అయినందుకు కారకులెవ్వరు.' అని ప్రశ్నించాను. 'నాభార్య, బిడ్డలు' అన్నారు రాజబాబు.

రాజబాబు తమ కుమారుని బారసాలను నవంబరు 12 న, మహాలింగపురంలోని తన స్వంతభవనంలో వైభవంగా జరిపారు.



CMVS-40-203 TEL

సినీవహా

ఆనాడు ఉదయం ఆరుగంటల నుండి సాయం ఆరువరకు ప్రకృతి వరుణదేవుని ఆగ్రహానికి గురిఅయింది. అయినా వెండితెర అతిరథ, మహారథులు, రాజబాబు యింటికొచ్చి, చిరంజీవిని ఆశీర్వదించి, అతగాడి విందును ఆరగించి వెళ్ళారు. రాజబాబుకి పరిశ్రమలో ఎంత విలువ, మర్యాద వుందో ఆనాడు అర్థమైంది నాకు. శివాజీ, అక్కినేని; భానుమతి, జమున దగ్గర్నుండి,




'మా పూరి మొనగాళ్ళు'లో ఒక దృశ్యం. కృష్ణ, విజయలలిత.

పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక పాత్రికేయ బృందంవరకువచ్చి చిరంజీవిని ఆశీర్వదించారు.

నాగేశ్వరరావుతో రామకృష్ణ

వెండితెర నాయకునికి కావలసిన 'ఒడ్డు పొడవు, అందం, చందం, నటన భావ ప్రకటన, మంచివాయిస్ అన్నీవుండీ, అదృష్టం కలిసిరాక కొంతకాలం సరయిన పాత్రలు రాలేదు ఒక నటునికి. అతడెవరో,


తెలివైన వారే! A-1 డస్ట్—
ప్రశస్తమైన, పటుత్వమున్న టీ
మీరు కొన్నారే. మీ భార్య
సంతోషిస్తుంది
కాస్త ఆగి చూడండి
Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్రతి ప్యాకెట్టుకు
హెచ్చు కప్పుల మం టీ

తెలుసా? రామకృష్ణ.

ఇప్పుడు రామకృష్ణ పది చిత్రాల్లో కథానాయకుడిగా నటిస్తున్నాడు అవిగాక రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్ వారి కలర్ చిత్రంలో నాగేశ్వరరావుతో నటించే అవకాశం దొరకడం (ముఖ్యపాత్రల్లో ఒకటి) రామకృష్ణ భవిష్యత్తుకు కొత్తబాటను యేర్పరుస్తుందనడంలో సందేహం లేదు.

ప్రస్తుతం రామకృష్ణ ధరిస్తున్న పాత్రను హీరో కృష్ణ పోషించగలరని నేనే (రెండువారాల క్రితం) వ్రాసాను. అనివార్య కారణాలవల్ల, ఈ మార్పు జరిగినట్టు తెలుస్తోంది. ఈ చిత్రానికి తమ్మారెడ్డి కృష్ణమూర్తి కుమారుడు లెనిన్ బాబు ప్రప్రథమంగా ధర్మకత్వం నిర్వహించడం ముదావహం. మనకున్న దర్శకులందరికన్న లెనిన్ చిన్నవాడు

ఏసుక్రీస్తుగా శోభన్!

'పసిడిమనసులు' 'విచిత్ర దాంపత్యం'

సినిమా

చిత్రాలను నిర్మించి, బ్యానర్ వేల్యూను సంపాదించిన ఉషశ్రీ చిన్నపరెడ్డి ప్రస్తుతం 'మానవుడు — దానవుడు' చిత్రాన్ని సంచలనాత్మకంగా నిర్మిస్తున్నారు ఈ చిత్రం మార్చికి పూర్తవుతుంది.

ఉషశ్రీవారు తమ నాల్గవ కానుకగా ఏసునాధుని జీవితచరిత్రను ఈస్ట్మన్ కలర్ లో నిర్మించడానికి నిశ్చయించారు. 'ఏసుకధను ఎన్నుకునే భావం ఎప్పుడు కలిగింది?' అని చిన్నపరెడ్డిని ప్రశ్నించాను. 'మా యింట్లో అందరికీ యిష్టమైన దేముడు ఆయనే. ఈ ఆలోచన రెండు సంవత్సరాల క్రితమే కలిగింది' అన్నారు ఏసుక్రీస్తు పాత్రను శోభన్ ధరించనున్నట్టు, కథ సినిమా అనుకరణను తనే నిర్వహించనున్నట్టు చెప్పారు.

తుకారాంగా నాగేశ్వరరావు

అంజలి పిక్చర్స్ కి యావద్భారతంలో మంచిపేరు వుంది మంచి చిత్రాలను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నిర్మించి తమకొక ప్రత్యేకతను సంపాదించారు, ఆదినారాయణరావు

'అది ఒక కళ్యాణ మండపం' అక్కడ 'అబ్బాయిగారూ, మీరు భక్త తుకారాం ప్రారంభించండి' అని సూచించారు నా ఆప్తుడు, ఆత్మీయుడు, అయిన నటసామ్రాట్ నాగేశ్వరరావు, అని వెల్లడించారు ఆదినారాయణరావు గత శనివారం జరిగిన పత్రికా గోష్ఠిలో 'నేను నాగేశ్వరరావును అమాంతంగా కౌగలించుకున్నాను' అన్నారు అంజలీ అధినేత

'మా సంస్థకు అంజలీ కంబైన్స్ అని పేరు పెట్టాము. 'భక్త తుకారాం' జీవిత చరిత్రను ఈస్ట్మన్ కలర్ లో నిర్మిస్తున్నాము షూటింగు ఏప్రిల్ నుండి వుంటుంది' అన్నారు.

అనేక విజయవంత చిత్రాల్లో జంటగా నటించిన అక్కినేని—అంజలీదేవి చాలకాలం తర్వాత 'భక్త తుకారాం'లో దంపతులుగా నటించడం ఒక విశేషం 'ఈ సలహాను యిచ్చింది కూడా అక్కినేనిగారే' నన్నారు ఆదినారాయణరావు

తుకారామ్ ని కేవలం భక్తుడిగానే గాక, సాంఘిక సంస్కర్తగా, విప్లవ వాదిగా మా చిత్రంలో చూపించదలిచాము, అన్నారు ఆదినారాయణరావు తుకారాం వ్యక్తిత్వానికి భంగం రానీకుండా, మన భారత జాతీయతకు మచ్చ లేకుండా, తుకారాం చిత్రాన్ని సర్వజనరంజకంగా నిర్మించదలిచాము, అన్నారు అంజలీ కంబైన్స్ నిర్మాత.

'భక్త తుకారాం' కలర్ చిత్రానికి ఆచార్య ఆత్రేయ కలం, బాక్సాఫీస్ మధుసూదనరావు దర్శకత్వం, లక్కినేని, అంజలీదేవిగార్ల నటనాప్రాభవం, ఆదినారాయణరావు సంగీతం పోటా పోటీగా పని చేస్తాయని ఆశించవచ్చు ఈ భక్తిరస ప్రధానమైన సంచలనాత్మక చిత్రానికి లక్ష్మీ ఫిలింస్ పంపిణీదారులు నిర్మాణం హైదరాబాదు సారధి స్టుడియోలో ఏప్రిల్ నుండి సాగుతుంది.

శ్రీనివాస్ ●

ublished by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7. Thambu Chetty
-1, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3



గుడ్లగూబని నెత్తి కెక్కించుకున్న ఈ అబ్బాయి పేరు కెమరాన్ మాక్లిన్.
ఈ పెంపుడు గుడ్లగూబ పేరు మోర్ కాంబే. మాక్లిన్ కుటుంబాన్ని

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

